بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ    نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ    وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

وَلَقَدۡ نَصَرَکُمُ اللّٰہُ بِبَدۡرٍ وَّاَنۡتُمۡ اَذِلَّۃٌ (ఆలె ఇమ్రాన్:124)

# బదర్

తెలుగు వార పత్రిక .

Weekly
BADAR Qadian
(Telugu)

www.akhbarbadrqadian.in

సంపాదకులు:
సయ్యద్ రసూల్ నియాజ్

ఉపసంపాదకులు:
ముహమ్మద్ అక్బర్

సంపుటి 6
సంచిక 11-12
వార్షిక చందా 500/-రూ॥

18 -25 మార్చి 2021 క్రీ, శ.    18-25 అమాన్ 1400 హి, శ.
04 -11 షహబాన్ 1442 హి, ఖ.

## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగా యున్నారు. **(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ గారి ఆయురారోగ్యముల కొరకు, ఉన్నత ఆశయ సాధనాల కొరకు, వారి ప్రత్యేక రక్షణ కొరకు దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా హుజూర్ ను అనుక్షణం రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాక! *(ఆమీన్)*.

اَللّٰهُمَّ اَيِّدْ اِمَامَنَا بِرُوْحِ الْقُدُسِ
وَبَارِكْ لَنَا فِيْ عُمُرِهٖ وَاَمْرِهٖ

## పవిత్ర ఖుర్ఆన్ బోధనలు

يٰۤاَيُّهَا النَّاسُ قَدۡ جَآءَكُمُ الرَّسُوۡلُ
بِالۡحَـقِّ مِنۡ رَّبِّكُمۡ فَاٰمِنُوۡا خَيۡرًا لَّـكُمۡ‌ؕ
وَاِنۡ تَكۡفُرُوۡا فَاِنَّ لِلّٰهِ مَا فِى السَّمٰوٰتِ
وَالۡاَرۡضِ (النساء:171)

అనువాదం: ఓ జనులారా! మీ ప్రభువు నుండి మీ వద్దకు సత్యముతో ప్రవక్త వచ్చియున్నాడు. కనుక విశ్వసించుడు. ఇది మీకు మంచిది. అయినను మీరు నిరాకరించినచో భూమ్యాకాశముల యందున్న దంతయు నిశ్చయముగా అల్లాహ్‌దే.(నిసా: 171).

## ప్రపంచం నుండి చెడు అలవాట్లను, చెడు గుణాలను దూరం చేయుటకు ప్రయత్నిస్తున్న ఇస్లాం ధర్మము అలాంటి పరిస్థితులు ఎదురైనచో ఎక్కువ వివాహంలను చేసుకొనుటకు అనుమతి నిచ్చినచో ఆరోపణ లెందుకు?. ఉపదేశము: హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం

దేవునిపై నమ్మకం:-

దేవునిపై నమ్మకాన్ని పెంచుకోవడమే ఇస్లాం యొక్క ప్రత్యేకత. దానధర్మాలు చేస్తూ, దుఆలను యాచించువారే అసలైన ముసల్మానులు. ఇట్టి విషయాలపై క్రైస్తవులకు నమ్మకం లేదు, ఎందుకు?. ఎందుకనగా వారు బాహ్యారూపంలో కూడ ఒక దేవున్ని ఏర్పర్చుకున్నారు. మానవునికి అమితానందమును కల్గించునది, క్షీణింపకుండా చేయునది, ఆపదల సమయంలో ఆదుకొనునది కేవలం దేవునిపై గల నమ్మకం ఒక్కటే. అందుకే దేవునిపై నమ్మకాన్ని పెంచుకొమ్మని ఇస్లాం బోధిస్తుంది.

మాతృమూర్తిని సేవించుకోవడం:-

తల్లిని గౌరవించడంలోనే మానవుని అదృష్టపు ప్రథమ స్థాయి గలదు.ఓవైసి ఖర్నీ రజిను ఉద్దేశిస్తూ కొన్ని సందార్భలలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం యమన్ వైపు ముఖమును త్రిప్పుచూ నాకు యమన్ నుండి దేవుని సుగందపరిమళపు సువాసన వస్తుంది అని అనేవారు. వారు తమ తల్లిని సేవించుకొను కార్యములో చాలా ఎక్కువగా నిమగ్నమై ఉన్నారని, ఆ కారణం చేతనే నా వద్దకు రాలేక పోవుచున్నారని కూడ హుజూర్ (స) తెలిపేవారు. బాహ్యముగా చూసుకున్నచో దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అవతరించినా కూడ వారు మాత్రం కేవలం తన తల్లికి సేవ చేసుకొనుటలో మరియు విధేయతను ప్రదర్శించుటలోనే నిమగ్నమై దర్శించుకోవడానికి రాలేదని అర్ధమవుతుంది. కాని నేను మాత్రం రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇద్దరు వ్యక్తులకు మాత్రమే అస్సలాము అలైకుం ను ప్రత్యేకించి తెలిపారు. ఒకరు ఓవైసి రజికు మరొకరు మసీహ్ (అ)కు. ఇతరులకు ఇంతటి ప్రాధాన్యత లభించకపోవడం చాలా ఆశ్చర్యమును కల్గిస్తుంది. ఈ క్రమంలోనే వ్రాసారు: హజ్రత్ ఉమర్ రజియల్లాహు అన్హు ఒకసారి ఓవైసిని కలుసుకోవడానికి వెళ్ళినప్పుడు ''నేను నా తల్లికి సేవ చేసూకుంటు ఉంటాను, నా ఒంటెలను దేవదూతలు మేపుకొస్తుంటారు" అని ఓవైసి రజి తెలిపారు. ఒకవైపు ఇలాంటి గొప్పవారు, వీరు తల్లి సేవలో నిమగ్నమై కూడ గౌరవాన్ని, ప్రీతిని పొందారు. కాని మరోవైపు ఒక్కొక్క పైసా కోసం వ్యాజ్యాలు వేస్తుంటారు, పైగా వెనుకబడిన జాతులు ఉచ్చరించని విధముగా వారి తల్లిని ఉచ్చరిస్తూ అవమానిస్తుంటారు. కేవలం అల్లాహ్ మరియు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం పవిత్ర మార్గదర్శకాలను ప్రచారం చేయడమే మన బోధనలా?. ఒకవేళ ఎవరైనా నా జమాఅత్ సభ్యులమని అంగీకరిస్తూ ఆ బోధనలను అనుసరించకుండా ఉన్నచో వారు నా జమాఅత్‌లో ఎందుకు ప్రవేశించినట్లు?. ఇలాంట వారి వలన అన్యులు మోసపోతారు. తల్లిదండ్రులను కూడ గౌరవించని స్థాయిలో వీరు ఉన్నారని ఆరోపణలు చేస్తుంటారు.

(మల్ఫూజాత్ సంపుటి 1, పుట 269-270).

అతడు కేవలం ఒక దాసుడు మాత్రమే. అతనికి మేము బహుమానమును ఒసంగితిమి. అతనిని ఇస్రాయీల్ సంతతి కొరకు (అనుకరణమునకు) ఉదాహరణగా చేసితిమి. మేము కోరినచో(3) మీలో నుండే దేవదూతలను సృష్టించే వారము. వారు భూమిపై ప్రాతి నిధ్యము వహించేవారు.

**అనువాదం:** మరియమ్మ కుమారుని(1) కి ఉదాహరణగా ప్రవేశ పెట్టబడినప్పుడు నీ జాతి హఠాత్తుగా అల్లరి చేయుచుండును. వారిట్లందురు. మా ఆరాధ్య దైవములు(2) ఉత్తములా? లేకా అతడా (అనగాఏసు)?. వారు నీతో జగడమాడుటకు మాత్రమే అలా అందురు. అదియును గాక అది చాలా జగడమాడు జాతి. అతడు కేవలం ఒక దాసుడు మాత్రమే. అతనికి మేము బహుమానమును ఒసంగితిమి. అతనిని ఇస్రాయీల్ సంతతి కొరకు (అనుకరణమునకు) ఉదాహరణగా చేసితిమి. మేము కోరినచో(3) మీలో నుండే దేవదూతలను సృష్టించే వారము. వారు భూమిపై ప్రాతి నిధ్యము వహించేవారు. (అజ్జుఖ్రుఫ్: 58-61).

ఈ సూక్తులను విశ్లేషిస్తూ సయ్యదినా హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాని రజియల్లాహు అన్హు ఈ విధముగా తెలిపారు:

(1) అనగా పవిత్ర ఖుర్ఆన్‌లో మరియమ్మ కుమారుడైన ఏసు మరల అవతరించు వార్తను చదివినప్పుడు, అతడు మా దేవుళ్ళ కంటే గొప్పవాడా?, మాదేవుళ్ళను నరకపు అగ్నికి ఆహుతినిచ్చి అతనిని ప్రపంచ సంస్కరణ కొరకు మరల అవతరింప జేయుదురా? అని వారు అల్లరి చేయుదురు. కాని వాస్తవానికి ఈ రెండు అంశాలలో భూమికి, ఆకాశానికి ఉన్నంత వ్యత్యాసం గలదు. మసీహ్ (అ) స్వయముగా తమను తాము సంస్కరణ కర్త అని, తన పోరాటం అన్యారాధులు, అన్యారాధుల నాయకులతో కాదని స్వీకరించారు.

(2) "మా దేవుళ్ళు" అనగా అల్లాహ్ తాలాకు సాటిగా గౌరవించబడే తమ మహాత్ములని అర్థం. వారి ముందు క్రియ రూపకముగా సాష్టాంగం చేయకున్నను గౌరవాన్నిస్తారు. నేడు కూడ కొందరు అవిశ్వాసులు అనగా అన్యారాధ భావాలు గలవారు "మహ్దీ అవతరించినప్పుడు గత ప్రవక్తలందరు మరల సజీవులవుతారు, వారిని అనుసరిస్తారు "అని ప్రచారం చేస్తుంటారు.

(3) అనగా మసీహ్ (అ) వద్దకు దేవదూతలు వస్తూ పోతూ ఉండేవారు, ఎందుకనగా వారు కూడ ఆధ్యాత్మిక పరంగా ఒక దేవదూతయే. ఒకవేళ ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి కాలపు ప్రజలు లేదా హుజూర్ (స) తరువాత కాలపు ప్రజలు కూడ మసీహ్(అ)ను పోలినట్లుగా మారినచో వారి వద్దకు కూడ దేవదూతలు వస్తుపోతూ ఉంటాయి. ఇందులో ఆశ్చర్యపోవలసిన విషయమేమి లేదు. కాని నేటి ముసల్మానులు కేవలం మొండి వైఖరిని ప్రదర్శిస్తూ ఆ అవకాశాన్ని తిరస్కరిస్తున్నారు. (తఫ్సీరే సఘీర్ పుట 816).

## మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవచనాలు

హజ్రత్ ఆమిర్ బిన్ రబిఅ రజియల్లాహు తాలా అన్హు ఇలా ఉల్లేఖించారు: రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ ఒంటెపై నఫిల్ నమాజ్‌ను సల్పుచుండగా హజ్రత్ ఆమిర్ రజి చూశారు. ఆ క్రమంలో హుజూర్ (స) (రుకూ మరియు సజ్దాలను) తలతో సంజ్ఞలను చేసివారు. ఒంటె ముఖము ఎటువైపు ఉంటే అటువైపే ముఖము పెట్టేవారు. కాని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఫర్జ్ నమాజ్‌లను మాత్రం అలా సలుపేవారు కాదు.

హజ్రత్ ఇబ్నే అబ్బాస్ రజియల్లాహు అన్హు ఇలా ఉల్లేఖించారు: దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం రాత్రి వేళ తహజ్జుద్ నమాజ్ సల్పుటకు మేల్కొన్నప్పుడు ఈ దుఆ చేసేవారు.

హజ్రత్ జైద్ బిన్ ఖాలిద్ జహ్నీ రజియల్లాహు తాలా అన్హు ఈ విధముగా తెలిపారు: రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హుదేబియా ప్రాంతంలో ఫజర్ నమాజ్‌ను ఉదయం వర్షం కురువడం ఆగిన తరువాత చదువించారు. ఆ వర్షం రాత్రి నుండి కురుస్తూనే ఉన్నది. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం నమాజ్ చదువించిన తరువాత ప్రజల వైపు తిరుగుచూ "మీ సంరక్షకుడైన అల్లాహ్ ఏమి అన్నాడో మీకు తెలుసునా? అని" ప్రశ్నించారు. అందుకు అనుచరులు " అల్లాహ్ మరియు అతని ప్రవక్త (స)కుయే బాగుగా తెలుసును " అని సమాధానం ఇచ్చారు. (అందుకు హుజూర్ (స) అనుచరులతో)అల్లాహ్ తాలా ఇలా తెల్పుచున్నాడు: ఈ రోజు ఉదయం నా దాసులలో కొందరు వ్యక్తులు నాకు విశ్వాసులైనారు, మరి కొందరు నాకు అవిశ్వాసులైనారు. ఎవరైతే అల్లాహ్ దయానుగ్రహం మరియు కరుణల వలన మనపై వర్షం కురిసింది అని భావించారో వారు నా విశ్వాసులైనారు. రాశిఫలాలకు అవిశ్వాసులైనారు. కాని ఎవరైతే ఫలాన ఫలాన రాశులు ప్రారంభం కావడం వలన వర్షం కురిసిందని భావించసాగారో వారు నాకు అవిశ్వాసులైనారు, రాశిఫలాలకు విశ్వాసులైనారు.

జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోపరైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

# జుమా ప్రసంగము

హ(జ్రత్ అలీ రజియల్లాహు తాలా అన్‌హు గారి ప్రస్తావన కొనసాగుచున్నది. నేడు కూడ వారి ప్రస్తావనయే కొనసాగును. వారిని గూర్చి నేను సేకరించిన అంశాలు బహుశా నేటితో పూర్తిగా ముగిసి పోనున్నాయి. ఇన్షా అల్లాహ్.

మరల హ(జ్రత్ ముస్లేహ్ మౌవూద్ హ(జ్రత్ రజి అలీ రజిను గూర్చి ఒకచోట ఈ విధముగా తెల్పినారు: హ(జ్రత్ అలీ రజికు ఏదైన కష్టం వచ్చినచో వెంటనే వారు అల్లాహ్ తాలాతో ఈ విధముగా దుఆ చేసేవారు: యా కాఫ్ హా యా అయిన్ స్వాద్ ఇఘ్ఫిర్లీ అనగా ఓ కాఫ్ హా యా అయిన్ స్వాద్ నన్ను క్షమించుము.

అనగా వారు అల్లాహ్ తాలాతో ఈ విధముగా దుఆ చేసేవారు. ఓ అల్లాహ్! నీవు నాకు చాలును, నీవే నాకు మార్గదర్శనం చేయువాడవు, నీవే సర్వజ్ఞుడవు , నీవే సత్యవంతుడవు, నీవే నిజాయితి పరుడవు. నీ ఉత్తమ లక్షణాలన్నింటిని ఉచ్చరిస్తున్నాను కావున నన్ను క్షమించుము.

"ఒకవేళ ఏ ఇంటి యజమాని అయినా తిరిగి వెళ్ళిపొమ్ము అని సమాధానం ఇచ్చినచో నిరభ్యంతరముగా పొమ్ము" అనే పవిత్ర ఖుర్‌ఆన్ ఆదేశాన్ని పాటించు ఆకాంక్షతో ఒక అనుచరుడు ప్రజల ఇళ్ళకు వెళ్ళి ఇంట్లోకి రావడానికి అనుమతిని కోరేవాడు. ఆ అనుచరుడు మరల ఇలా తెలిపారు: ఎవరి ఇంటికైన వెళ్ళినచో వారు వెళ్ళిపొమ్ము అని సమాధానం ఇచ్చినచో నేను ఎంతో సంతోషముగా అక్కడి నుండి వెళ్ళిపోవుదును. ఫలితముగా అలా ఖుర్‌ఆన్ ఆదేశాన్ని ఆచరించిన వాడిని అవుతాను అని నేను ఎన్నో సార్లు ప్రయత్నించాను, కొన్ని సందర్భాలలో ఒకే రోజు పదే పదే ప్రయత్నించేవాడిని. కాని నా ఈ కోరిక ఎన్నడు నెరవేరలేదు. ఏ ఇంటి యజమాని కూడ తిరిగి వెళ్ళిపొమ్ము అని సమాధానం ఇవ్వలేదు.

"నాకు తెలిసినదేమనగా, ఏ వ్యక్తి అయినా హ(జ్రత్ అబూబకర్ రజి, హ(జ్రత్ ఉమర్ రజి, హ(జ్రత్ ఉస్మాన్ రజి, హ(జ్రత్ అలీ రిజ్వానుల్లాహ్ అలైహి అజ్మయీన్‌ల వంటి నడవడికను నడవనంత వరకు ఏ వ్యక్తి కూడ ముసల్మానుడు, విశ్వాసుడు అనబడడు. వారు ప్రపంచాన్ని ప్రేమించేవారు కాదు. పైగా వారు తమ జీవితాలను అల్లాహ్ మార్గములో అంకితం చేశారు.

అనగా ఇలా మాట్లాడేవారు స్వయంగా దురదుష్టవంతులు. అనుమానము పడేవారు. అల్లాహ్ తఆలా తనను తాను ఇటువంటి దుష్టుల నుండి రహస్యముగా వుంచినట్లే తన ప్రియులను కూడ దుష్టుల నుండి దూరముంచెను. ఆరోపణలు చేయువారు, నిష్కాపరులను నిందించేవారు స్వయంగా నిష్కాపరత లేనివారు.

'ఖవారిజ్లు హ(జ్రత్ అలీ రజియల్లాహు తఆలా అన్‌హును దుష్టుడని అనేవారు. నిష్కాపరతకు విరుద్ధమైన అనేక విషయములను వారికి అంటగట్టేవారు. అంతేకాక వారిలో విశ్వాసము కూడ లేదని నిందించేవారు.

నేడు నేను సూచించదలచిన రెండవ విషయము ఏమనగా పాకిస్తాన్, అల్ జజాయిర్‌లోని ఖైదీల కొరకు కూడ ప్రత్యేకంగా దుఆ చేయండి. అల్లాహ్ తఆలా వారి విడుదలకు తగిన ఏర్పాట్లు చేయుగాక! పాకిస్తాన్‌లోని ఇతర సాధారణ పరిస్థితుల కొరకు కూడ దుఆ చేయండి. అక్కడ శాంతియుతంగా జీవితము గడుపుటకు అహ్మదీయులను అల్లాహ్ తఆలా కరుణించుగాక! అహ్మదియ్య సంస్థ వ్యతిరేకులకు అల్లాహ్ తఆలా తెలివి, తేటలను అందించుగాక!

హ(జ్రత్ ఉమ్మే అతియా ఇలా తెలిపారు:. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒక సైన్యాన్ని పంపారు, ఆ సైన్యంలో హ(జ్రత్ అలీ రజి కూడ ఉన్నారు. మరల ఉమ్మే అతియా ఇలా తెలిపారు: ఆ సమయంలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఓ అల్లాహ్! అలీ తిరిగి రాకుండానే నీవు నాకు మరణాన్ని ప్రసాదించకుము అని దుఆ చేస్తుండగా నేను విన్నాను.

**సయ్యిద్నా అమీరుల్ మోమినీన్ హ(జ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ 15 జనవరి 2021, (15 సులహ్ 1400 హి.ష) తేదిన మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్‌లో ప్రసంగించిన జుమా ఖుత్బా.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهٗ لَا شَرِيكَ لَهٗ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ

أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ - بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعٰلَمِيْنَ ۔ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ ۔ مٰلِكِ يَوْمِ الدِّيْنِ ۔

اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِيْنُ ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ ۔

صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ ۔

హ(జ్రత్ అలీ రజియల్లాహు తాలా అన్‌హు గారి ప్రస్తావన కొనసాగుచున్నది. నేడు కూడ వారి ప్రస్తావనయే కొనసాగును. వారిని గూర్చి నేను సేకరించిన అంశాలు బహుశా నేటితో పూర్తిగా ముగిసి పోనున్నాయి. ఇన్షా అల్లాహ్.

హ(జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెల్పుచున్నారు: "ఒకసారి హ(జ్రత్ ఇమామ్ హుస్సైన్ రజి గారు హ(జ్రత్ అలీ రజి తో మీరు నన్ను ప్రేమిస్తున్నారా? అని అడిగారు. అందుకు హ(జ్రత్ అలీ రజి అవును ప్రేమిస్తున్నాను అని సమాధానం ఇచ్చారు. అందుకు హ(జ్రత్ ఇమాం హుస్సైన్ అలైహిస్సలాం ఆశ్చర్యపోతూ ఒక మనస్సులో రెండు ప్రేమలు ఎలా ఉండగలవు? అని ప్రశ్నించారు. మరల హ(జ్రత్ ఇమాం హుస్సైన్ అలైహిస్సలాం " ఒకవేళ పోటిపడు సమయం వచ్చినచో మీరు రజి ఎవరిని ప్రేమించెదరు? అని" అడుగగా, అప్పుడు ( హ(జ్రత్ అలీ రజియల్లాహు తాలా అన్‌హు నేను) అల్లాహ్‌ను ప్రేమించెదను అని సమాధానం ఇచ్చారు.

(మల్ఫూజాత్ సంపుటి 7, పుట 57).

ఈ విషయాన్ని తెలియజేస్తూ హ(జ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహు తాలా అన్‌హు ఇలా తెలిపారు: "మీరు నన్ను ప్రేమిస్తున్నారా? అని హ(జ్రత్ హసన్ రజి హ(జ్రత్ అలీ రజిను ఒకసారి ప్రశ్నించారు. అందుకు హ(జ్రత్ అలీ రజి అవును అని సమాధానం ఇచ్చారు. అందుకు మరల వారు రజి మీరు దేవున్ని కూడ ప్రేమిస్తున్నారా? అని ప్రశ్నించారు. అందుకు హ(జ్రత్ అలీ రజి అవును అని సమాధానం ఇచ్చారు. అప్పుడు హ(జ్రత్ హసన్ " అలాగైనచో మీరు అన్యారాధనకు పాల్పడుచున్నారనే కదా! దాని అర్థం" అని ఆశ్చర్యాన్ని వ్యక్తపరిచారు. అన్యారాధన అనగా దేవుని ప్రేమలో ఇతరులను మమేకం చేయడం అని అర్థం. అందుకు హ(జ్రత్ అలీరజి హసన్ నేను అన్యారాధనకు పాల్పడడం లేదు. నేను నిస్సందేహముగా నిన్ను ప్రేమిస్తున్నాను. కాని ఎప్పుడైతే నీ ప్రేమ దేవుని ప్రేమకు పోటి నిలచినచో నేను వెంటనే నీ ప్రేమను వదిలి వేయుదును అని సమాధానం ఇచ్చారు. (ఖురూనే ఊలా కి నామూర్ ఖవాతీన్ అవుర్ సహాబియాత్‌కే ఈమాన్ అఫ్రోజ్.... అన్వారుల్ ఉలూమ్, సంపుటి 21, పుట 623).

మరల హ(జ్రత్ ముస్లేహ్ మౌవూద్ హ(జ్రత్ రజి అలీ రజిను గూర్చి ఒకచోట ఈ విధముగా తెల్పినారు: హ(జ్రత్ అలీ రజికు ఏదైన కష్టం వచ్చినచో వెంటనే వారు అల్లాహ్ తాలాతో ఈ విధముగా దుఆ చేసేవారు: యా కాఫ్ హా యా అయిన్ స్వాద్ ఇఘ్ఫిర్లీ అనగా ఓ కాఫ్ హా యా అయిన్ స్వాద్ నన్ను క్షమించుము. (తఫ్సీరే కబీర్, సంపుటి 5, పుట 17)

ఉమ్మే హానీకి చెందిన ఒక కథనము ప్రకారం ఆ అక్షరమాల యొక్క అర్థమును రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఈ విధముగా అనగా కాఫ్ అనే అక్షరం కాఫి, హా అనే అక్షరం హాదికి, అయిన్ అనే అక్షరం ఆలిమ్‌కు లేదా అలీమ్‌కు, స్వాద్ అనే అక్షరం సాదిఖ్‌కు ప్రతిరూపాలని తెలిపారు. (తఫ్సీరేకబీర్ సంపుటి 5, పుట 17)

అనగా వారు అల్లాహ్ తాలాతో ఈ విధముగా దుఆ చేసేవారు. ఓ అల్లాహ్! నీవు నాకు చాలును, నీవే నాకు మార్గదర్శనం చేయువాడవు, నీవే సర్వజ్ఞుడవు , నీవే సత్యవంతుడవు, నీవే నిజాయితి పరుడవు. నీ ఉత్తమ లక్షణాలన్నింటిని ఉచ్చరిస్తున్నాను కావున నన్ను క్షమించుము.

హ(జ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహ్ తాలా అన్‌హు మరల ఈ విధముగా తెలిపారు: విశ్లేషకులు హ(జ్రత్ అలీ రజియల్లాహ్ తాలా అన్‌హుకు చెందిన ఒక ఘటనను సాధారణముగా పేర్కొన్నారు. ఒకసారి హ(జ్రత్ అలీ రజి తన సేవకుడిని పిలిచారు. కాని అతడు సమాధానం ఇవ్వలేదు, అందుకని వారు రజి పదే పదే పిలిచారు అయినా కూడ ఆ సేవకుడు ఎలాంటి సమాధానం ఇవ్వలేదు. అనుకోకుండా కొద్ది సమయం తరువాత ఆ యువకుడు హ(జ్రత్ అలీ రజికు కనిపించగా, అప్పుడు వారు మా లక లం తుజిబ్‌నీ అనగా "నేను నిన్న పదే పదే పిలిచినా కూడ నీవు ఎందుకు సమాధానం ఇవ్వలేదు? నీకు ఏమైంది? అని

ప్రశ్నించారు. అందుకు అతడు ఖాల లిసిఖతి బిహిల్మిక వ అమ్‌నిన్ మిన్ ఉఖూబతిక ఫస్తహసన జవాబహు వ అఅతఖహు అనగా“ మీ సున్నితత్వం గురించి నాకు తెలుసు, మీరు త్వరగా నన్ను శిక్షించలేరు అనే నమ్మకం నాకు ఉన్నందునే నేను మీ పిలుపుకు ఎలాంటి సమాధానం ఇవ్వలేదు” అని బదులిచ్చాడు. హజ్రత్ అలీకి ఆ యువకుడి సమాధానం నచ్చింది. అందుకని వారు ఆ సేవకుడికి స్వతంత్రాన్ని కల్పించారు. (తఫ్సీరే కబీర్ సంపుటి 8, పుట 255).

ఒకవేళ ఏ ప్రపంచీకుడైనచో నీవు నా సున్నితత్వాన్ని ఈ విధముగా వాడుకుంటావా? అని బహుశా అతనిని శిక్షించేవాడు. కాని హజ్రత్ అలీ రజి మాత్రం ఆ సేవకునికి బహుమానంను అనుగ్రహించాడు.

హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి మరల ఇలా తెల్పుచున్నారు: హజ్రత్ అలీ రజి కుమారులైన హసన్ మరియు హుస్సైన్‌లకు ఒక వ్యక్తి పాఠాలు నేర్పేవారు. ఆ క్రమంలో ఒకసారి హజ్రత్ అలీ రజి తన కుమారులు చదువుకుంటున్న చోటు నుండి వెళ్ళుచుండగా ఆ ఉపాధ్యాయుడు హసన్ మరియు హుస్సైన్‌లకు ఖాతిమన్నబియ్యీన్ అని నేర్పుచుండెను. ఆ పదాన్ని విని హజ్రత్ అలీ రజి ఆ ఉపాధ్యాయునితో నా కుమారులకు మీరు ఖాతిమన్నబియ్యీన్ అని నేర్పించకండి, వారికి కేవలం ఖాతమన్నబియ్యీన్ అని మాత్రమే నేర్పించండి అని సూచించారు. అనగా త అనే అక్షరానికి గుడి కాకుండ తలకట్టు ఉన్నట్లుగా నేర్పించండి అని చెప్పారు. నిశ్చయముగా ఈ పదాన్ని రెండు విధాలుగా చదువవచ్చును కాని నేను ఖాతమున్నబియ్యీన్ అని చదవడాన్నే ఎక్కువగా ఇష్టపడుతాను ఎందుకనగా ఖాతమన్నబియ్యీన్ అనే పదానికి ప్రవక్తల ముద్ర అని ఖాతిమన్నబియ్యీన్ అనగా ప్రవక్తల పరంపరను ముగించువారని అర్థం. కావున నా కుమారులకు త అనే అక్షరానికి తలకట్టు ఉచ్చరణతోనే నేర్పించుము అని చెప్పారు. (ఫరీజయే తబ్లీఘ్ అవుర్ అహ్మదీ ఖవాతీన్, అన్వారుల్ ఉలూమ్, సంపుటి 18, పుట 404).

మరల హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి ఇలా తెలిపారు: హజ్రత్ అలీ రజి కూడ ఖుర్‌ఆన్ కంఠస్తులని నిరూపితమవుతుంది. వారు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం పరమపదించిన తరువాత ఖుర్‌ఆన్ మజీద్ అవతరించిన క్రమంలోనే ఖుర్‌ఆన్‌ను లిఖించు కార్యక్రమము ప్రారంభించారు. (దిబాచా తఫ్సీరుల్ ఖుర్‌ఆన్, అన్వారుల్ ఉలూమ్, సంపుటి 20, పుట 429).

మరొక చోట హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి ఇలా తెలిపారు: రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను మరియు కొంత మంది అనుచరులను ఒక అనుచరుడు భోజనానికి ఆహ్వానించాడు. వారిలో హజ్రత్ అలీ రజి కూడ ఒకరు. ఆ అనుచరులలో అందరి కంటే పిన్నవయస్కులు హజ్రత్ అలీ రజి గారే. అందుకే కొందరు అనుచరులు హాస్యముగా ఖర్జూర ఫలములను తిని వాటి గింజలను చాటుగా హజ్రత్ అలీ రజి ముందు వేసేవారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం కూడ ఇతర అనుచరుల వలే వేస్తు వచ్చారు. హజ్రత్ అలీ రజి నవయువకులు కావున భోజనంపైనే శ్రద్ధ ఉంచారు, కాని వారి చుట్టు ప్రక్కల ఏమి జరుగుతుందో గమనించలేదు. ఫలితముగా వారి ముందు గింజలు కుప్పగా కనిపించసాగాయి. ఆపై అనుచరులు హాస్యముగా హజ్రత్ అలీతో ఖర్జూర ఫలములన్నియు నీవు ఒక్కడివే తిన్నట్టున్నావు కదా? నీ ముందు కుప్పలు ఎలా ఉన్నాయో చూడుము అని ఆట పట్టించారు. హజ్రత్ అలీ రజి స్వభావంలో తొందరపాటు ఉండేది కాదు. ఒకవేళ తొందరపాటు ఉన్నచో వారు అనుచరులతో గొడవపడేవారు, నాపై ఆరోపణలు చేస్తున్నారా?, నాకు తలవంపులు తెస్తున్నారా? అని గొడవ పడేవారు. అనుచరులు ఆట పట్టిస్తున్నారనే విషయాన్ని హజ్రత్ అలీ రజి అర్థం చేసుకున్నారు. కావున తాను కూడ హాస్యముగానే సమాధానం ఇవ్వాలని ఆలోచించుకున్నారు. అందుకే వారు అనుచరులతో ఆం నేను ఖర్జూర ఫలములనే తిన్నాను అందుకే నా ముందు వాటి గింజలు కుప్పగా ఉన్నాయి, అనగా నేను కేవలం ఖర్జూర ఫలములనే తిన్నాను అని సాక్ష్యం. కాని మీరందరు ఖర్జూర ఫలములను గింజలతో సహా తిన్నారు కదా! అందుకే మీ ముందు గింజలు కనిపించడం లేవు అని సమాధానం ఇచ్చారు. అలా అనుచరుల పరిహాసము వారిపైనే తిరగబడింది. (ఖుత్బాతే మహ్మూద్ సంపుటి 33, పుట 259-260).

మరొక చోట హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి హజ్రత్ అలీరజిను గూర్చి తెల్పుచూ ఇలా అన్నారు: హదీస్‌లలో ఈ విధముగా గలదు: ఒకసారి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఖుర్‌ఆన్ మజీద్ సూక్తులను పఠించసాగారు, వెనక నుండి హజ్రత్ అలీ రజి సూక్తిని సరి చేశారు. నమాజ్ తరువాత హుజూర్ (స) హజ్రత్ అలీతో పొరపాట్లను సరిచేయడం నీ పని కాదు, అందుకోసం నేను వ్యక్తులను నియమించాను అని తెలియజేశారు. (ఖుత్బాతే మహ్మూద్ సం 25, పుట 299)

హుజూర్ (స) బహుశ నమాజ్ చదువిస్తున్నారు కావచ్చును. ఆ క్రమంలో ఖుర్‌ఆన్ సూక్తులను మరిచిపోయి ఉండవచ్చును, లేదా తదుపరి సూక్తులను ముందుగా చదివి ఉండవచ్చును. ఆ సమయంలో హజ్రత్ అలీ హుజూర్ (స)కు గుర్తు చేసి ఉంటారు. అందుకు హుజూర్ (స) ఇలా గుర్తు చేయుటకు నేను ఇతరులను నియమించాను కావున నీవు అలా సూక్తులను అందించకుము అని తెలిపారు. నిజానికి హజ్రత్ అలీ రజి కూడ గొప్ప విద్యావంతులు.

హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి మరొక చోట ఈ విధముగా తెలిపారు: రసూలుల్లాహ్ (సల్లల్లాహు అలైహి వసల్లం)తో ఏ విషయంలోనైన సలహా తీసుకోదలచినచో ముందు ధానము చేయవలెయునని పవిత్ర ఖుర్‌ఆన్‌లో ఆదేశం గలదు. కావున హజ్రత్ అలీ రజి ఈ క్రమంలో ఈ విధముగా తెలియజేశారు. ఈ ఆదేశం అవతరించక ముందు హజ్రత్ అలీ రజి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం నుండి ఏ విషయంలో కూడ సలహా తీసుకోలేదు. కాని ఈ ఆదేశం అవతరించిన తరువాత నేను హుజూర్ (స) సన్నిధికి చేరుకొని కొంత నగదును సద్కాగా చెల్లించి నేను మీతో ఫలాన విషయంలో సలహా తీసుకోవాలను కుంటున్నాను అని విన్నవించుకున్నాను. అందుకు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రక్కకు వెళ్ళి హజ్రత్ అలీ రజితో ముచ్చటించారు. అప్పుడు కొందరు అనుచరులు “నీవు ఏ విషయంలో సలహాలు తీసుకున్నావు” అని హజ్రత్ అలీరజిను అడిగి తెలుసు కున్నారు. అందుకు హజ్రత్ అలీ రజి వారితో “ నేను ఏదేని ప్రత్యేక అంశంలో సలహాలు తీసుకోలేదు. కేవలం పవిత్ర ఖుర్‌ఆన్‌లోని ఈ ఆదేశంను పాటించాలనే ఉద్దేశంతోనే అలా చేశాను” అని సమాధానం ఇచ్చారు.

(ఖుత్బాతే మహ్మూద్ సంపుటి 25, పుట 752)

ఇది అనుచరుల విధానం. మరొక చోట మరొక కథనము ఈ విధముగా గలదు: “ఒకవేళ ఏ ఇంటి యజమాని అయినా తిరిగి వెళ్ళిపొమ్ము అని సమాధానం ఇచ్చినచో నిరభ్యంతరముగా పొమ్ము” అనే పవిత్ర ఖుర్‌ఆన్ ఆదేశాన్ని పాటించు ఆకాంక్షతో ఒక అనుచరుడు ప్రజల ఇళ్ళకు వెళ్ళి ఇంట్లోకి రావడానికి అనుమతిని కోరేవాడు. ఆ అనుచరుడు మరల ఇలా తెలిపారు: ఎవరి ఇంటికైన వెళ్ళినచో వారు వెళ్ళిపొమ్ము అని సమాధానం ఇచ్చినచో నేను ఎంతో సంతోషముగా అక్కడి నుండి వెళ్ళిపోవుదును. ఫలితముగా అలా ఖుర్‌ఆన్ ఆదేశాన్ని ఆచరించిన వాడిని అవుతాను అని నేను ఎన్నో సార్లు ప్రయత్నించాను, కొన్ని సందర్భాలలో ఒకే రోజు పదే పదే ప్రయత్నించేవాడిని. కాని నా ఈ కోరిక ఎన్నడు నెరవేరలేదు. ఏ ఇంటి యజమాని కూడ తిరిగి వెళ్ళిపొమ్ము అని సమాధానం ఇవ్వలేదు. (తఫ్సీరుల్ జామిఅ లిఅహకాముల్ ఖుర్‌ఆన్ లిల్ ఖర్తబి, సంపుటి 15, పుట 199, సూరత్తున్నూర్, సూక్తి 29, మోస్ససతు ౹రిసాలతు బెహ్‌రూత్ 2006).

అదే నేటి రోజులలో మనం ఎవరినైన ఈ రోజు నేను పనిలో ఉన్నాను తరువాత కలుద్దాం , ప్రస్తుతం మీరు వెళ్ళిరండి అని సమాధానం ఇచ్చినచో అతడు తప్పుగా భావించుకొంటారు. కాని అనుచరుల ధార్మికతను చూడండి. ఖుర్‌ఆన్ ఆదేశాన్ని అనుసరించుటకు ప్రయత్నించేవారు.

హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి మరల ఇలా తెలిపారు: రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఏదో ఒక అవసరం కొరకు అనుచరులను చందా అడిగారు. అందుకు హజ్రత్ అలీ రజి బయటికి వెళ్ళి గడ్డి కోసుకొని వచ్చి దానిని అమ్మివేయగా వచ్చిన నగదును చందాగా చెల్లించారు.

(ఖుత్బాతే మహ్మూద్ సంపుటి 33, పుట 357)

మరొక వాక్యమును హజ్రత్ ఖలీఫతుల్ మసీహుర్రాబేహ్ రహ్మహుల్లాహు తాలా తమ దర్స్ లో ఈ విధముగా తెలిపారు: షియా వర్గీయులలో శిఖర స్థాయికి చెందిన ఒక గొప్ప పండితుడు హజ్రత్ అల్లామా ఉబైదుల్లాహ్ బిస్మల్ గారు ఎంతో పుణ్యాత్ములు, విజ్ఞాన పరంగా ఎంతో అవగాహన కల్గినవారు, మహోన్నతులు వారు అహ్మదియ్యత్‌ను స్వీకరించారు. వారు రచించిన పుస్తకాలను హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి కాలంలోనే కాకుండా తరువాత కూడ అనగా దేశ విభజన తరువాత షియా వర్గీయులు వారి మదర్సాలలో పాఠాలుగా బోధించేవారు. హజ్రత్ ఖలీఫతుల్ మసీహుర్రాబెహ్ రహ్మహుల్లాహ్ తాలా ఇలా తెలిపారు: నా వద్దకు ఒక షియా మిత్రుడు వచ్చాడు. ఆ సమయంలో నేను వఖ్ఫే జదీద్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్నాను. సంభాషణల తరువాత ఆ మిత్రుడు సంతృప్తిని వ్యక్త పరిచాడు. ఆ తరువాత అల్లాహ్ అనుగ్రహం వలన ఆ మిత్రుడు అహ్మదియ్యత్‌ను స్వీకరించాడు. అహ్మదియ్యత్‌ను స్వీకరించిన తరువాత వారు తనను గూర్చి ఈ విధముగా పరిచయం చేసుకున్నాడు. అంతకు ముందు వారు తమను గూర్చి పరిచయం చేసుకోలేదు. గతంలో వారు షియా వర్గానికి చెందిన ఒక గొప్ప పండితుడు. వారు తమ స్థాయిని గూర్చి చెప్పారు గాని నాకు సరిగా గుర్తుకులేదు. కాని వారు షేఖుపూర గ్రామం లేదా ఫైసలాబాద్‌కు సమీపంలోని ఒక గ్రామానికి చెందిన వారై ఉండవచ్చును. వారు ఇలా తెలిపారు. నేను షియా వర్గంలో ఫలాన స్థాయికి చెందిన ఆలిమ్‌ను, అనగా బైఅత్ చేసిన షియా మిత్రుడిని గూర్చి హజ్రత్ ఖలీఫతుల్ మసీహుర్రాబేహ్ రహ్మహుల్లాహు తాలా తెల్పుచున్నారు. వారు ఒక షియా ధార్మిక పండితుడు. ........ ఆ మిత్రుడు ఇలా తెల్పినాడు: నేను ధార్మిక పండితుడిని, షియా వర్గంలో ఉన్నత స్థాయిని కల్గిన వాడిని, కాని నేను ఈ రోజు మీకు ఒక విషయాన్ని తెల్పుచున్నాను. నేటి వరకు ఉబైదుల్లాహ్ బిస్మిల్ గారి పుస్తకాలను మా మదర్సాలలో బోధించడం జరుగుతుంది. ఉబైదుల్లాహ్ గారి ప్రభావం అంతగా ఉండేది. వారికి చాలా పరిజ్ఞానం గలదు. కాని మనకు ఆ విషయం వారు చెప్పరు. మరల ఖలీఫతుల్ మసీహుర్రాబెహ్ రహ్మహుల్లాహ్ తాలా ఈ విధముగా తెల్పుచున్నారు: బిస్మిల్ గారి పుస్తకాలను తమ మదర్సాలలో బోధిస్తున్న విషయాన్ని షియా వర్గీయులు మనకు తెలియకుండా జాగ్రత పడుతారు. కాని నాకు ఆ పండితుడి ద్వారా తెలిసిపోయింది. కాని ఆయా మదర్సాలలో వారి పుస్తకాలను బోధిస్తున్నప్పుడు వాటి రచయిత ఎవరు?, ఆ తరువాత బిస్మిల్ గారు

ఏం చేశారు? అనే విషయాన్ని వారు ఎవరికి తెలుపరు. వాస్తవానికి హ్రజత్ అల్లామా ఉబైదుల్లాహ్ బిస్మిల్ గారు హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను స్వీకరించారు. అంతేగాకా షియా సిద్ధాంతాలను అనుసరించడం వలన వారికి లభించే గౌవర మర్యాధలన్నింటిని వారు త్యజించివేశారు. ఇది కూడ వారి పుస్తకాల ఆధారముగానే తెల్పడం జరుగుతుంది. అనగా ఇది సాధారణ వ్యక్తుల రచనల ఆధారముగా తెలుపడం లేదు. ఈ విషయాన్ని హ్రజత్ ఖలీఫతుల్ మసీహుర్రాబేహ్ రహ్మహుల్లాహ్ తాలా అల్ బాజార్ రచనల నుండి సేకరించి తెల్పుచున్నారు. అందులో ఈ విధముగా వ్రాసి యున్నది. అందరికంటె ఎక్కువ సహాసవంతుడు ఎవరు? అని హ్రజత్ అలీ రజియల్లాహ్ తాలా అన్హు ప్రజలను అడుగగా, అందుకు ప్రజలు మీరే అందరి కంటే ఎక్కువ సహాసవంతులు అని సమాధానం ఇచ్చారు. అందుకు మరల హ్రజత్ అలీ రజి ఇలా అన్నారు: నేను ఎల్లప్పుడు నాకు సామానులైన వారితోనే పోరాడుతాను. అలాంటప్పుడు నేను ఎలా అందరి కంటే ఎక్కువ సహాస వంతుడిని అని చెప్పగలరు?. కావున ఇప్పుడు మీరు చెప్పండి అందరి కంటే ఎక్కువ సహాస వంతులు ఎవరు? అని హ్రజత్ అలీ రజి రెండవసారి ప్రశ్నించారు. ఈ కథనాన్ని బిస్మిల్ గారు వేరొక పుస్తకమును ఆధారము చేసుకొని తన పుస్తకములో వ్రాసారు. అందుకు ప్రజలు ఓ గౌరవనీయుడా! మాకు తెలియదు, మీరే చెప్పండి! అని విన్నవించుకున్నారు. అప్పుడు హ్రజత్ అలీ రజి ఈ విధముగా తెలిపారు: అందరి కంటే ఎక్కువ సహాసవంతులు మరియు ధైర్యవంతులు హ్రజత్ అబూబకర్ రజియల్లాహు తాలా అన్హు గారు. వారు అనగా హ్రజత్ అలీ రజియల్లాహు తాలా అన్హు గారు ఇలా తెలిపారు: హ్రజత్ అబూబకర్ రజియల్లాహ్ తాలా అన్హు గారే ఎక్కువ సహాసవంతులు, ధైర్యవంతులు అని తెలిపారు. మీరు వినండి! బదర్ యుద్ధంలో మేము రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం కోసం ఒక గుడారంను ఏర్పాటు చేశాం. ఆపై మేము ఆ గుడారంలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంకు తోడుగా ఎవరు ఉంటారు? ఒకవేళ ఎవరు తోడుగా లేనిచో ఏ అన్యారాధుడైన రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంపై దాడి చేయవచ్చును కదా! అని పరస్పరం చర్చించుకున్నాము. అప్పటి వరకు మాలో ఎవరు కూడ ముందుకు రాలేదు. అంతలోనే హ్రజత్ అబూబకర్ సిద్దీఖ్ రజియల్లాహు తాలా అన్హు పదునైన ఖడ్గాన్ని చేతపట్టుకొని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్ద నిలబడ్డారు. ఫలితముగా ఏ అన్యారాధుడికి కూడ హుజూర్ (స) వద్దకు రావడానికి ధైర్యం సరిపోలేదు. ఒకవేళ ఎవరైన సహసించడానికి ప్రయత్నిస్తున్నట్లు తెలిసిన కూడ వారు (రజి) వెంటనే వారిపై దూకి బలవంతమైన దాడి చేసేవారు. అందుకే వారే రజి అందరి కన్న ఎక్కువ సహసవంతులు, అనగా హ్రజత్ అబూబకర్ రజి. ఈ విషయాన్ని హ్రజత్ అలీ రజితెలిపారు.

మరల హ్రజత్ అలీ రజిఈ విధముగా తెలిపారు: ఒకసారి జరిగిన సంఘటన ఇది. ఒక సందర్భములో అన్యారాధులు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను తమ ఆధీనంలోకి తీసుకొని వారిని లాగుటకు ప్రయత్నించసాగారు. ఆపై ఇలా అన్నారు: దేవుడు ఒక్కడే ఉన్నాడని నీవు మాత్రమే ప్రచారం చేస్తున్నావు. దేవుని ప్రమాణం ఎవరికి కూడ ఆ అన్యారాధులను ఎదురించుటకు ధైర్యం చాలలేదు. హ్రజత్ అలీ రజియల్లాహు తాలా అన్హు తెల్పుచున్నారు. దేవుని ప్రమాణం ఎవరికి కూడ అన్యారాధులను ఎదురించుటకు ధైర్యం చాలా లేదు. కాని హ్రజత్ అబూబకర్ రజి ముందుకు వచ్చివారిని ఎదురించ సాగారు. అన్యారాధులపై దాఢి చేస్తూ వారిని అక్కడి నుండి పారిపోవునట్లు చేశారు. ఆపై ఇలా అన్నారు: మీరు ఎంత దురదృష్ట వంతులు. నా ఆరాధ్యదైవం ఒక్కడే అని ప్రచారం చేస్తున్న వ్యక్తిని మీరు బాధిస్తున్నారా?. ఈ విషయాన్ని తెల్పుచూ హ్రజత్ అలీ రజియల్లాహు తాలా అన్హు తమ దుప్పటిని ముఖము ముందు పెట్టుకొని ఎంతగా ఏడ్చారనగా వారి గడ్డం తడిసిపోయింది. మరల ఇలా అన్నారు. అల్లాహ్ తాలా మీకు మార్గదర్శకం చూపును గాకా!. ఓ ప్రజలారా! ఫిర్ఔన్ జాతికి చెందిన విశ్వాసులు గొప్పవారా? లేకా హ్రజత్ అబూబకర్ సిద్దీఖ్ గొప్పవారా? మీరే చెప్పండి. ఫిర్ఔన్ జాతికి చెందిన వారు విశ్వసించినప్పుడు వారు తమ ప్రవక్తలపై అబూబకర్ అంకితమైనట్లుగా అంకితం కాలేదు. ప్రజలు ఈ విషయాన్ని విని మౌనంగా ఉండిపోయారు. అప్పుడు మరల హ్రజత్ అలీ ఇలా అన్నారు: ఓ ప్రజలారా! మీరు ఎందకు సమాధానం ఇవ్వడం లేదు. దేవుని ప్రమాణం! అబూబకర్ రజియల్లాహు తాలా అన్హు గారి ఒక క్షణ పరిపాలన కాలం, ఫిర్ఔన్ జాతికి చెందిన విశ్వాసుల వేలాది క్షణాల కాలంతో సమానం, అంతకు మించినది. ఎందుకనగా వారు తమ విశ్వాసాన్ని దాచుకునేవారు, కాని హ్రజత్ అబూబకర్ రజి తమ విశ్వాసాన్ని బహిరంగముగా ప్రకటించారు. (దర్సుల్ ఖుర్ఆన్ హ్రజత్ ఖలీఫతుల్ మసీహుర్రాబేహ్ రహ, ఫిబ్రవరి 16, 1994).

హ్రజత్ ముస్లేహ్ మౌవూద్ రజి మరల ఇలా తెలిపారు: రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హ్రజత్ అలీరజికు హితోపదేశం చేస్తూ ఇలా తెలిపారు: ఓ అలీ! ఒకవేళ నీ ప్రచారం వలన ఒక్క వ్యక్తి అయినా విశ్వసించినచో, నీ కొరకు రెండు పర్వతాల మధ్య ఉన్నటు వంటి మేకలు గొర్రల మంద వలన నీకు కల్గునట్టి ఆనందం కన్న ఎక్కువ ఆనందంను కల్గించును. (హమారే జిమ్మా తమామ్ దునియాకో ఫతహ్ కర్నేకా కామ్ హై, అన్వారుల్ ఉలూమ్, సంపుటి 18, పుట 464)

ఉమ్ముల్ మోమినీన్ హ్రజత్ ఉమ్మే సల్మా ఇలా ఉల్లేఖించారు: రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెల్పుచుండగా నేను విన్నాను అని ప్రమాణం చేస్తున్నాను: ఎవరైతే అలీని ప్రేమిస్తారో వారు నన్ను కూడ ప్రేమించిన వారు అవుతారు. ఎవరైతే నన్ను ప్రేమిస్తారో వారు అల్లాహ్‌ను కూడ ప్రేమించిన వారు అవుతారు. ఎవరైతే అలీ పట్ల కపటమును ప్రదర్శిస్తారో వారు నా పట్ల కూడ కపటమును ప్రదర్శించిన వారు అవుతారు, ఎవరైతే నా పట్ల కపటమును ప్రదర్శిస్తారో వారు అల్లాహ్ పట్ల కూడ కపటమును ప్రదర్శించిన వారు అవుతారు. (మజ్మఅ జవహిద్, సంపుటి 9, పుట 126, కితాబుల్ మనాకిబ్, మనాకిబ్ అలీ బిన్ అబూ తాలిబ్ హదీస్ 14757, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2001).

హ్రజత్ జర్ ఇలా ఉల్లేఖించారు: హ్రజత్ అలీ రజిఈ విధముగా తెలిపారు: దేవుని ప్రమాణం! అతడే గింజల నుండి మొలకలను మొలకెత్తించిన వాడు, ఆత్మను సృష్టించినవాడు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం నా విషయంలో " కేవలం విశ్వాసులే నన్ను ప్రేమిస్తారు, దాంభికులే నా పట్ల కపటమును ప్రదర్శిస్తారు" తెలిపారు. (ముస్లిం కితాబుల్ ఈమాన్......... హదీస్ 240).

హ్రజత్ అలీ రజి మరల ఇలా తెలిపారు: రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒకసారి నన్ను పిలిచారు, ఆపై ఇలా అన్నారు: నీవు హ్రజత్ ఈసా అలైహిస్సలాంను పోలినవాడవు. వారి పట్ల యూదులు ఎంతగా ద్వేషాన్ని పెంచుకున్నారనగా చివరికి వారి తల్లిపై నిందలు వేశారు. క్రైస్తవులు వారి ప్రేమలో అనగా ఈసా అలైహిస్సలాం ప్రేమలో ఎంతగా లీనమైయ్యారనగా, చివరికి వారి స్థాయికి దక్కని స్థానాన్ని వారికి కల్పించారు. మరల హ్రజత్ అలీ ఈ విధముగా తెలిపారు: జాగ్రత్తా! నా విషయంలో ఈ రెండు లక్షణాలు ఉన్న వ్యక్తులు నాశనమైపోతారు. ఒకరు నా స్థాయికి మించిన స్థాయికి నన్ను చేర్చువారు, మరొకరు నా పట్ల కపటమును ప్రదర్శించువారు. అంతేగాకా నాపై ఉన్న ద్వేషం వలన నాపై ఆరోపణలు చేయువారు. (మస్నద్ అహ్మద్ బిన్ హంబల్ సంపుటి 1, పుట 439, హదీస్ 1377, ఆలిముల్ కుతుబ్ బెహ్‌రూత్ 1998).

హ్రజత్ అలీ రజి మాలే ఫై అనగా శత్రువులతో యుద్ధం చేయకున్నను శత్రువులు భయంతో యుద్ధ మైదానంను వదిలి పారిపోయినప్పుడు లభించిన సంపద విషయంలో హ్రజత్ అబూబకర్ రజి విధానంను అనుసరించేవారు. వారి వద్దకు ఎప్పుడు సంపద వచ్చినను వారు పూర్తి సంపదను పంచి పెట్టేవారు. అందులో కొద్దిగా కూడ దాచిపెట్టేవారు కాదు. ఆ రోజు పంచి పెట్టగా మిలిగినది మాత్రమే ప్రక్కన పెట్టేవారు. మరల వారు ఇలా తెలుపేవారు: ఓ ప్రపంచమా! నన్ను కాకుండా నీవు మరెవరినైన మోసం చేయుము. హ్రజత్ అలీ రజి ఫై సంపదలో నుండి తమ కోసం గాని మా బందు మిత్రుల కోసం గాని ఏమాత్రం కూడ తీసుకునేవారు ఇచ్చేవారు కాదు. వారు గవర్నర్ పదవులను, అధికారాలను కేవలం న్యాయబద్ధులైన వారికి, న్యాసులుగా వ్యవహరించేవారికి మాత్రమే ఇచ్చేవారు. ఒకవేళ వారిలో ఎవరిని గూర్చి అయినా అన్యాం చేశారని తెలిసినచో వారికి కేవలం ఈ సూక్తిని మాత్రమే వ్రాసి పంపించేవారు. ఖద్ జఅత్‌కుం మౌఇజతున్ మిన్ రబ్బికుం (యూనుస్ :58) అనగా నిశ్చయముగా మీ వద్దకు మీ సంరక్షకుడి నుండి హితోపదేశం చేయునట్టి అంశం వచ్చినది. కావున ఔఫుల్ మిక్‌యాల వల్ మీజాన బిల్ ఖిస్త్ వలా తబ్ఖసున్నాస అషియాఅహుం వలా తఅసౌ ఫిల్ అర్జి ముఫ్‌సిదీన బఖీతుల్లాహి ఖైరుల్లకుం ఇన్ కున్‌తుం మోమినీన వమా అనా అలైకుం బిహఫీజ్. (హూద్ 86-87). ధనమును, కొలతలను న్యాయబద్ధముగా నిర్వహించండి. ప్రజలకు వారి వస్తువులను తగ్గించి ఇవ్వకండి, భూమండలంపై విపత్తును సృష్టించకండి. అశాంతిని వ్యాపింపజేయకండి. అల్లాహ్ వైపు నుండి మీ వ్యాపారంలో మీకు లభించిన లాభమే మీకు శ్రేయస్సుకరం. ఒకవేళ మీరు నిజమైన విశ్వాసులు అయినచో, నేను మీపై పర్యవేక్షకుడిని కాను. మరల వారు ఇలా వ్రాసేవారు. నా ఈ లేఖ మీ వద్దకు చేరినప్పటికి మీ వద్ద ఉన్నటు వంటి ధనమును జాగ్రతగా కాపాడగలరు. చివరికి మేము ఒక రోజు తప్పకుండా ఒక వ్యక్తిని పంపి ఆ ధనమును మేము తీసుకుంటాము.

మరల వారు రజితమ చూపులను ఆకాశం వైపు మరలిస్తూ ఇలా అనేవారు: ఓ అల్లాహ్! నిశ్చయముగా నీకు ఈ విషయం తెలియును. నేను వారికి నీ ప్రాణులపై దౌర్జన్యం చేయమని లేదా నీ హక్కులను హరించమని చెప్పలేదు.

అబ్‌జర్ బిన్ జర్‌మూజ్ తన తండ్రిని ఆధారము చేసుకొని ఇలా తెలిపారు: నేను హ్రజత్ అలీ బిన్ అబూతాలిబ్‌ను చూశాను. ఆ సమయంలో వారు కూఫా నుండి బయలు దేరుచున్నారు. వారు రెండు ఖిత్రి దుప్పట్లను కప్పుకొని ఉన్నారు. బెహ్‌రైన్ దేశంలోని ఒక నగరం పేరు ఖిత్రి. అక్కడ ఎర్రటి దారాలతో దుప్పట్లను తయారు చేస్తుంటారు. వాటిలో ఒక దుప్పటిని వారు లుంగిగా చుట్టుకున్నారు, మరొక దానిని చొక్కాగా కప్పుకున్నారు. వారి లుంగి మోకాలు క్రింది తొడల వరకు ఉన్నది. ఆపై తమ చేతిలో ఒక కొరడాను తీసుకొని బజార్‌లో నడుస్తూ ప్రజలకు దైవ భీతిని అలవర్చుకోవాలని, నిజాయితితో వ్యవహరించాలని, క్రయ విక్రయాలు నమ్మశక్యముగా జరుపాలని, కొలతలు, తూకాలు సరైన ప్రామాణికముగా ఉండాలని ఆదేశిస్తున్నారు.

మజ్మయే తైమిలో ఈ కథనము గలదు: ఒకసారి హ్రజత్ అలీ రజియల్లాహు తాలా అన్హు బైతుల్ మాల్‌లో ఉన్న ధనము మొత్తాన్ని ముసల్మానులలో పంచిపెట్టారు. ఆ తరువాత వారి ఆదేశాల మేరకు ఆ కార్యాలయమునకు సున్నం

వేయించారు. ఆ తరువాత ఆ కార్యాలయము ప్రళయదినమున సాక్ష్యముగా నిలుస్తుందనే నమ్మకంతో అక్కడే నమాజ్ సల్పినారు.(అల్ ఇస్తియాబ్ ఫి మాఅరుఫతు స్సహాబ, సంపుటి 3, పుట 111-113, ....దారుల్ జీల్ బేహిరూత్ 1992). (లుఘతుల్ హదీస్, సంపుటి 3, పుట 575, నుహ్మాని కుతుబ్ఖాన లాహోర్ 2005).

హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహు తాలా అన్హు హజ్రత్ అలీ రజియల్లాహు తాలా అన్హును గూర్చి ప్రస్తావించుతూ ఇలా తెలిపారు: హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం డిసంబర్ 7, 1892లో ఒక స్వప్నమును చూశారు. హుజూర్ (అ) ఇలా తెలిపారు: నేను హజ్రత్ అలీ కరం వజీహుల్లాహ్‌గా మారిపోయాను. అనగా స్వప్నంలో నేను అలీగా మారిపోయినట్లు అనిపించింది. స్వప్నల భావాలను చూసినచో కొన్ని సందర్భాలలో ఒక వ్యక్తి మరొక వ్యక్తిగా స్వప్నాలలో కనిపించును. కావున ఆ సమయంలో నేను కూడ హజ్రత్ అలీ ముర్తజా వలే భావించుకోసాగాను. ఆ క్షణంలో ఖవారిజకు చెందిన ఒక వర్గము నన్ను, నా ఖిలాఫత్‌ను ప్రతిఘటిస్తున్నారు. అనగా వారు నా ఖిలాఫత్ వ్యవస్థను అడ్డుకోవాలని చూస్తున్నారు. వారిలో కొందరు అల్లరి ముకాలు కూడ ఉన్నారు. ఆ సమయంలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం కూడ నాకు తోడుగా ఉన్నట్లు చూశాను. ఎంతో ప్రేమతో, కరుణతో " యా అలీ దఅహుం వ అన్సార హుం వ జిరాఅతహుం అనగా ఓ అలీ! వారి సహాయకులకు, వారి పంట పొలాలకు దూరంగా ఉండుము, వారిని వదిలి వేయుము, వారి నుండి ముఖము త్రిప్పుకొనుము అని" నాతో అన్నారు. కావున ఈ అలజడుల సమయంలో సహనంను పాటించమని, వారి నుండి దూరముగా ఉండమని ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం నాకు తెల్పినారని నేను అర్థం చేసుకున్నాను. అంతేగాకా నీవు సత్యంపైనే ఉన్నావు, కాని వారితో మాట్లాడడం మానివేయడం ఎంతో శ్రేయస్కరం అని కూడ తెలిపారు. (బర్కాతే ఖిలాఫత్, అన్వారుల్ ఉలూమ్, సంపుటి 2, పుట176)

హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహు తాలా అన్హు మరల ఇలా తెల్పినారు: హజ్రత్ అలీ రజియల్లాహు తాలా అన్హు ఖవారిజ్ వర్గానికి చెందిన సైన్యపు సంపదనంతయు ఆధీనపర్చుకున్నారు. ఆయుధాలు మరియు యుద్ధ వాహనాలను ప్రజలలో పంచిపెట్టారు. కాని సామాగ్రిని, బానిసలను, బానిసరాళ్ళను మాత్రం కూఫాకు చేరుకున్న తరువాత వారి వారి యజమానులకు అప్పగించారు. (మస్అల వహీ వ నబువ్వత్ కే ముతఅల్లిఖ్ ఇస్లామీయ నజరియా, అన్వారుల్ ఉలూమ్, సంపుటి 23, పుట 363)

మరల మరో కథనమును ఆధారము చేసుకొని హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి ఇలా తెలిపారు: "హజ్రత్ అబూబకర్ రజి ఖిలాఫత్ కాలం దృష్ట్యా హజ్రత్ ఉమర్ రజి ఖిలాఫత్ కాలం రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం కాలం నుండి దూరముగా ఉన్నది. ఇదే పరిస్థితి హజ్రత్ ఉస్మాన్ రజి మరియు హజ్రత్ అలీ రజి లది. చూడడానికి వారి స్థానం తమకంటే ముందు ఖలీఫాల కంటే తక్కువ స్థాయిలోనే ఉన్నప్పటికి వారి కాలంలో జరిగిన సంఘటనల దృష్ట్యా చూసినచో వాటిలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం కాలం నుండి దూరమైన ప్రభావం తప్ప వారి తక్కువ స్థాయి ఎలాంటి ప్రభావాన్ని చూపలేదు. ఎందుకనగా హజ్రత్ అబూబకర్ రజి మరియు హజ్రత్ ఉమర్ రజిల ఖిలాఫత్ కాలంలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సాన్నిహిత్యంను పొందిన వారు అధికముగా ఉండేవారు. కాని తరువాత కాలంలో ఇతరులు అధికులైనారు. ఈ క్రమంలోనే ఒకరు హజ్రత్ అలీ రజితో హజ్రత్ అబూబకర్ రజిమరియు హజ్రత్ ఉమర్ రజికాలంలో ఇలాంటి అల్లరులు గొడవలు జరుగలేదు, కాని మీ కాలంలో ఇలాంటివి జరుగుతున్నాయి కారణం ఏమిటి? అని ప్రశ్నించగా, అందుకు హజ్రత్ అలీ రజి అబూబకర్ రజి మరియు ఉమర్‌రజిల ఖిలాఫత్ కాలంలో నాలాంటి వారు ఉన్నారు. కాని నా కాలంలో మీలాంటి వారు ప్రజలుగా ఉన్నారు అని సమాధానం ఇచ్చారు. (జమాఅత్ అహ్మదియ్యా అవుర్ హమారి జిమ్మదారియాం, అన్వారుల్ ఉలూమ్, సంపుటి 5, పుట 95)

మరల మరొక చోట హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి ఇలా తెలిపారు: హజ్రత్ అలీ మరియు ముఆవియాల మధ్య యుద్ధం కొనసాగుచున్న తరుణంలో ఒక వ్యక్తి హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ ఉమర్ రజి వద్దకు వచ్చి మీరు హజ్రత్ అలీ రజి ఖిలాఫత్ కాలంలో కొనసాగుచున్న యుద్ధాలలో ఎందుకు పాల్గొనడం లేదు? వాస్తవానికి చూసినచో వఖాతిలూహుం హత్తా లా తకూన ఫిత్‌నతున్ అని పవిత్ర ఖుర్‌ఆన్ ఎంతో స్పష్టముగా ఆదేశించినది కదా! అని ప్రశ్నించగా, అందుకు వారు ... " మేము రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం కాలంలోనే ఈ ఆదేశాన్ని పూర్తి చేశాము, ఆ సమయంలో ముసల్మానులు చాలా తక్కువగా ఉండేవారు. అందుకని ముసల్మానులను ఇస్లాం ధర్మం వలన ఇబ్బందులకు గురి చేసేవారు. అనగా ముసల్మానులను హత్య చేసేవారు లేదా ఘోరముగా శిక్షించేవారు. చివరికి ఇస్లాం వ్యాప్తి చెందింది, ఫలితముగా వారి ఆగడాలు తగ్గిపోయాయి. (తఫ్సీరే కబీర్, సంపుటి 2, పుట 427-428)

అనగా ఆ కాలంలో యుద్ధాలు చేయవలసి వచ్చినచో ధర్మాన్ని మార్చుకొమ్మని ఒత్తిడి చేసేవారితో యుద్ధాలు చేసేవారము. కాని నేడు ధర్మము స్థిరపడిపోయింది. ఇస్లాం పటిష్టమైనది. సిద్ధాంతాలలో ఎలాంటి భేదాభిప్రాయాలు లేవు. ఒకవేళ ఏవైన తేడాలున్నచో అది కేవలం అభిప్రాయపరమైన తేడాలు మాత్రమే. కావున నేను వాటి కోసం యుద్ధం చేయాలని అనుకోవడం లేదు అందుకే వాటిలో పాల్గొనడం లేదు అని " సమాధానం ఇచ్చారు. మొత్తానికి ఇది వారి అభిప్రాయము.

మరల హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి ఇలా తెలిపారు: "హజ్రత్ అలీ రజి మరియు హజ్రత్ ముఆవియాల రజి మధ్య యుద్ధం జరుగుతుందని తెలుసుకున్న ఈజిప్ట్ చక్రవర్తి ఆ సమయాన్ని అదునుగా భావించి ముస్లిం దేశాలపై దాడి చేయాలని ప్రయత్నాలు ముమ్మరం చేశాడు. ఈ విషయం తెలుసుకున్న హజ్రత్ ముఆవియా రజి అతనికి " జాగ్రత్తగా ఉండుము! మా పరస్పర వైరముల వలన నీవు మోసపోకుము, ఒకవేళ నీవు దాడి చేసినచో హజ్రత్ అలీ రజి అధికారంలో నీతో పోటీ పడుటకు బయలుదేరు మొదటి సైనిక పటాలము నాదే అనే విషయాన్ని గుర్తుపెట్టుకో అని "లేఖ వ్రాసారు. (తఫ్సీరే కబీర్ సంపుటి 4, పుట 430)

దీని పూర్వాపరాలు ఈ విధముగా గలవు: హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి ఈ ఘటనను వివరముగా తెలియజేయుచున్నారు. ఒకానొక కాలంలో హజ్రత్ అలీ రజి మరియు హజ్రత్ ముఆవియాల రజి మధ్య యుద్ధం ప్రారంభమైనది. ఆ యుద్ధాలను చూసి ఈజిప్ట్‌కు చెందిన క్రైస్తవ చక్రవర్తి ఈ సమయంలోనే ముసల్మాను దేశాలపై దాడిచేసి ముసల్మానులను బలహీనపర్చాలనే ఉద్దేశంతో ఒక సైన్యాన్ని పంపినాడు. నేడు అమెరికా దేశానికి ప్రపంచ దేశాలపై ఎంతటి ఆధిక్యత ఉన్నదో ఆ కాలంలో ఈజిప్ట్ చక్రవర్తికి కూడ అంతటి ఆధిక్యత ఉండేది. కాని అతని ఉద్దేశమును పసిగట్టిన ఒక ఫాద్రి ఆ చక్రవర్తితో "ఓ చక్రవర్తి! మీరు క్షేమముగా ఉందురు గాకా!, మీరు నా మాటను ఆలకించండి, సైన్యాన్ని పంపడం ఆపండి,ఈ ముసల్మానులు పరస్పరం భేదాభిప్రాయాలు కల్గి ఉన్నప్పటికి మీతో యుద్ధం చేయడానికి ఐక్యమైపోతారు. ఆ సమయంలో వారు పరస్పర భేదాభిప్రాయాలను మర్చిపోతారు. ప్రస్తుతం వారి ఉదాహరణ ఎలా ఉన్నదనగా, ఈ ఉదాహరణను అతడు ఏ ఉద్దేశంతో ఇచ్చాడో తెలియదు, హేళన చేస్తూ ఇచ్చాడో లేక సరితూగుతుందని భావించి ఉదాహరణ ఇచ్చాడో గాని, మొత్తానికి అతడు ఈ విధముగా ఉదాహరణను ఇచ్చాడు: మీరు కుక్కలను తీసుకవచ్చి కొంత కాలం వరకు వాటిని ఆకలితో అలమటింప జేయుము, ఆ తరువాత వాటి ముందు మాంసం ముక్కలను విసిరి వేయుము, అవి పరస్పరం పోట్లాడుకుంటాయి. కాని మీరు ఆ కుక్కలపైనే సింహాన్ని వదిలి వేయుము, అప్పుడు ఆ కుక్కలు పోట్లాడుకోవడంను వీడి కలసి కట్టుగా సింహంపై దాడి చేస్తాయి. ఈ ఉదాహరణ ద్వారా ఆ ఫాద్రి ఆ చక్రవర్తికి ప్రస్తుతం హజ్రత్ అలీ మరియు ముఆవియాలు బేధాభిప్రాయాలనుండి ప్రయోజనం పొందాలని చూసుకుంటున్నారు, కాని బయటి శక్తులు దాడికి దిగినచో వారు పరస్పరం తమ బేధాభిప్రాయాలను వీడి ఐక్యతతో శత్రువులతో పోరాడుతారు అని నచ్చజెప్పాలని చూశాడు. నిజానికి జరిగింది కూడ ఇదే. హజ్రత్ ముఆవియాకు ఈజిప్ట్ చక్రవర్తి ఉద్దేశంను గూర్చి తెలియగానే వెంటనే వారు ఆ చక్రవర్తికి ఒక సందేశాన్ని పంపారు. అదేమనగా, మీరు మా మధ్యలో ఉన్న భేదాభిప్రాయాల వలన ప్రయోజనం పొందాలని చూస్తున్నారు. కాని నేను ఈ సందర్భములో నీ తెలియజేయునదేమనగా, నిస్సందేహముగా నాకు హజ్రత్ అలీరజితో భేదాభిప్రాయాలు ఉన్నవి. కాని నీ సైన్యం ముసల్మానులపై దాడి చేసినచో హజ్రత్ అలీ రజి ఆధ్వర్యంలో నీతో పోరాటం చేయుటకు మొదట రణరంగంనకు బయలు దేరు సైన్యం నాదే అనే విషయాన్ని మర్చిపోకుము. " (మజ్లిస్ ఖుద్దాముల్ అహ్మదియ్య మర్కజియా కే సాలాన ఇస్తిమా 1956, కే ఖుత్‌బాత్, అన్వారుల్ ఉలూమ్, సంపుటి 25, పుట 416-417).

హజ్రత్ ఇబ్నే అబ్బాస్ రజి ఇలా తెలిపారు: హజ్రత్ ఉమర్ రజి ఇలా తెలిపేవారు: మా అందరిలో ఉబై బిన్ కఅబ్‌యే మధురమైన కంఠంతో ఖుర్‌ఆన్ మజీద్‌ను పారాయణం చేస్తారు, మరియు మా అందరిలో హజ్రత్ అలీ రజియే అందరి కన్న ఉత్తమమైన తీర్మాణం చేస్తుంటారు. (సహి బుఖారి, కితాబుల్ తఫ్సీర్ సురహ్ బఖ్రాహ్....... హదీస్ 4481).

. హజ్రత్ ఉమ్మే అతియా ఇలా తెలిపారు:. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒక సైన్యాన్ని పంపారు, ఆ సైన్యంలో హజ్రత్ అలీ రజి కూడ ఉన్నారు. మరల ఉమ్మే అతియా ఇలా తెలిపారు: ఆ సమయంలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఓ అల్లాహ్! అలీ తిరిగి రాకుండానే నీవు నాకు మరణాన్ని ప్రసాదించకుము అని దుఆ చేస్తుండగా నేను విన్నాను.(ఉసదుల్ ఘాబా ఫి మఅరుఫతు స్సహాబ, సంపుటి 4, పుట 100. దారుల్ జీల్ బెహిరూత్ 2003).

రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒకసారి హజ్రత్ అలీరజిను ఒక యుద్ధానికి పంపించారు. వారు ఆ యుద్ధం నుండి తిరిగి వచ్చినప్పుడు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వారితో అల్లాహ్ మరియు అతని ప్రవక్త మరియు జిబ్రాయిల్ నీ పట్ల ప్రీతిని కల్గియున్నారు అని తెలిపారు. (కంజూలుల్ ఆమాల్, సంపుటి 13, పుట 107, హదీస్ 36349, ..... బెహిరూత్ 1985).

మరొక చోట మరొక ఘటన గలదు. అమీరే ముఆవియా ఒకసారి జిరార్ సౌదాయితో నీవు నాకు హజ్రత్ అలీ రజి విశిష్టతలను గూర్చి తెల్పుము అని అడిగారు. అందుకు వారు ఓ అమీరుల్ మోమినీన్ ! ఈ విషయంలో మీరు నన్ను వదిలి వేయండి అని సమాధానం ఇచ్చాడు. అప్పుడు అమీరే ముఆవియా లేదు

లేదు, నీవు తప్పకుండా చెప్పాలి అని ఒత్తిడి చేశాదు. అందుకు జిరార్ అలాగైనతో సరే వినండి అని వారి విశిష్టతలను గూర్చి తెలుపడం ప్రారంభించారు: దేవుని ప్రమాణం! అలీ రజి ఎంతో ధైర్యవంతులు, బలిష్టులు, ఆమోదయోగ్యమైన వాక్కును పలికేవారు, న్యాయబద్ధముగా తీర్మాణం చేసేవారు, వారు విజ్ఞాన, వివేకంలో ప్రవహించు చెలిమ వంటివారు, వారి మాటలలో వివేకం కనిపిస్తుంది, వారు ప్రపంచం మరియు దాని అందచందాల పట్ల అయిష్టతను వ్యక్తబర్చువారు, రాత్రివేళలో ఒంటరి తనాన్ని ఇష్టపడేవారు, వారు చాలా ఎక్కువగా ఏడ్చేవారు, చాలా ఎక్కువగా ఆలోచించే స్వభావం గలవారు, వారు చాలా తక్కువ వస్త్రాలను ధరించేవారు, సాధారణ భోజనాన్ని ఇష్టపడేవారు, వారు మా మధ్యలో మా వలే ఒక సాధారణ వ్యక్తిగా జీవించేవారు, మేము ప్రశ్నించినచో సమాధానాలు ఇచ్చేవారు, ఏదేని విషయంను గూర్చి అడిగినచో దానిని గూర్చి తెలిపేవారు. దేవుని ప్రమాణం! మాతో వారికి, వారితో మాకు సమీప బంధుత్వం అనుబంధం ఉన్నప్పటికి వారి పట్ల మాకు ఉన్నటు వంటి అభిమానం వలన మేము వారితో తక్కువగా మాట్లాడ వారము, వారు ధార్మిక పండితులను గౌరవించేవారు, నిరాశ్రయులను అక్కున చేర్చుకునేవారు, ఏ బలవంతుడు కూడ తనకు అనుకూలముగా తప్పుడు తీర్పును ఇప్పించుకొనుటకు సహసించేవాడు కాదు, ఏ బలహీనుడు కూడ వారి న్యాయబద్ధమైన, ధర్మబద్ధమైన తీర్పు పట్ల నిరాశ చెందేవాడు కాదు. దేవుని ప్రమాణం! నేను కొన్ని సార్లు వారిని ఈ పరిస్థితులలో కూడ చూశాను. అనగా రాత్రి కాగానే నక్షత్రాలు కనుమరుగవుతున్న వేళ వారు పాము కాటుకు గురైన వ్యక్తి తల్లడిల్లినట్లుగా తల్లడిల్లేవారు, ఎంతో బాధతప్త మనస్సుతో రోధించేవారు, ఆపై ఇలా అనేవారు. ఓ ప్రపంచమా! నీవు నన్ను వదిలి మరెవరినైన మోసం చేసుకో!, నీవు నాకు ఎందుకు తారసపడుతున్నావు?, ఎందుకు నీవు నాకు అందముగా కనిపిస్తుంటావు?, నీవు నా నుండి కోరుకునేది ఏదియు నీకు దక్కదు. నేను నీకు మూడు సార్లు తలాఖ్‌లు ఇచ్చాను. ఇకపై ఎలాంటి మాట మార్చుడాలు ఉండవు. ఎందుకనగా నీకు వయస్సు చాలా తక్కువ ఉంటుంది. నీవు నిష్ప్రయోజకురాలివి. ఇవి జాతీయ పదాలు. ప్రపంచాన్ని ఉద్దేశిస్తూ సంబోధిస్తున్నారు. ఎందుకనగా నీ వయస్సు తక్కువగా ఉంటుంది. నీవు నిష్ప్రయోజకురాలివి. చద్ది అన్నం తక్కువగా ఉన్నది, ప్రయాణ దూరం ఎక్కువగా ఉన్నది. మార్గం కూడ భయంకరముగా ఉన్నది. అని అనేవారు. ఇలా హజ్రత్ అలీ రజి విశిష్టతలను విన్న తరువాత అమీరే ముఆవియా రజి ఎక్కిళ్ళు పడుచూ ఏడ్చినారు. ఆపై ఇలా అన్నారు. ఓ అబుల్ హసన్! అల్లాహ్ నిన్ను కరుణించుగాకా!, దేవుని ప్రమాణం! నీవు అలాగే ఉన్నావు. ఓ జిరార్! అలీ మరణించినప్పుడు నీకు ఏ విధమైన బాధ కల్గింది? అని అడిగాడు. అందుకు జిరార్ తన కన్న బిడ్డను ఒడిలోనే బలి ఇస్తున్నప్పుడు తల్లి పడే వేదన వలే నేను వేదనను అనుభవించాను అని సమాధానం ఇచ్చారు. (అల్ ఇస్తియాబ్ ఫి మఅరుఫతు స్సహాబ, సంపుటి 3, పుట 1107,1108..... దారుల్ జీల్ బెహిరూత్ 1992).

హజ్రత్ అలీ రజి ఖజా తీర్పులు చాలా ప్రాముఖ్యతను సంతరించుకున్నవి. వాటిలో నుండి కొన్నింటిని నేను మీ ముందు ప్రస్తావించుతాను. హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహ్ తాలా అన్‌హు ఈ విధముగా తెల్పుచున్నారు.

తబ్రీలో వ్రాసి వున్న హజ్రత్ అలీ రజి కాలములోని ఒక సంఘటన ఇట్లు తెలుపుతుంది. అనగా ఇస్లాం ఆరంభము నుండే ఈ విషయములో జాగ్రత్తపడడం జరుగుతుంది. ఆ సంఘటన ఇట్లు గలదు. అదల్ బిన్ ఉస్మాన్ ఇట్లు ఉల్లేఖించెను. దీని మొత్తం అరబ్బి పంక్తిని కూడ హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ వ్రాసినారు. దానిని నేనిప్పుడు వదులుతున్నాను. ఖుత్బా ముద్రించబడినప్పుడు అరబ్బి పంక్తి కూడ ప్రచురించబడును. ఇన్‌షాఅల్లాహ్. ప్రస్తుతం దాని అనువాదము వినిపించెదను.

۔(رَاَیۡتُ عَلِیًّا عَمَّ خَارِجًا مِنۡ هَمۡدَانَ فَرَاٰی فِئَتَیۡنِ تَقۡتُلَانِ فَفَرَّقَ بَیۡنَهُمَا
ثُمَّ مَضٰی فَسَمِعَ صَوۡتًا یَاغَوۡثًا بِاللهِ فَخَرَجَ یَحُضُّ نَحۡوَهٗ حَتّٰی سَمِعۡتُ خَفۡقَ نَعۡلِهٖ وَهُوَ یَقُوۡلُ اَتَاكَ الۡغَوۡثُ
فَاِذَا رَجُلٌ یُلَازِمُ رَجُلًا فَقَالَ یَا اَمِیۡرَ الۡمُؤۡمِنِیۡنَ بِعۡتُ مِنۡ هٰذَا ثَوۡبًا بِتِسۡعَةِ دَرَاهِمَ وَشَرَطۡتُ عَلَیۡهِ
اَنۡ لَّا یُعۡطِیَنِیۡ مَغۡمُوۡرًا وَلَا مَقۡطُوۡعًا وَکَانَ شَرۡطُهُمۡ یَوۡمَئِذٍ فَاَتَیۡتُهٗ بِهٰذِهِ الدَّرَاهِمِ لِیُبَدِّلَهَا لِیۡ فَاَبٰی
فَلَزِمۡتُهٗ فَلَطَمَنِیۡ فَقَالَ اَبۡدِلۡهُ فَقَالَ بَیِّنَتُكَ عَلَی اللَّطۡمَةِ فَاَتَاهُ بِالۡبَیِّنَةِ فَاَقۡعَدَهٗ ثُمَّ قَالَ دُوۡنَكَ
فَاقۡتَصَّ فَقَالَ اِنِّیۡ قَدۡ عَفَوۡتُ یَا اَمِیۡرَ الۡمُؤۡمِنِیۡنَ قَالَ اِنَّمَا اَرَدۡتُ اَنۡ اَحۡتَاطَهٗ فِیۡ حَقِّكَ ثُمَّ ضَرَبَ
الرَّجُلَ تِسۡعَ دُرَّاتٍ وَقَالَ هٰذَا حَقُّ السُّلۡطَانِ۔)

అనువాదము ఇట్లు గలదు. నేనిట్లు చూచితిని. హజ్రత్ అలీ హందాన్ అనే నగరం బయట నివాసమున్న సమయంలో రెండు వర్గములు వివాదపడుచుండగా చూశారు. వారు వాటి మధ్య సంధి కుదిర్చిరి. కొంచెం దూరము వెళ్ళగానే దేవుని కొరకు ఎవరైనా సహాయము చేయుటకు రావలెనని వారిని ఒక వ్యక్తి పిలిచెను. కావున వారు ఎంతో వేగంగా ఆ పిలుపు వైపు పరుగెత్తిరి. అప్పుడు వారి బూట్ల చప్పుడు కూడ వస్తుండెను. సహాయము వచ్చినిది, సహాయము వచ్చినిదని వారనుచుండిరి. వారు ఆ స్థలమునకు చేరుకున్నప్పుడు ఒక వ్యక్తి మరొక వ్యక్తిని పట్టుకున్నట్లు వారు చూచిరి. అతడు వారిని చూడగానే ఇట్లు వేడుకొనెను. ఓ అమీరుల్ ముమినీన్! ఈ వ్యక్తికి నేనొక వస్త్రమును తొమ్మిది దిర్‌హమ్‌లకు విక్రయించాను. కాని దిర్‌హమ్‌లు అనుమానాస్పదంగా లేదా ఇరిగి పోయి వుండకూడదని నిబంధన విధించితిని. ఇతడు అంగీకరించెను. అనగా విక్రయదారుని, కొనుగోలు దారుని మధ్య ఇలా ఒప్పందము కుదిరెను. కాని నేడు నేను దిర్‌హమ్‌లు తీసుకోవడానికి వచ్చినప్పుడు ఇతడు విరిగి వున్న కొన్ని దిర్‌హమ్‌లు ఇచ్చినాడు. అలా విరిగి ఉన్న దిర్‌హమ్‌లను మార్పించడానికి నేను రాగా ఇతడు మార్చడానికి నిరాకరిస్తున్నాడు. నేను వెనుకకు తిరగగా ఇతడు నా చెంపపై కొట్టెను. దబ్బులు మార్చి ఇవ్వవలెనని వారు కొనుగోలుదారుణ్ణి ఆదేశించిరి. కొట్టినట్లు సాక్ష్యము ప్రవేశపెట్టమని రెండవ వ్యక్తి అనెను. అతడు సాక్ష్యము ప్రవేశపెట్టగా కొట్టినవానిని వారు నువ్వు కూర్చో అని ఆదేశించిరి. ఇప్పుడు నువ్వు కొట్టమని దెబ్బలు తిన్న వ్యక్తితో అనిరి. ఓ అమీరుల్ ముమినీన్! నేను ఇతణ్ణి క్షమించానని అతడు బదులిచ్చెను. వారిట్లనిరి. నువ్వు మాత్రము ఇతణ్ణి క్షమించావు. నీ హితవు కొరకు నేను జాగ్రత్తగా వ్యవహరించవలెనని భావిస్తున్నాను. అతడు అమాయకుడైనందున తన లాభ నష్టములను తెలుసుకోలేక పోయెను. హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ ఇట్లనిరి. అతణ్ణి కొట్టిన వ్యక్తికి 9 కొరడా దెబ్బలు కొట్టించిరి. ఇతడు నిన్ను క్షమించెను. కాని ఈ శిక్ష నీకు ప్రభుత్వము తరపున పడినదని వారు (అనగా హజ్రత్ అలీ రజి) తెలిపిరి.

(తఫ్సీరే కబీర్, సంపుటి 2, పుట 362-363).

మరొక సంఘటనను హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ ఇట్లు ఇలా తెలిపిరి. ఒక మంచి ఆదర్శం హజ్రత్ అలీ రజి ఆచరణలో లభించును. ఒక వ్యక్తి మరొక వ్యక్తిని కొట్టినట్లు వారు చూచిరి. హజ్రత్ అలీ రజి అతణ్ణి నిలువరించిరి. ఇప్పుడు నువ్వు కొట్టమని దెబ్బలు తిన్న వ్యక్తితో అనిరి. కాని నేను అతణ్ణి క్షమించానని దెబ్బలు తిన్న వ్యక్తి బదులిచ్చెను. కొట్టిన వ్యక్తి చాలా క్రూరుడైనందున భయము వలన దెబ్బలు తిన్న వ్యక్తి తిరిగి కొట్టలేక పోతున్నాడని హజ్రత్ అలీ రజి అర్థము చేసుకొనిరి. కావున వారిట్లనిరి. నువ్వు నీ స్వంత హక్కును వదులుకున్నావు. కాని నేనిప్పుడు ప్రభుత్వ హక్కును వాడుతున్నాను. బలహీన వ్యక్తిని అతడు కొట్టినంత అతణ్ణి కొట్టించిరి.

(తఫ్సీరే కబీర్ సంపుటి 4, పుట 331)

హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ ఇట్లు తెలిపిరి. హజ్రత్ అలీ రజియల్లాహు అన్‌హు సంఘటన ఇట్లు గలదు. వారి ఒక వాజ్యము ఒక ముస్లిం న్యాయమూర్తి సమక్షమున ప్రవేశపెట్టబడెను. న్యాయమూర్తి హజ్రత్ అలీరజిను కొంచెం గౌరవించెను. నన్ను గౌరవించడం అనేది నువ్వు చేసిన మొదటి తప్పు. ప్రస్తుతం నేను మరియు కక్షిదారుడు సమానులమే అని తెలిపారు. (ఖుత్బాతే మహ్మూద్, సంపుటి 16, పుట 516)

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం హజ్రత్ అలీ రజి విశిష్టతలను ఇట్లు ప్రస్తావించిరి: "పదాలలో ప్రాణము పోసే నేర్పరి అయిన సమాజములోని గొప్ప సాహిత్యకారులలో వారొకరు కారా! తమ సాహిత్యము, మంచి వాక్చాతుర్యపు దూకుడుతో, తమ ప్రభావవంతమైన ఆకర్షణతో ప్రేక్షకులను ఒక గంటలో లేదా అంతకంటే తక్కువ సమయములో తమ చుట్టు ప్రోగు చేసుకొనుట వారి సాధ్యమయ్యేది.(సిర్రుల్ ఖిలాఫా, రుహాని ఖజాయిన్, సంపుటి 8, పుట 350, సిర్రుల్ ఖిలాఫా ఉర్దు అనువాదం, పుట 89-90, ప్రచురణ నజారత్ ఇషాఅత్ సదర్ అంజుమన్ అహ్మదియ్య పాకిస్తాన్ రబ్వా)

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లు ఉపదేశించారు:

"నాకు తెలిసినదేమనగా, ఏ వ్యక్తి అయినా హజ్రత్ అబూబకర్ రజి, హజ్రత్ ఉమర్ రజి, హజ్రత్ ఉస్మాన్ రజి, హజ్రత్ అలీ రిజ్వానుల్లాహ్ అలైహి అజ్మయీన్‌ల వంటి నడవడికను నడవనంత వరకు ఏ వ్యక్తి కూడ ముసల్మానుడు, విశ్వాసుడు అనబడదు. వారు ప్రపంచాన్ని ప్రేమించేవారు కాదు. పైగా వారు తమ జీవితాలను అల్లాహ్ మార్గములో అంకితం చేశారు.( లెక్చర్ లుధియాన, రుహాని ఖజాయిన్ సంపుటి 20, పుట 294).

మరల వారిట్లనిరి. "ఖవారిజ్లు హజ్రత్ అలీ రజియల్లాహు తఆలా అన్‌హును దుష్టుడని అనేవారు. నిష్పాపరతకు విరుద్ధమైన అనేక విషయములను వారికి అంటగట్టేవారు. అంతేకాక వారిలో విశ్వాసము కూడ లేదని నిందించేవారు. అనగా వారు విశ్వాసము కోల్పోయారని భావించేవారు. వీరిలో విశ్వాస ఆభరణము లేదని భావించేవారు. కావున ఇచట సహజంగా ఏర్పడే ప్రశ్న ఏమనగా సత్యవంతుని కొరకు నిష్పాపరత, నీతి, నిజాయితి అనివార్యమైనప్పుడు ప్రవక్త, సందేశహరుడు, దైవ మిత్రులైన ఈ గొప్ప వారందరి పరిస్థితులను అల్లాహ్ తఆలా ఎందుకు అనుమాన స్పదంగా వుంచాడు?". వీరికి (ఖవారిజ్‌లకు) ఎందుకు అన్ని విషయములు అవగతం కాలేదు. అల్లాహ్ తఆలా వారి స్థితిగతులను ప్రజల దృష్టిలో ఎందుకు సందేహాస్పదంగా వుంచాడు. "వారి పనులు, వాఖ్యములను ఎందుకు ప్రజలు అర్థము చేసుకోలేక పోయారు. తదుకు వారిని నిష్పాపరత, నీతి, నిజాయితి రహితులని భావించిరి. ఈ మహాత్ములు క్రూరులు, అక్రమ ధనార్జకులు, హంతకులు, నిందితులు, స్వార్థపరులు, నేరస్తులని ఎందుకు ప్రజలు భావించారు. తాము ప్రవక్త అని ప్రకటించని, తాము దైవ సందేశహరులు అని ప్రకటించని, తమను తాము దైవ మిత్రులు, ఇమామ్, ఖలీఫతుల్ ముస్లిమీన్ అని ప్రకటించని వారి వ్యవహారములు, జీవితము గురించి ఎలాంటి ఆరోపణలు చేయబడవు. దీనికి సమాధామేమనగా అల్లాహ్ తఆలా తమ ప్రత్యేక ప్రియులు, ఇష్టమైన వారిని దుష్టులు, దురాలోచన

గల వారి నుండి దూరముంచుటకు అల్లాహ్ తఆలా ఇట్లు చేసెను. ఇదే విధంగా ఇటువంటి దురాలోచనల గల వారి నుండి అల్లాహ్ తఆలా తన ఉనికిని కూడ దాచి పెట్టెను.” (తర్యాఖుల్ ఖులూబ్, రుహాని ఖజాయిన్ సంపుటి 15, పుట 422, అనుబంధం).

అనగా ఇలా మాట్లాడేవారు స్వయంగా దురదుష్టవంతులు. అనుమానము పడేవారు. అల్లాహ్ తఆలా తనను తాను ఇటువంటి దుష్టుల నుండి రహస్యముగా వుంచినట్లే తన ప్రియులను కూడ దుష్టుల నుండి దూరముంచెను. ఆరోపణలు చేయువారు, నిష్ఠాపరులను నిందించేవారు స్వయంగా నిష్ఠాపరత లేనివారు.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లు ఉపదేశించారు: “ హజ్రత్ అలీ రజి సత్యాన్వేషకులకు నమ్మకస్థానం, దానకర్తలకు అసాధారణ ఉదాహరణ, దైవ దాసుల కొరకు దైవ నిదర్శం, వారు తమ కాలపు ప్రజలలో అందరి కన్న ఉత్తములు, వివిధ దేశాలను ప్రకాశింప జేయుటకు దైవతేజస్సు గలవారు. కాని వారి ఖిలాఫత్ కాలం మాత్రం శాంతి, సామరస్యలతో కూడిన కాలం కాదు. అల్లరులు, అలజడులు, పరస్పర దాడులతో కూడిన కాలం అది. ప్రజలు వారి మరియు ఇబ్నే అబీ సుఫ్యాన్‌ల ఖిలాఫత్ కాలంను గూర్చి భిన్నాభిప్రాయాలు వ్యక్తపరుస్తుంటారు. వారి ఇరువురి వలే ఆశ్చర్యకరమైన స్వభావంతో ఎప్పుడు ఏమి జరుగుతుందోనని కళ్ళు ఆర్పకుండా చేసేవారు. కొందరు వారి ఇరువురిని ఆకాశంలో ఉన్నటువంటి పుర్ఖత్ అనే రెండు నక్షత్రాల మాధిరిగా చూసేవారు. వారి ఇరువురికి స్థానంను కల్పించేవారు. కాని వాస్తవమేమనగా సత్యం అలీ ముర్తజాతో ఉండేది. ఎవరైతే వారి కాలంలో వారితోనే యుద్ధం చేశారో వారు ద్రోహులు, తిరుగుబాటు చేసినవారు అనబడుదురు. దయామ యుడైన అల్లాహ్ తఆలా ఇచ్చిన శుభవార్త ప్రకారము వారి ఖిలాఫత్ శాంతికి నిర్వచనము కాలేదు. వ్యతిరేకుల ద్వారా హజ్రత్ అలీ రజి బాధకు గురి చేయబడ్డారు. విభిన్న రకాల పీడనములతో వారి ఖిలాఫత్ అతలాకుతం చేయబడెను. వారిపై అల్లాహ్ తఆలా గొప్ప శుభముండెను. కాని వారి జీవితము మొత్తం బాధలు, దుఃఖములతో గడిచినది. గత ఖలీఫాల మాదిరిగా ధర్మ ప్రచారము, షైతాన్‌ను అంతమొందించుటకు వారు పోరాడలేక పోయారు. వారికి స్వపక్షపు ఆరోపణలతో తీరిక లేకుండా పోయెను. ప్రతి సంకల్పము, కోరికను వారు తీర్చుకోలేకపోయారు. వారు వారి సహాయము కొరకు గుమికూడక వరుసగా వారిని హింసకు గురి చేయుటకు ప్రోగైరి. వారిని బాధ పెట్టుటలో వెనుకడుగు వేయలేదు. ప్రతి దారిలో కూర్చొని వారిని అడ్డగించిరి. వారు చాలా సహనశీలురు, సత్యవంతులలో పరిగణింపబడిరి. కాని ఉత్తారాధికాధిత్వ (ఖిలాఫత్) శుభవార్తనందించు సూక్తికి దర్పనమని మనము వారి ఖిలాఫత్ గురించి చెప్పలేము. ఎందుకనగా వారి ఖిలాఫత్ అశాంతి, తిరుగుబాటు, నష్టముతో కూడినదై యుండెను.

(సిర్రుల్ ఖిలాఫా, రుహాని ఖజాయిన్ సంపుటి 8, పుట 352-353, సిర్రుల్ ఖిలాఫా ఉర్దు అనువాదం, పుట 95-96, ప్రచురణ నజారత్ ఇషాఅత్ సదర్ అంజుమన్ అహ్మదియ్య పాకిస్తాన్ రబ్వా)

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి. హజ్రత్ సిద్దీఖ్ అక్బర్ రజియల్లాహు తఆలా అన్‌హు, హజ్రత్ ఉమర్ ఫారూఖ్ రజియల్లాహు తఆలా అన్‌హు, హజ్రత్ సున్నూరైన్ రజియల్లాహు తఆలా అన్‌హు, హజ్రత్ అలీ ముర్తజా రజియల్లాహు తఆలా అన్‌హు అందరు నిజంగానే ధర్మమూరులని తప్పక విశ్వసించుట అనివార్యము. (మక్తుబాతే అహ్మద్, సంపుటి 2, పుట 151, లేఖ సంఖ్య 2, లేఖ హజ్రత్ ఖాన్ సాహెబ్ ముహమ్మద్ అలీ ఖాన్‌గారు ప్రచురణ రబ్వా).

హజ్రత్ అలీ రజియల్లాహు తఆలా అన్‌హు స్థాయి అంతస్థుల గురించి మరల హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి: వారు అనగా హజ్రత్ అలీ రజియల్లాహు తఆలా అన్‌హు నిష్ఠాపరులు, పవిత్రాత్ములు, దయామయుడైన అల్లాహ్ తఆలా ఆస్థానములో అత్యంత ప్రియులైన వారిలో ఒకరు. సమాజములో ఉత్తములు, తమ కాలములో నాయకులుగా వుండిరి. వారు విజయుడైన అల్లాహ్ పులి. కరుణామయడైన అల్లాహ్ యవ్వన, దాత, పవిత్ర హృదయము కలిగిన వారు. తమకు పోటీగా ఒక సైన్యము వచ్చినను రణరంగములో తమ స్థానమును వీడని అరుదైన వీరులు వీరు. వారు తమ జీవితమంతా ఇబ్బందులతో గడిపిరి. మానవుని పవిత్రతలో ఉన్నత శిఖరానికి చేరుకొనిరి. ధనము, ఆస్తి పంచుటలో, ప్రజల బాధలు, దుఃఖములను దూరము చేయుటలో, అనాథలు, నిరాశ్రయులను ఆదరించుటలో వారు ముందు వరుసలో వుండేవారు. వారు యుద్ధములలో వివిధ రకాల వీర ప్రదర్శనలు ప్రదర్శించారు. బాణము, ఖడ్గముతో చేయబడిన యుద్ధములలో వారు ఆశ్చర్యకరమైన అద్భుతాలు ప్రదర్శించారు. దీనికి తోడు వారు మంచి తియ్యని, సాహిత్యముతో కూడిన వాక్చాతుర్యం కలిగి వుండిరి. వారి ప్రసంగము ప్రజల హృదయములలో నాటుకపోయేది. వారి మాటలతో ప్రజల అనుమానాలు తొలగిపోయేవి. నిదర్శన కాంతితో అతని ముఖము ప్రకాశించేది. వారు విభిన్న రకాల ఉపన్యాసాలలో దిట్ట. ఈ విషయములో వారితో పోటీ పడ్డ వ్యక్తి పరాజితుని వలె క్షమాపణ కోరవలసి వచ్చేది. వారు ప్రతి విశిష్టతలో, సాహిత్య పద్ధతులలో పరిపూర్ణులు. వారి సంపూర్ణతను నిరాకరించిన వ్యక్తి దుష్టమైన మార్గమును ఎన్నుకొనెను. వారు నిరాశ్రయులు, బాధితులను చేరదీయమని సూచించేవారు, సంపాదన లేనివారికి, దుర్భర స్థితిలో ఉన్నవారికి అన్నం తినిపించమని ప్రోత్సహించేవారు. వారు అల్లాహ్ ప్రీతిపాత్రులకు అర్హులైన వారిలో ఒకరు. వారు దైవజనులే కాకుండా దైవ గ్రంథపు విజ్ఞానాన్ని రంగరించుకొని సేవించిన వారి పూర్వీకులలో ఒకరు. పవిత్ర ఖుర్ఆన్ పరిజ్ఞానం కూడ వారికి బాగుగా తెలుసు. ఆ పరిజ్ఞానంలో ప్రగతి సాధించిన వారు. వారికి పవిత్ర ఖుర్ఆన్ బోధనలు, అవగాహనలలో ఒక మహత్యపు జ్ఞానాన్ని అందించబడింది. నేను వారిని మెలుకవ స్థితిలోనే చూశాను. అనగా మెలుకవ స్థితిలోనే హజ్రత్ అలీరజిను కలిసారు. దైవ స్వప్నంలో గాని కలలో గాని కాదు. మరల ఆస్థితిలోనే వారు అనగా హజ్రత్ అలీ రజి గారు గోప్యతల ఆంతర్యమును ఎరిగిన ఆ దైవ గ్రంథపు విశ్లేషణను వారు నాకు నేర్పించారు. ఆపై ఇది నా విశ్లేషణ. దీనిని ఇక నీకు అప్పగిస్తున్నాను. దీనిని నీకు అప్పగిస్తున్నందుకు మీకు శుభాకాంక్షాలు అని అన్నారు. ” హజ్రత్ అలీ రజి ఆ విశ్లేషణను హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంకు అందిస్తూ, మీకు శుభాకాంక్షాలు అని అన్నారు. “అప్పుడు నేను నా చేతిని ముందుకు చాపాను.” హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తెల్పుచున్నారు: అప్పుడు నేను నా చేతిని ముందుకు చాపాను, ఆ విశ్లేషణను తీసుకున్నాను. ఆపై నేను సర్వ శక్తి సామార్థ్యములను అనుగ్రహించు నట్టి ఆ దైవానికి కృతజ్ఞతలు తెలిపాను. నేను వారిని అనగా హజ్రత్ అలీ రజిను మానవత్వానికి అనుగుణముగా, మానవ జాతిలో పటిష్టముగా, సమభావన, సమన్యాయపు స్వభావం గలవారిగా , తేజస్సు గల వారిగా గుర్తించాను. వారు నాతో ఎంతో ప్రేమాగా, ఆప్యాయతతో కలిసారని నేను ప్రమాణ పూర్వకముగా తెల్పుచున్నాను. వారికి నా గురించి, నా సిద్ధాంతము గురించి తెలుసు అనే విషయం నా మనస్సులో వేయబడింది. నేను నా సిద్ధాంతంలో, నా వ్యవహారంలో షియా వర్గీయులను విభేదిస్తున్నాను అనే విషయం కూడ వారికి తెలుసు. కాని వారు ఎలాంటి అయిష్టతను గాని, అసహనాన్ని గాని వ్యక్త పర్చలేదు. పైగా నా నుండి దూరంగా వెళ్ళిపోలేదు. వారు నన్ను కలిసారు. స్వచ్ఛమైన ప్రేమను పంచువారి వలే నన్ను అభిమానించారు. వారు స్వచ్ఛమైన, తేటతెల్లనైన మనస్సును కల్గిన వారి వలే నాపై అభిమానంను కురిపించారు. వారితో పాటు కేవలం హుస్సైన్ ఒక్కరే గాకుండా, హసన్ మరియు హుస్సైన్‌లతో పాటు సయ్యదుర్రుసుల్ ఖాతమన్నబియ్యీన్ కూడ ఉన్నారు. వారితో పాటు ఎంతో పవిత్రమైన, సుందరమైన, స్వచ్ఛమైన, విలువలు గల, శుభప్రదమైన, పావనమైన, గౌరవప్రదమైన, మర్యాదించబడు, అంతర్గత, బహర్గత తేజోమయ ప్రతీక, యవ్వనప్రాయ మహిళా మూర్తి కూడ ఉన్నారు. వారు ఎంతో బాధతో ఉన్నారు. కాని వారు ఆ బాధను బహిర్గతం చేయకుండా దాచిపెట్టారు. వారే హజ్రత్ ఫాతిమాతు జుహరహ్ అని నాకు తెలుపబడింది. వారు నా వద్దకు ఆప్యాయతతో వచ్చారు. వారు కూర్చొని ఉన్నారు. నేను పసివాడిలా పడుకొని ఉన్నాను. వారు నా తలను తమ ఒడిలో పెట్టుకొని తల్లివలే ప్రేమను పంచారు. నా బాధల వలన వారు బాధపడడం లేదు. దు:ఖిచడం లేదు. పిల్లలు బాధపడుతున్న సమయంలో తల్లి దండ్రులు ప్రేమాభిమానాలను, ఆప్యాయతలను కురిపించినట్లుగా నాపై కురిపించారు.” (ఈ కథనముపై చెడు భావాలు కల్గిన మౌల్వీలు హజ్రత్ ఫాతిమా రజి తమ ఒడిలో (తొడపై) నా తలను పెట్టుకున్నారని వారు తమ రచనలలో వ్రాసారు అని ఆరోపణలు చేస్తూంటారు. వాస్తవానికి ఇది ఒక తల్లి తన బిడ్డ పట్ల చూపించునట్టి ప్రేమ మాత్రమే. కాని ఆ చెడు భావాలు కల్గిన వారు మరియు వారిని అనుసరించు సాధారణ ముస్లింలు మాత్రం ఈ కథనమును హజ్రత్ ఫాతిమాతు జ్జుహ్‌రహ్ గారిని నవూజూ బిల్లాహ్ కించపర్చినట్లుగా భావిస్తుంటారు. వాస్తవానికి వారు ఎంతో గౌరవానిస్తూ వ్రాసారు. ఈ విషయం తరువాత పుటలలో గలదు. వారు నా పట్ల ఒక తల్లిగా వ్యవహరించారని వ్రాసారు. మొత్తానికి మరల వారు అనగా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలలైహిస్సలాం ఇలా వ్రాసారు.) “మరల నాకు ఇలా తెలుపడం జరిగింది. ధార్మిక పరంగా నేను వారికి అనగా హజ్రత్ ఫాతిమాతు జ్జుహ్‌రహ్ గారి దృష్టిలో ఒక కుమారుడి స్థానంను కల్గిన వాడిని. అంతేగాకా వారు నా విషయంలో ఎందుకు బాధపడుతున్నారనగా నేను వారి కుమారుడిని అయినందున నేను నా జాతి వారితో, నా దేశ ప్రజలతో అన్యమతస్తులతో బాధలు ఎదుర్కొవలసి వస్తుందని, నా కుమారుడు ఈ బాధలను భరించాలి అని వారు గ్రహించినట్లు నా మనస్సులో వేయబడింది. ఆ తరువాత హసన్, హుస్సైన్ ఇరువురు నా వద్దకు వచ్చారు. తమ సోదరుడి వలే నన్ను ఆప్యాయతతో పలకిరించారు. సానుభూతితో నన్ను ఆలింగనం చేసుకున్నారు. ఈ దృశ్యాలను మహత్వమైన స్వప్న రూపంలో నా బహిర్గత కన్నులతో చూశాను. ఇది చూసి కూడ చాలా సంవత్సరాలు గడిచాయి. అలా నాకు హజ్రత్ అలీ రజి మరియు హజ్రత్ హుస్సైన్ రజిలతో ఒక తీయనైన అనుబంధము గలదు. ఈ అనుబంధమును గూర్చి తూర్పుపడమరలకు ఆధిపతి అయినా అల్లాహ్ తాలా తప్ప మరెవరికి కూడ తెలియదు. నేను హజ్రత్ అలీ రజిను మరియు వారి ఇరువురు కుమారులను అమితముగా గౌరవిస్తుంటాను. వారిని ద్వేషించే వారిని నేను కూడ ద్వేషిస్తాను. అంతేగాని నేను బాహ్యాశక్తి సామార్ధ్యాలను ప్రదర్శించు వాడిని కాదు. అల్లాహ్ తాలా నాకు తెల్పిన విషయాలను వదిలి వేయడం నాకు సాధ్యం కాదు. అంతకు మించి నేను హద్దులు మీరిన వాడిని ఏ మాత్రం కాదు. ఒకవేళ మీరు నన్ను స్వీకరించనిచో నా ఆచరణలు నాతో, మీ ఆచరణలు మీతో ఉంటాయి. అల్లాహ్ తాలా మామధ్యలో మరియు మీ మధ్యలో తప్పకుండా

తీర్మాణం చేయును. అతడు తీర్మాణం చేయువారిలో అందరి కన్న ఉత్తమ తీర్మాణం చేయువాడు. ” (సిర్రుల్ ఖిలాఫా, రుహాని ఖజాయిన్ సంపుటి 8, పుట 358-359, సిర్రుల్ ఖిలాఫా ఉర్దు అనువాదం పుట 108-112, ప్రచురణ నజారత్ ఇషాఅత్ సదర్ అంజుమన్ అహ్మదియ్యా పాకిస్తాన్ రబ్వా).

ఇక్కడితో హజ్రత్ అలీ రజియల్లాహ్ తాలా అన్‌హు ప్రస్తావన ముగిసిపోతుంది. ఇన్షా అల్లాహ్ ఇక ముందు మరొకరి ప్రస్తావన కొనసాగును.

ఇప్పుడు నేనొక ప్రకటన కూడ చేయదలచితిని. నమాజుల తర్వాత నేను ఒక క్రొత్త టీ.వి.చానల్‌ను ప్రరంభిస్తాను. ఇది ఎమ్.టి.ఏ. ఘానా పేరున 24 గంటలు ప్రసారమగును. 2017వ సంవత్సరంలో వహాబ్ ఆదమ్ స్టూడియో మొదలయ్యెను. అమీర్, మిష్నరి ఇంచార్జి అయిన అబ్దుల్ వహాబ్ ఆదమ్ గారి పేరున దీని పేరు పెట్టబడెను. సారాంశమేమనగా ఎమ్.టి.ఏ.అఫ్రీకా ప్రస్తుత చానళ్ళ ప్రసారాల సుమారు 60 శాతం ఈ స్టూడియోలోనే సిద్ధమైతాయి. స్టూడియోలో 17 మంది ఫుల్ టైమ్ ఉద్యోగులు వుండగా 60 కంటే ఎక్కువ మంది శిక్షణ పొందిన ఉచిత సేవకులు వివిధ విభాగాలలో పని చేస్తున్నారు. అత్యంత ఆధునిక స్టూడియోలలో ఒకటిగా వహాబ్ ఆదమ్ స్టూడియో పేరు పొందినది. ఇందులో అనేక ఉత్తమోత్తమ వసతులు అందుబాటులో వున్నాయి. వివిధ మీడియా సంస్థలు, బ్రాడ్‌కాస్టర్ శిక్షణ పొందు ఉద్దేశములతో, అనుభవము పొందుటకు తమ సిబ్బందిని ఈ స్టూడియోకు పంపుతాయి. స్టూడియో అనేక ప్రత్యక్ష ప్రసార కార్యక్రమాలను ప్రసారము చేసినది. వీటిలో అఫ్రీకా వ్యాప్తంగా పవిత్ర ఖుర్‌ఆన్ పఠన పోటీ, రమజానుల్ ముబారక్ ప్రసారాలు వున్నవి. ఎమ్.టి.ఏ.ఘూనా పేరున ఇప్పుడు ఒక క్రొత్త చానల్ ప్రారంభ మగుతుంది. ఇది ఘూనాలో డిజిటల్ ఫ్లాట్ ఫామ్ మీద 24 గంటలు ప్రసారాలు చేయు జాతీయ చానల్ అగును. ఎమ్.టి.ఏ.ఘూనా సాటిలైట్ డిష్ అవసరము లేకుండానే ఒక సాధారణ ఏరియల్ ద్వారా తిలకించబడును. దీని అర్ధమేమనగా ఘూనా ప్రజలు చాలా సులభంగా సాధారణ అంటీనా ద్వారా ఈ చానల్‌ను సందర్శించ వచ్చును. ఘూనాలోని పెద్ద పెద్ద చానళ్ళు వున్న చోటనే ఈ చానల్ కూడ అందుబాటులో వుండును. ఈ విధంగా దేశములోని నలుమూలలో లక్షలాది గృహముల వరకు ఇది చేరును. మొత్తం ప్రాంతములు అనగా దక్షణము నుండి ఉత్తరము వరకు ఇది ప్రసారమగును. ఇన్‌షాఅల్లాహ్. అక్కడ వహాబ్ ఆదమ్ స్టూడియోలో ఘూనాలోని విభిన్న భాషలలో కార్యక్రమాలు సిద్ధమగును. వీటిలో ఆంగ్లము, చూయిగా హౌసాతో పాటు ఇతర భాషలు గలవు. చానళ్ ట్రాన్స్‌మిషన్, షెడ్యూలింగ్ పనులు అక్కడి లజ్న (స్త్రీలు) ఇంకా ఇతర బృందములు ఉచితంగా చేయును. ప్రవర్తన, విద్యా, శిక్షణ కార్యక్రమాలు సిద్ధము చేయబడును. తద్వారా ఈ చానల్ ద్వారా ఇస్లాం నిజమైన, అందమైన బోధనలు ప్రజలకు అందించబడును. ఇన్‌షాఅల్లాహ్. ఈ చానల్ ద్వారా ఎమ్.టి.ఏ.ఘూనా దేశములో డిజిటల్ ఫ్లాట్ ఫార్మ్ మీద ఇస్లామీయ బోధనల కొరకు పూర్తిగా అంకితమగుతున్న ఏకైక చానల్ అగును. ఇన్‌షాఅల్లాహ్. మన వ్యతిరేకులు ఒక చోట మార్గములను మూసివేయుటకు ప్రయత్నిస్తారు. కాని అల్లాహ్ తఆలా మరో చోట మరి కొన్ని మార్గములను తెరుస్తాడు. జమాఅత్‌పైన అల్లాహ్ తఆలా శుభములు ఇవి. మూసివేయబడిన మార్గములు కూడ తమ నిర్ణీత సమయములో తెరుచుకొనును. ఇన్‌షాఅల్లాహ్. కాని అల్లాహ్ తఆలా వెంట వెంటనే ఆనందములు కూడ అందిస్తాడు. ఈ చానల్ ఈ దేశమంతటా తిలకించబడును, బహుశా ప్రక్కనున్న కొన్ని ప్రాంతములలో కూడ చూడ వచ్చును. నేను చెప్పినట్లు జుమా తర్వాత, నమాజుల తర్వాత దీనిని నేను ప్రారంభిస్తాను. ఇన్‌షాఅల్లాహ్.

నేడు నేను సూచించదలచిన రెండవ విషయము ఏమనగా పాకిస్తాన్, అల్ జజాయిర్‌లోని ఖైదీల కొరకు కూడ ప్రత్యేకంగా దుఆ చేయండి. అల్లాహ్ తఆలా వారి విడుదలకు తగిన ఏర్పాట్లు చేయుగాక! పాకిస్తాన్‌లోని ఇతర సాధారణ పరిస్థితుల కొరకు కూడ దుఆ చేయండి. అక్కడ శాంతియుతంగా జీవితము గడుపుటకు అహ్మదీయులను అల్లాహ్ తఆలా కరుణించుగాక! అహ్మదియ్యా సంస్థ వ్యతిరేకులకు అల్లాహ్ తఆలా తెలివి, తేటలను అందించుగాక! లేనిచో వారితో అల్లాహ్ తఆలా ఎలా వ్యవహరించదలచెనో అలా త్వరగా వ్యవహరించుగాక!. వారి నుండి మనకు త్వరగా విముక్తి కల్పించుగాక! అహ్మదీయులమైన మనము ప్రత్యేకంగా పాకిస్తాన్‌లోని అహ్మదీయులు నేడు నవాఫిల్, దుఆలు, దానముల వైపు ప్రత్యేకంగా దృష్టి సారించండి. అల్లాహ్ తఆలా వారికి తన రక్షణ, శాంతిని ప్రసాదించుగాక!

--- ఖుత్బా సానియా ---

| పవిత్ర ఖుర్‌ఆన్ బోధనలు | ఓ జనులారా! మీ ప్రభువు నుండి మీ వద్దకు సత్యముతో ప్రవక్త వచ్చియున్నాడు. కనుక విశ్వసింపుడు. ఇది మీకు మంచిది. అయినను మీరు నిరాకరించినచో భూమ్యాకాశముల యందున్న దంతయు నిశ్చయముగా అల్లాహ్‌దే. (నిసా: 171). |
|---|---|

దుఆ ఆశించువారు: *Muhammad Nazeer Ahmad sb, Ameer Zila warangal, (Telangana)*

అహ్మదియ్యా జమాఅత్ ఆవశ్యకత :

పవిత్ర ఖుర్‌ఆన్ ఆదేశాల అంతర్గత సారంశమును, బహిర్గతరూపాలను అర్ధంచేసుకోనంత వరకు హజ్రత్ ముహ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంను ఆధ్యాత్మిక సింహాసనంపై మరల కూర్చొబెట్టు కార్యమును పూర్తి చేయుటలో ప్రగతి సాధించలేరని ముస్లింలకు ప్రపథమముగా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తెలిపిరి. దీని కొరకు వారు ఒక సంఘమును స్థాపించిరి. ధర్మమునకు ప్రాపంచిక విషయముల కంటె ఎక్కువ ప్రాధాన్యతనిచ్చుదుమను షరతును బైఅతు ప్రతిజ్ఞయందు పొందుపరచెను . చీడపురుగుల వలే ముస్లింలను నాశనము చేయు విషయము కూడ ఇదే. ప్రపంచము వారి చేతికి అందనప్పటికి వారు దాని వైపే పరుగిడుచుండిరి. ఇస్లాం ప్రగతి వారి దృష్టిలో రాజరిక ప్రాప్తి, ముస్లిములనబడు వారి విధ్యా, వ్యాపార అబివృద్ది మాత్రమే. నామమాత్రపు ముస్లింలవలె గాక ఆచరణయోగ్యమైన ముస్లింలుగా తిర్చిదిద్దుటకు ప్రపంచమునకు హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంవచ్చి యుండిరి.దాని నిర్వచనము పవిత్ర ఖురాన్ యందు ఇట్లు గలదు. **“మన్ అస్లమ వజ్‌హహు లిల్లాహి”** తమ సర్వస్వమును అల్లాహ్‌కు సమర్పించుకొనుము. తమ ప్రాపంచిక అవసరాలను ధార్మిక అవసరాలకు అనుగుణముగా మార్చుకొనుట. ఇది సాధారణ విషయం కాదు. ఇతర ధర్మములకు, ఇస్లాం ధర్మమునకు గల తేడా ఇదియే. మీరు విధ్యను అభ్యసించకుము, వ్యాపారము చేయకుము, పరిశ్రమలను స్థాపించకుము, తమ ప్రభుత్వములను రక్షించుకొనుటకు ప్రయత్నించకుము అని ఇస్లాం ఆదేశించడం లేదు. అది కేవలం మానవుని దృష్టికోణమును, అలోచన సరళిని మాత్రమే మార్చును. సర్వ కార్య పరిష్కార మార్గాలు రెండు. ఒకటి పొట్టుతో లోపలనున్న పప్పును పొందుట. రెండవది పప్పును పొందుట. పొట్టుతో పప్పును పొందుగోరు వాని జయము తప్పనిసరి కాదు. కాని పప్పు పొందు వానికి పొట్టు కూడ లభించును. రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం, వారి అనుచరుల కృషి ధర్మము కొరకు మాత్రమే ఉండేది, అంతమాత్రమునే వారు ప్రాపంచిక సుఖములు పొందక పోవడం అనేది సత్యదూరము, ధర్మము లభించు వారి వెనుక ప్రపంచము బానిసగా వచ్చును. కాని ప్రపంచముతో ధర్మము పొందడమనేది దుర్లభము. అలా ఏనాడు అది లభించదు. అలాగైతే ఒకప్పుడు మిగిలిన ధర్మముకూడ చేయిజారును. కావున ప్రవక్తల పద్ధతిని అవలంబించి అల్లాహ్ ఆదేశాలననుసరించి ధర్మమును పొందుమని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఆదేశించిరి. వీరు వచ్చినప్పుడు ముస్లిములలో రెండు విధములైన ఉధ్యమములుండేవి, ఒకటి ముస్లిములు బలహీనులైరి కనుక వారు ప్రాపంచిక బలమును పొందుటకు ప్రయత్నించవలెను. వీరి రెండవ ఉధ్యమము ధర్మమును శ్రద్దతో అమలు చేసినచో అల్లాహ్ ప్రపంచమును తప్పక ప్రసాదించును.

ప్రార్ధనా, ఉపవాస వ్రతాల శ్రద్ద చూపించి, మంచి వారిని పరదాలో నుంచు స్త్రీలవలే చేయు సూఫీల ఉధ్యమము వలే ఇది యున్నదని కొందరు తప్పుగా భావించిరి. వీరు ఈ విధముగా చేసినచో నిశ్చయముగా పప్పు పేరిట పొట్టును పొందు బోధచేయువారు. కాని వీరిట్లు చేయలేదు. మానవుని మేదస్సును పెంపొందించి, జ్ఞానాన్ని ప్రకాశింపజేసే, తెలివిని చురుకుగా చేయుటకు అల్లాహ్ ధర్మమును ప్రసాధించునని వారు బోధించిరి. నిజాయితిగా ధర్మమును పాటించు వానిలో ధర్మము, నైతిక విలువలను, కార్యములను ఆశించు శక్తిని, త్యాగము, దానములు చేయు స్వభావమును పుట్టించునని వీరు బోధించిరి. మీరు ప్రార్ధనలు సలుపుము, ఉపవాస వ్రతమునాచరించుము, హజ్ చేయుము, జకాత్ చెల్లించుము, కాని ఆ ప్రార్ధనలు, ఆ ఉపవాసాలు, ఆ హజ్, పవిత్ర ఖురాన్ చూపినట్లుండవలెను. పవిత్ర ఖురాన్ మిమ్ములను గుంజిల్లు తీయమని కోరడం లేదు, మీరు ఉపవాసము ఉండుమని గాని, నిరార్ధకముగా తమ దేశమును విడుచుటకు గాని, తమ సంపత్తిని వ్యర్ధపరుచుకొనుమని గాని కోరడంలేదు. ప్రార్ధనను గూర్చి పవిత్ర ఖురాన్ ఇట్లు చెప్పెను, **“ఇన్న స్సలాత తన్‌హా అనిల్ ఫహషాయి వల్ మున్కరి”** ప్రార్ధన మీనుండి దౌష్ట్యమును, నిరాకరణను దూరము చేయును. పవిత్ర ఖురాన్ తెల్పిన ఫలితము మీప్రార్ధన నుండి రానిచో మీ ప్రార్ధన ప్రార్ధన కాదు, ఉపవాస వ్రతమును గూర్చి పవిత్ర ఖురాన్ ఇట్లు నుడివెను **“ల అల్లకుమ్ తత్తకూన్”** మీపై ఉపవాస వ్రతము నిర్ణయించబడినది. మీరు ఉపవాస వ్రతము ఆచరించినప్పుడు పై ఫలితము రానిచో మీరు ఉపవాస వ్రతమును (16వ పేజిలో చదువుము)

| పవిత్ర ఖుర్‌ఆన్ బోధనలు | ముందు విశ్వసించి, తరువాత విశ్వాసరహితులై, తిరిగి విశ్వసించి, మరల విశ్వాస రహితులై, విశ్వాసరాహిత్యమును పెంపొం దించుకొను వారిని నిశ్చయముగా అల్లాహ్ ఎన్నడును క్షమించడు. వారికి సరియైన మార్గమును చూపడు. (నిసా: 138) |
|---|---|

దుఆ ఆశించువారు: *Darga sb, jamat AhmadiyyaVizag (A.P)*

# జుమా ప్రసంగము

హ్రజత్ ఉస్మాన్ రజి విషయంలో ముందుగా గుర్తుంచుకోవలసిన విషయ మేమనగా వీరు బదర్ యుద్ధంలో పాల్గొనలేక పోయినను, మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం బదర్ యుద్ధ సంపదలో భాగస్వాములను చేసినందున వారు కూడ బదర్ అనుచరులేనని నిర్ణయించిన 8 మంది అదృష్టవంతులైన అనుచరులలో వీరొకరు.

హ్రజత్ రుఖియారజితో వారి వివాహంను గూర్చిన కథనాలు ఈ విధముగా గలవు: ఆ౦ హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవక్తుత్వ ప్రకటన చేయకముందే అబూలహబ్ కుమారుడైన ఉత్బాతో హ్రజత్ రుఖియా రజి మరియు ఉత్బా సోదరుడైన ఉతైబాతో హ్రజత్ రుఖియా రజి సోదరి హ్రజత్ ఉమ్మే కుల్సూమ్ రజిల వివాహము నిశ్చయించడం జరిగింది. కాని లహబ్ అధ్యాయం అవతరించిన తరువాత అబూ లహబ్ తన కుమారులతో ఒకవేళ మీరు ఇరువురు ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం కుమార్తెలతో మీ వివాహ బంధాన్ని తెంచుకోకపోయినచో మీకు నాకు ఎలాంటి సంబంధం లేదని హెచ్చరించాడు. అందుకు వారి కుమారులు ఇరువురు అప్పగింతలు కాక ముందే ఈ ఇద్దరు సోదరీమణులకు విడాకులిచ్చారు.ఆ తరువాత హ్రజత్ ఉస్మాన్ రజి మక్కాలోనే హ్రజత్ రుఖియారజిను వివాహం చేసుకున్నారు.

ఈ రెండు దేశాల మధ్యలో ఎర్ర సముద్రం తప్ప మరే దేశం అడ్డులేదు. ఆ కాలంలో ఎబిసీనియా దేశంలో ఒక బలమైన క్రైస్తవ ప్రభుత్వం కొనసాగుచున్నది. ఆ దేశ రాజును నజాషి అనే బిరుదుతో పిలుచుకునేవారు. నేటికి కూడ ఆ దేశ ప్రధానిని నజాషి అనే బిరుదుతోనే పిలుస్తుంటారు. మిర్జా బషీర్ అహ్మద్ రజి మరల ఈ విధముగా వ్రాసారు: ఎబిసీనియా మరియు అరబ్ దేశస్తుల మధ్య వ్యాపార సంబంధాలు కొనసాగుచుండేవి. ఆ కాలంలో ఎబిసీనియా రాజధానిగా ఎక్సోమ్ నగరం ఉండేది. ఆ నగరం నేటి రాజధాని అద్వా నగరానికి సమీపంలో ఉండేది. నేటికి ఆ నగరం ఒక పవిత్రమైన నగరంగానే పరిగణించబడుచున్నది. ఆ కాలంలో ఎక్సోమ్ అనే నగరం ఒక శక్తివంతమైన దేశానికి రాజధానిగా కొనసాగేది. ఆ కాలపు నజాషి వాస్తవ పేరు అస్హమ. వారు ఒక న్యాయబద్ధుడైన, ముందు చూపు గల, దిట్టమైన చక్రవర్తి.

హిలాల్ హ్రజత్ అనస్ బిన్ మాలిక్ రజియల్లాహ్ తాలా అన్హుతో ఇలా ఉల్లేఖించారు: వారు ఇలా తెలిపారు: మేము రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం కుమార్తె జనాజ నమాజ్‌లో పాల్గొన్నాము. మరల వారు ఇలా తెలిపారు: రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సమాధి వద్ద కూర్చొని ఉండగా వారి కన్నులు కన్నీరు కార్చుతున్న ఆ దృశ్యాన్ని నేను చూశాను.

హ్రజత్ ఖలీఫతుల్ మసీహుర్రాబేహ్ రహ్మాహుల్లాహ్ తాలా గారు మౌలానా గారి సేవలను ప్రశంసిస్తూ ఒక జుమా ప్రసంగంలో ఈ విధముగా తెలిపారు: కొన్ని ప్రాంతాలలో కేవలం ఒకే ఒక వ్యక్తి, పూర్తి బాధ్యలను ఒంటరిగా, వెను వెంటనే నిర్వహిస్తున్నారు. అనువాదం చేస్తూ అనగా జుమా ప్రసంగాలను అనువాదిస్తూ వెంటనే అధిక సంఖ్యలో ప్రచురిస్తూ సభ్యులకు అందజేయడం జరుగుతుంది. ఇలాంటి ప్రాంతపు అహ్మదీయుల ప్రామాణికం దేవుని కృప వలన చాలా ప్రగతి పథంలో కొనసాగుచున్నది.

మౌలానా ఉమర్ గారు 1954 సం॥లో ఖాదియాన్‌కు వచ్చారు. దేశ విభజన తరువాత అప్పటి వరకు మరల మదర్స అహ్మదియ్యను పున: ప్రారంభించారు. కావున 1955 లో వారు మదర్స అహ్మదియ్యాలో ప్రవేశం పొందారు, 1961లో వారు పంజాబ్ యునివర్సిటి నుండి మౌల్వీ ఫాజిల్ పరీక్ష ఉత్తీర్ణులైన తరువాత ఒక సంవత్సరం పాటు మదర్స అహ్మదియ్యలోనే ఉపాధ్యాయులుగా కొనసాగారు.

ప్రస్తావించబడు జనాజ గౌ॥ మన్సూర్ అహ్మద్ తాసీర్ గారిది. వీరు మౌల్వీ ముహమ్మద్ నయీమ్ అహ్మద్ మురబ్బీ గారి కుమారులు. వీరు నజారత్ అమూరే ఆమా రబ్వాలో ఎహ్‌తిసాబ్ శాఖలో సేవకులుగా పని చేసేవారు. ఇక్కడ వారి కుమారుడి వద్దకు వచ్చారు. డిసంబర్ 30వ తేదిన 70 సం॥ల వయస్సులో మృతి చెందారు. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్.

అల్లాహ్ తాలా ఈ మృతులందరి స్థాయిని పెంచుగాకా!, తమ ప్రియమైన వారి సన్నిధిలో చోటును ప్రసాదించుగాకా!. నేను ముందుగా తెల్పినట్లుగా నమాజ్‌ల తరువాత వీరందరి పరోక్ష జనాజ నమాజ్‌ను చదువిస్తాను.

**సయ్యద్నా అమీరుల్ మోమినీన్ హ్రజత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ 22 జనవరి 2021, (22 సులహ్ 1400 హి.ష) తేదిన మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్‌లో ప్రసంగించిన జుమా ఖుత్బా.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللهُ وَحْدَهُ لَا شَرِيكَ لَهُ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُولُهُ

أَمَّا بَعْدُ فَأَعُوذُ بِاللهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيمِ - بِسْمِ اللهِ الرَّحْمٰنِ الرَّحِيمِ

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعَالَمِيْنَ ۔ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ ۔ مٰلِكِ يَوْمِ الدِّيْنِ ۔

اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِيْنُ ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ ۔

صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ ۔

నేడు హ్రజత్ ఉస్మాన్ రజియల్లాహు తాలా అన్హు ప్రస్తావన ప్రారంభించడం జరుగుతుంది. ఈ పరంపర కొన్ని వారముల వరకు కొనసాగును.

హ్రజత్ ఉస్మాన్ రజి విషయంలో ముందుగా గుర్తుంచుకోవలసిన విషయ మేమనగా వీరు బదర్ యుద్ధంలో పాల్గొనలేక పోయినను, మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం బదర్ యుద్ధ సంపదలో భాగస్వాములను చేసినందున వారు కూడ బదర్ అనుచరులేనని నిర్ణయించిన 8 మంది అదృష్టవంతులైన అనుచరులలో వీరొకరు.

వారి పూర్తి పేరు ఉస్మాన్ బిన్ అఫ్ఫాన్ బిన్ అబుల్ ఆస్ బిన్ ఉమయ్య బిన్ అబ్దుశ్శంష్ బిన్ అబ్దుల్ మన్నాఫ్ బిన్ ఖుసయ్యి బిన్ కలాబ్. ఆ విధముగా వారి వంశ వృక్షపు 5వ తరానికి చెందిన అబ్దుల్ మన్నాఫ్ వద్ద రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను కలుస్తుంటారు. హ్రజత్ ఉస్మాన్ రజితల్లి గారి పేరు అర్వాహ్ బిన్తె ఖురైజా కాగా, వారి అమ్మమ్మ అయినా ఉమ్మే హకీమ్ బైజా బిన్తె అబ్దుల్ ముత్తలిబ్ గారు. వీరు ఆ౦ హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం తండ్రిగారైన అబ్దుల్లాహ్ గారి సొంత చెల్లెలు. మరొక కథనము ప్రకారం రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తండ్రి అబ్దుల్లాహ్ గారు మరియు హ్రజత్ ఉస్మాన్ రజి గారి అమ్మమ్మ ఉమ్మే హకీమ్ బైజా బిన్తె అబ్దుల్ ముత్తలిబ్‌లు కవల పిల్లలని గలదు. హ్రజత్ ఉస్మాన్ రజిగారి తల్లి అర్వాహ్ బిన్తె ఖురైజా హుదేబియా సంధి తరువాత ఇస్లాంను స్వీకరించారు. ఆ తరువాత వారు మక్కా నుండి ప్రస్థానంచేసి మదీనాకు చేరుకున్నారు. ఆపై తమ కుమారుడైన హ్రజత్ ఉస్మాన్ రజి ఖిలాఫత్ కాలంలోనే మృతి చెందే వరకు మదీనాలోనే ఉన్నారు. హ్రజత్ ఉస్మాన్ రజి గారి తండ్రి మూర్ఖత్వపు కాలంలోనే మృతి చెందారు. (అల్ అసాబ ఫిత్తమీజిస్సహాబ, లి ఇమామ్ హజర్ ఉస్కలాని, సంపుటి 4, పుట 377, ఉస్మాన్ బిన్ అఫ్ఫాన్, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2005)(సీరతుల్ మోమినీన్ ఉస్మాన్ బిన్ అఫ్ఫాన్ షఖ్షియతువ అస్రా అల్ అలీ ముహమ్మదుల్ సలాబి, పుట 15 అల్ ఫసలు అవ్వల్, అల్ ముబహసుల్ అవ్వల్ అస్మువ నిస్బ వకునియతు దారుల్ మాఅరుఫతు బెహ్‌ఋూత్ 2006)(సీరస్సహాబ సంపుటి 1, పుట 154, దారుల్ ఇషాఅత్ కరాచి, 2004)(అత్తబ్ఖాతుల్ కుబ్రా సంపుటి 8, పుట 1982-183, ఉర్వా బిన్తె కురైజ్, ఉమ్మే కుల్సూమ్ బిన్ ఉఖ్బా).

హ్రజత్ ఉస్మాన్ రజి గారి ఇతర పేర్ల విషయంలో ఈ విధముగా చెప్పుకోవడం జరుగుతుంది. మూర్ఖత్వపు కాలంలో హ్రజత్ ఉస్మాన్ రజి అబూ ఉమర్ అని పిలువ బడేవారు. ఆ౦ హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం కుమార్తె అయినా హ్రజత్ రుఖియా ద్వారా వీరికి అబ్దుల్లాహ్ అనే ఒక కుమారుడు జన్మించాడు. ఫలితముగా ముసల్మానులలో వారి పేరు అబూ అబ్దుల్లాహ్ అని కూడ ప్రాచుర్యం పొందినది. (సీరత్ అమీరుల్ మోమినీన్ఉస్మాన్ బిన్ అఫ్ఫాన్ ....పుట 15, అల్ ఫసలుల్ అవ్వల్, అల్ ముబ్‌హసుల్ అవ్వల్ ..... బెహ్‌రూత్ 2006).

ఇబ్నే ఇస్‌హాఖ్ కథనము మేరకు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తమ కుమార్తె హ్రజత్ రుఖియా వివాహం హ్రజత్ ఉస్మాన్ రజితో జరిపించగా, వారు బదర్ యుద్ధపు రోజులలో మృతి చెందారు. అందుకని ఆ౦ హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ రెండవ కుమార్తె మరియు హ్రజత్ రుఖియా చెల్లెలు హ్రజత్ ఉమ్మే కుల్సూమ్ తో మరల హ్రజత్ ఉస్మాన్ రజి వివాహం జరిపించారు. అందుకనే వారు జున్నూరైన్ అని పిలువబడేవారు. (అల్ అసాబ ఫిత్తమీజుస్సహాబలిఇమామ్ హజర్ ఉస్కలాని సంపుటి 4, పుట 377, ఉస్మాన్ బిన్ అఫ్ఫాన్, దారుల్ కుతుబుల్

ఇల్మియత్ బెహ్‌రూత్ 2005).

వారిని జున్నూరైన్ అని పిలువబడుటకు మరొక కారణమేమనగా, హజ్రత్ ఉస్మాన్ రజి రాత్రి వేళ తహజ్జుద్ నమాజ్‌లో చాలా ఎక్కువగా ఖుర్‌ఆన్ పారాయణం చేసేవారు. ఖుర్‌ఆన్ కూడ తేజోవంతమైనది, కావున రాత్రివేళ మేల్కొనడం కూడ తేజోవంతమునకు నిదర్శనము అందుకని వారు జున్నూరైన్ అనగా రెండు తేజస్సులు గల వారని ప్రాచుర్యం ను పొందారు. (సీరత్ అమీరుల్ మోమినీన్‌ఉస్మాన్ బిన్ అఫ్ఫాన్ ....పుట 16, అల్ ఫసలుల్ అవ్వల్, అల్ ముబ్‌హసుల్ అవ్వల్ ..... బెహ్‌రూత్ 2006).

మనకు లభించు ఒక నమ్మకమైన ఆధారం ప్రకారం హజ్రత్ ఉస్మాన్ రజి జననంను గూర్చి చూసినచో మక్కాపై ఏనుగుల సైనికులు దాడి చేసిన ఆరు సంవత్సరముల తరువాత వారు తాయిఫ్ నగరంలో జన్మించారని కూడ చెప్పుకోవడం జరుగుతుంది. ఇలా చూసినచో వారు ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం కన్న 5 సంవత్సరాలు చిన్నవారు. (సీరత్ అమీరుల్ మోమినీన్‌ఉస్మాన్ బిన్ అఫ్ఫాన్ ....పుట 16, అల్ ఫసలుల్ అవ్వల్, అల్ ముబ్‌హసుల్ అవ్వల్ ..... బెహ్‌రూత్ 2006).

వారు రజి ఇస్లాంను స్వీకరించిన విషయమును గూర్చి ఈ విధముగా కథనాలు గలవు. యజీద్ బిన్ రూమాన్ ఈ విధముగా ఉల్లేఖించారు: ఒకరోజు హజ్రత్ ఉస్మాన్ బిన్ అఫ్ఫాన్ రజి మరియు హజ్రత్ తల్హా బిన్ అబ్దుల్లాహ్ రజి ఇరువురు కలసి హజ్రత్ జుబైర్ బిన్ అవామ్ రజిను అనుసరిస్తూ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి చేరుకున్నారు. హుజూర్ (స) వారి ఇరువురికి ఇస్లాం సందేశాన్ని అందించారు. ఆపై వారికి ఖుర్‌ఆన్‌ను చదువి వినిపించారు. ఆపై వారికి ఇస్లాం హక్కులను గూర్చి తెలియజేశారు, అల్లాహ్ తాలా నుండి లభించునట్టి గౌరవ మర్యాధలను గూర్చి వాగ్దానం చేశారు.అందుకు హజ్రత్ ఉస్మాన్ రజి మరియు హజ్రత్ తల్హా రజి ఇరువురు విశ్వసించారు, హుజూర్ (స) ప్రకటనను బలపర్చారు. ఆపై హజ్రత్ ఉస్మాన్‌రజి " ఓ రసూలుల్లాహ్ ! నేను కొన్ని రోజుల క్రితమే సిరియా నుండి వచ్చాను. ఈ ప్రయాణంలో మేము మఅన్ మరియు జర్కా ప్రాంతాల మధ్య బస చేశాము. మఅన్ అర్దాన్ ప్రాంతానికి దక్షణ వైపు ఉన్నటు వంటి హిజాజ్ సరిహద్దు ప్రాంతానికి చెందిన ఒక నగరం. ఈ నగరానికి సమీపంలోనే జర్కా అనే నగరం కూడ ఉన్నది. మొత్తానికి వారు ఇలా తెలిపారు: అక్కడ మేము బస చేసాము. అలా మేము నిద్రిస్తుండగా ఓ నిద్ర పోతున్న వారలారా! మేల్కొనుము, అహ్మద్ మక్కాలో అవతరించాడు అని ఒక ప్రకటన చేస్తున్న వ్యక్తి అరుపులను విన్నాము. ఆ తరువాత మేము అక్కడి నుండి మక్కాకు తిరిగి వచ్చిన తరువాత మీ గురించి విన్నాము" అని తెలిపారు. ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వసల్లం దారే అర్ఖమ్ ప్రారంభించడానికి ముందే హజ్రత్ ఉస్మాన్ రజి ఇస్లాంను స్వీకరించారు. (అత్తబ్ఖాతుల్ కుబ్రా లి ఇబ్నే సఅద్, సంపుటి 3, పుట 31,...దారుల్ అహయా అత్తూరాసుల్ అరబి, బెహ్‌రూత్ 1996)(ముఅజముల్ బల్దాన్, అకర్ గులాం జీలాని బర్ఖ్ పుట 320, ముఅజముల్ బల్దాన్ సంపుటి 3, పుట 472, అజ్జర్ఖా, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్).

ఇస్లాంను స్వీకరించిన తరువాత వారిపై దౌర్జన్యం చేయబడింది. మూసా బిన్ ముహమ్మద్ తన తండ్రిని ఆధారము చేసుకొని ఈ విధముగా తెల్పుచున్నారు: హజ్రత్ ఉస్మాన్ బిన్ అఫ్ఫాన్ రజి ఇస్లాంను స్వీకరించినప్పుడు వారి పిన్నాన్న హకం బిన్ అబుల్ ఆస్ బిన్ ఉమయ్యా వారిరజిను పట్టుకొని త్రాడుతో బంధించాడు. ఆపై "నీవు నీ తాత ముత్తాల ధర్మమును వీడి ఒక క్రొత్త ధర్మమును ఎంచుకుంటావా?, నీవు నీ ధర్మములోకి తిరిగి వచ్చేంత వరకు నేను నీ కట్లను విప్పను" అని భయపెట్టాడు. అందుకు హజ్రత్ ఉస్మాన్ రజి " దేవుని ప్రమాణం! నేను ఆ నూతన ధర్మాన్ని ఎన్నటికి వదిలి పెట్టను, దాని నుండి వేరుకాలేను" అని సమాధానం ఇచ్చారు. హజ్రత్ ఉస్మాన్ రజి ఆ నూతన ధర్మముపై పటిష్టముగా ఉన్నారని తెలుసుకున్న హకం చివరికి వారిని ఏమి చేయలేక వదిలి వేశాడు. (అత్తబ్ఖాతుల్ కుబ్రా లి ఇబ్నే సఅద్, సంపుటి 3, పుట 31, ఉస్మాన్ బిన్ అఫ్ఫాన్, దారుల్ అహయా అత్తూరసుల్ అరబి బెహ్‌రూత్ 1996).

హజ్రత్ రుఖియారజితో వారి వివాహంను గూర్చిన కథనాలు ఈ విధముగా గలవు: ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవక్తృత్వ ప్రకటన చేయకముందే అబూలహబ్ కుమారుడైన ఉత్బాతో హజ్రత్ రుఖియా రజి మరియు ఉత్బా సోదరుడైన ఉతైబాతో హజ్రత్ రుఖియా రజి సోదరి హజ్రత్ ఉమ్మే కుల్సూమ్ రజిల వివాహము నిశ్చయించడం జరిగింది. కాని లహబ్ అధ్యాయం అవతరించిన తరువాత అబూ లహబ్ తన కుమారులతో ఒకవేళ మీరు ఇరువురు ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం కుమార్తెలతో మీ వివాహ బంధాన్ని తెంచుకోకపోయినచో మీకు నాకు ఎలాంటి సంబంధం లేదని హెచ్చరించాడు. అందుకు వారి కుమారులు ఇరువురు అప్పగింతలు కాక ముందే ఈ ఇద్దరు సోదరీమణులకు విడాకులిచ్చారు.ఆ తరువాత హజ్రత్ ఉస్మాన్ రజి మక్కాలోనే హజ్రత్ రుఖియారజిను వివాహం చేసుకున్నారు. ఆపై వారితో కలిసి ఎబిసీనియా వైపు ప్రస్తానం చేశారు. హజ్రత్ ఉస్మాన్ రజి మరియు హజ్రత్ రుఖియా రజిల అందమైన జంటను చూసినచో వారికి వారే ఉదాహరణ అని అనేవారు. కావున ఈ క్రమంలోనే అహసన జౌజైని రాఅహుమా ఇన్‌సానున్ రుఖియ్యతు వ జౌజుహా ఉస్మాన్ అనగా అందమైన జంటను ఎవరైన చూడదలచినచో వారు హజ్రత్ రుఖియా రజి మరియు హజ్రత్ ఉస్మాన్ రజిల జంటనను చూడవచ్చును అని చెప్పుకునేవారు. (షరఅ అల్లామా జర్కాని, సంపుటి 4, పుట 322, 323, బాబ్ ఫి జికర్ అవ్‌లాదుహుల్ కరాం, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 1996)

అబ్దుర్రహ్మాన్ బిన్ ఉస్మాన్ ఖురైషీ ఈ విధముగా తెలిపారు: రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒకసారి తమ కుమార్తే ఇంటికి వెళ్ళగా, ఆ సమయంలో వారి కుమార్తే హజ్రత్ ఉస్మాన్ రజి తలను కడుగుచున్నారు. ఆ దృశ్యమును చూసి హుజూర్(స) తమ కుమార్తేతో "ఒక కుమార్తే! అబూ ఉబైదహ్ పట్ల బాగుగా వ్యవహ రించుము.నిశ్చయముగా వీరు నా అనుచరులందరిలో గుణగణాల దృష్ట్యా అందరి కంటే ఎక్కువ నన్ను పోలినట్లుంటారు" అని తెలిపారు. (అల్ ముఅజముల్ బల్దాన్, సంపుటి 1, పుట 76, హదీస్ 98, దారుల్ అహ్‌యా అత్తూరాసుల్ అరబి 2002).

ఇబ్నే ఇస్‌హాఖ్ ఇలా తెలిపారు: ప్రస్థానంను గూర్చి ఇక్కడ తెలుపడం జరుగుతుంది. అల్లాహ్ తాలా అనుగ్రహించిన స్థాయి గౌరవం వలన హుజూర్ (స) వారి పిన్నాన అబూ తాలిబ్ అభయం వలన కొంత మేరకు సురక్షితముగా ఉన్నారు. అనగా హుజూర్ (స) ఇలాంటి దాడుల నుండి సురక్షితముగా ఉన్నారు. కాని వారు ఉన్న పరిస్థితుల దృష్ట్యా అనుచరులపై జరుగుచున్న దాడులను అడ్డుకొను స్థితిలో హుజూర్ (స) లేకుండెను.కొద్ది మేరకు హుజూర్(స) సురక్షితముగా ఉన్నప్పటికి తమ అనుచరు లను ఆ సమయంలో ఆయా దాడుల నుండి కాపాడు శక్తి సామర్థ్యములు హుజూర్ (స) లేకుండెను. కావున హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరులను రకరకాల ఇబ్బందులకు గురి చేయుచున్న పరిస్థితులను చూసి అనుచరులతో మీరు ఎబిసీనియా వైపు ప్రస్థానం చేయండి, ఆ రాజు పాలిస్తున్న దేశంలో ఎవరిపై ఎలాంటి దౌర్జన్యము చేయబడదు పైగా అది సత్యవంతమైన భూభాగము, పైగా అల్లాహ్ తాలా మీకు ఆ ప్రాంతంలో అన్ని రకాల సౌకర్యాలు అనుగ్రహించును, వాటిని మీరు పొందుతారు అని తెలియపర్చారు. అందుకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరులు అలజడుల భయంతో మరియు తమ ధర్మము ద్వారా అల్లాహ్ తాలాను చేరుకోవాలనే కోరికతో హుజూర్(స)ను వీడి అనుచరులు ఎబిసీనియా వైపు ప్రస్థానం చేశారు. ఈ ప్రస్థానం ఇస్లాం చరిత్రలో మొదటి ప్రస్థానం అనబడుతుంది.

అలా ఎబిసీనియా వైపు ప్రస్థానం చేయు అనుచరులలో హజ్రత్ ఉస్మాన్ రజి మరియు ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం కుమార్తే హజ్రత్ రుఖియా రజి కూడ ఉన్నారు. (సీరతున్నబవియ్యతు లి ఇబ్నే హష్షామ్, పుట 237-238, బాబ్ జికర్ హిజ్రతుల్ ఊలా ఇలల్ అర్జిల్ హబ్షా, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్2001).

హజ్రత్ అనస్ రజి ఈ విధముగా తెల్పుచున్నారు: హజ్రత్ ఉస్మాన్ రజి ఎబిసీనియా వైపు ప్రస్థానం చేయుటకు బయలు దేరినప్పుడు వారి శ్రీమతి మరియు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం కుమార్తే హజ్రత్ రుఖియా రజి కూడ వారితో ప్రస్థానం చేశారు. ప్రస్థానం చేయు క్రమంలో వారు ఎక్కడికి చేరుకున్నారు అనే విషయం దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంకు ఆలస్యంగా తెలిసింది. అనగా వారు ప్రస్థానం చేస్తున్నందున ఎక్కడి వరకు చేరుకున్నారు, వారు ఏ స్థితిలో ఉన్నారు అనేసమాచారం సమయానికి అందలేదు.కావున రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వారి సమాచారం కొరకు నగరం బయటికి వచ్చి ఎదురు చూడసాగారు. ఈ క్రమంలో ఒక మహిళ వచ్చి వారిని గూర్చిన సమాచారంను అందించినది. అప్పుడు ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరులతో "హజ్రత్ లూత్ అలైహిస్సలాం తరువాత హజ్రత్ ఉస్మాన్ రజిఒక్కరే మొట్ట మొదటి సారిగా తమ కుటుంబంతో దైవ మార్గంలో ప్రస్థానం చేశారు" అని అన్నారు. (మజ్మఅ అజ్జవాహిద్ వ ముంబ ఇల్ ఫవాహిద్ సంపుటి9, పుట 58, కితాబుల్ మనాకిబ్, బాబ్ హిజ్రత్, హదీస్ 144498, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ )

హజ్రత్ సఅద్‌రజి ఇలా తెల్పినారు: హజ్రత్ ఉస్మాన్ రజి ఎబిసీనియా వైపు ప్రస్థానం చేయాలని నిశ్చయించుకున్నప్పుడు "రుఖియా రజిను కూడ తమ వెంట తీసుకవెళ్ళుము, ఫలితముగా మీరు ఒకరికొకరు ధైర్యం చెప్పుకోగలరని" రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వారికి సలహా ఇచ్చారు. అనగా పరస్పరం మనోస్థైర్యాన్ని పెంచుకొనుటకు దోహదపడవచ్చునని తెలిపారు. ఆ తరువాత రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ అబూబకర్ రజి కుమార్తే అయినా హజ్రత్ అస్మాను రజి వారి సమాచారంను అనగా వారు ఎక్కడి వరకు చేరుకున్నారు? ఎలా వెళ్ళుచున్నారు? అనే విషయాలను తెలుసుకొని రమ్మని పంపినారు. హజ్రత్ అస్మా రజితిరిగి వచ్చేసరికి హజ్రత్ అబూబకర్ కూడ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దనే ఉన్నారు. అప్పుడు హజ్రత్ అస్మారజి "హజ్రత్ ఉస్మాన్ రజి ఒక కంచర గాడిదపై ఒక మందపాటి దుప్పటి వేసి దానిపై హజ్రత్ రుఖియా రజిను కూర్చుబెట్టుకొని సముద్రం వైపు బయలు దేరారు అని " సమాచారంను అందించారు. అప్పుడు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం " ఓ అబూబకర్! హజ్రత్ లూత్ (అ)మరియు హజ్రత్ ఇబ్రాహీం (అ) తరువాత ప్రస్థానం చేయు వారిలో వీరు

ఇరువురే మొదటి వ్యక్తులు" అని అన్నారు. (ముస్తద్రిక్, సంపుటి 4, పుట 414, కితాబు మఅరుఫతుస్సహాబ, బాబ్ జికర్ రుకియ బిన్త్ రసూలుల్లాహ్ , హదీస్ 6999, దారుల్ ఫికర్ బెహ్రూత్ 2002).

వారు ఎబిసీనియా నుండి తిరిగి వచ్చిన విషయమును తెల్పు కథనములు కొన్ని ఈ విధముగా గలవు: ఇబ్నే ఇస్హాఖ్ ఇలా తెల్పినారు: మక్కా వారందరు ఇస్లాంను స్వీకరించారనే ఒక వార్త ఎబిసీనియాకు వెళ్ళిన రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరుల వరకు చేరుకున్నది. ఫలితముగా ప్రస్థానం చేసిన అనుచరులు తిరిగి మక్కాకు తిరుగు ప్రయాణమైయ్యారు. అలా వారు మక్కా సమీపంనకు చేరుకోగా ఆ వార్త సరికాదని తెలిసింది. అందుకని ఈ అనుచరులు ఇతరుల అభయంతో రహస్యముగా మక్కాలోకి ప్రవేశించారు. వారిలో కొందరు తరువాత కాలంలో మదీనాకు కూడ ప్రస్థానం చేసి బదర్ మరియు ఉహద్ యుద్ధాలలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కలసి పాల్గొన్నారు. మరి కొందరిని అవిశ్వాసులు మక్కాలోనే ఉండునట్లు కట్టుదిట్టం చేశారు. ఫలితముగా వారు బదర్ మరియు ఉహద్ యుద్ధాలలో పాల్గొనలేక పోయారు. ఎబిసీనియా నుండి వచ్చి మరల మక్కా నుండి మదీనాకు ప్రస్థానం చేసిన వారిలో హజ్రత్ ఉస్మాన్ రజి వారి శ్రీమతి మరియు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం కుమార్తె హజ్రత్ రుఖియా రజి కూడ ఉన్నారు. (సీరతున్నబవియ్యతు లి ఇబ్నే హష్షామ్, పుట 265-266, దారుల్ కుతుబుల్ ఇల్మియ్ బెహ్రూత్ 2001).

హజ్రత్ ఉస్మాన్ రజి ఎబిసీనియాలో కొన్ని సంవత్సరాల వరకు ఉన్నారు, కొన్ని సంవత్సరాల వరకు అక్కడే ఉన్నారని ఈ పుస్తకంలో ఒక చోట వ్రాసి ఉన్నది. ఆ తరువాత మక్కా వారు ఇస్లాంను స్వీకరించారనే వార్తను విని మక్కాకు తిరిగి వచ్చిన అనుచరులలో హజ్రత్ ఉస్మాన్ రజికూడ ఉన్నారు. మక్కాకు చేరుకున్న తరువాత ఆ వార్త అబద్ధమని వారికి తెలిసింది. అందువలన కొందరు అనుచరులు తిరిగి ఎబిసీనియా కు వెళ్ళిపోయారు, కానిహజ్రత్ ఉస్మాన్రజి మక్కాలోనే ఉండిపోయారు. చివరికి మదీనాకు ప్రస్థానం చేయుటకు అనుమతి లభించినది. ఫలితముగా మదీనాకు ప్రస్థానం చేయగలరని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ అనుచరులకు తెలిపారు. అలా హజ్రత్ ఉస్మాన్ కూడ తమ కుటుంబ సభ్యులతో కలసి మదీనాకు ప్రస్థానం చేశారు. (సీరతు స్సహాబ (ఖులఫాయే రాషిదీన్) సంపుటి 1, పుట 178, ఇదారహ్ ఇస్లామియాత్ అనర్ కలి లాహోర్, పాకిస్తాన్)

ఒక కథనములో "వార్త అబద్ధమని తెలియగానే హజ్రత్ ఉస్మాన్ రజి మరల ఎబిసీనియాకు వెళ్ళినట్లు" గలదు. (అత్తబ్ఖాతుల్ కుబ్రా లిఇబ్నే సఅద్ సంపుటి 3, పుట 31, ఉస్మాన్ బిన్ అఫ్ఫాన్, దారుల్ అహయా అత్తరాసుల్ అరబి బెహ్రూత్ 1996).

కాని అనేక జీవిత చారిత్రక పుస్తకాలలో, కథనాలలో హజ్రత్ ఉస్మాన్ రజి ఎబిసీనియా వైపు రెండవ సారి ప్రస్థానం చేసినట్లు ఎక్కడ ప్రస్తావించబడలేదు. అంతేగాకా జీవిత చారిత్రక పుస్తకాలలో మరియు హదీస్ గ్రంథాలలో పేర్కొనబడిన ఎబిసీనియా వైపు రెండవ సారి చేసిన ప్రస్థావనంను గూర్చి చరిత్ర కారులు కథనములో తెల్పినట్లుగానే పూర్తిగా అక్షర అక్షరం పొల్లు పోకుండా జరిగిందని స్వీకరించడం లేదు. ఎందుకనగా ఆయా కథనాల పూర్వపరాలు అందుకు సరిపోవడం లేదు. ఈ క్రమంలోనే ఎబిసీనియా వైపు జరిగిన ప్రస్థావనంను గూర్చి హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ రజి తమ పరిశోధనను ఈ విధముగా పేర్కొన్నారు. ఆ పరిశోధనలకు చెందిన కొంత భాగాన్ని గతంలో కొందరు అనుచరుల ప్రస్థావనలో పేర్కొనడం జరిగింది. కాని ఇక్కడ కూడ కొద్ది మేరకు మరల ప్రస్తావించుతాను. మిర్జా బషీర్ అహ్మద్ రజి గారి పరిశోధన ఈ విధముగా గలదు: "ముసల్మానులకు తలపెట్టు చిత్ర హింసలు తార స్థాయికి చేరుకున్నప్పుడు, ఖురైష్‌లు వారి హింసాత్మక చర్యలలో హద్దులు దాటిన తరుణంలో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మీరు ఎబిసీనియా వైపుకు ప్రస్థానం చేయండని ముసల్మానులకు సూచించారు. అంతేగాకా ఎబిసీనియా రాజు చాలా న్యాయబద్దుడు, ధర్మబద్ధుడని, అతని రాజ్యంలో ఎవరికి ఎలాంటి కష్టం వాటిల్లదని కూడ తెలిపారు. హబ్షా దేశాన్ని ఆంగ్లములో ఏథోపియా లేదా ఎబిసీనియా అని పిలుస్తారు. ఈ దేశం ఆఫ్రికా ఖండంలోని ఉత్తర తూర్పు దిశలో ఉన్నది. ఆ దేశ సరిహద్దుల ప్రకారం చూసినచో అరబ్ దేశానికి పూర్తి దక్షణ భాగంలో ఉంటుంది. ఈ రెండు దేశాల మధ్యలో ఎర్ర సముద్రం తప్ప మరే దేశం అడ్డులేదు. ఆ కాలంలో ఎబిసీనియా దేశంలో ఒక బలమైన క్రైస్తవ ప్రభుత్వం కొనసాగుచున్నది. ఆ దేశ రాజును నజాషి అనే బిరుదుతో పిలుచుకునేవారు. నేటికి కూడ ఆ దేశ ప్రధానిని నజాషి అనే బిరుదుతోనే పిలుస్తుంటారు. మిర్జా బషీర్ అహ్మద్ రజి మరల ఈ విధముగా వ్రాసారు: ఎబిసీనియా మరియు అరబ్ దేశస్తుల మధ్య వ్యాపార సంబంధాలు కొనసాగుచుండేవి. ఆ కాలంలో ఎబిసీనియా రాజధానిగా ఎక్సోమ్ నగరం ఉండేది. ఆ నగరం నేటి రాజధాని అద్వా నగరానికి సమీపంలో ఉండేది. నేటికి ఆ నగరం ఒక పవిత్రమైన నగరంగానే పరిగణించబడుచున్నది. ఆ కాలంలో ఎక్సోమ్ అనే నగరం ఒక శక్తివంతమైన దేశానికి రాజధానిగా కొనసాగేది. ఆ కాలపు నజాషి వాస్తవ పేరు అస్హమ. వారు ఒక న్యాయబద్దుడైన, ముందు చూపు గల, దిట్టమైన చక్రవర్తి. మొత్తానికి ముసల్మానులకు తలపెట్టుచున్న చిత్రహింసలు తార స్థాయికి చేరుకున్నప్పుడు "అవకాశం ఉన్న వారందరు ఎబిసీనియాకు ప్రస్థానం చేయండి" అని ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరులకు అనుమతి నిచ్చారు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుమతి మేరకు రజబ్ మాసంలో 11 మంది పురుషులు,నలుగురు స్త్రీలు ఎబిసీనియా వైపు ప్రస్థానం చేశారు. అలా ప్రస్థానం చేసిన వారి పేర్లు ఇలా ఉన్నాయి: హజ్రత్ ఉస్మాన్ బిన్ అఫ్ఫాన్ రజి, వారి శ్రీమతి మరియు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం కుమార్తె హజ్రత్ రుఖియా రజి, అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్‌రజి, జుబైర్ బిన్ అవామ్ రజి, అబూ హుజైఫా బిన్ ఉత్బా రజి, ఉస్మాన్ బిన్ మజ్‌వూన్ రజి, ముసైబ్ బిన్ ఉమైర్ రజి, అబూ సల్మా బిన్ అబ్దుల్ అసద్ రజి మరియు వారి శ్రీమతి ఉమ్మే సల్మా రజి. మరల మిర్జా బషీర్ అహ్మద్ రజి గారు ఈ విధముగా వ్రాసారు: ఆశ్చర్యకరమైన విషయమేమనగా, ప్రస్థానం చేసిన వారిలో అధికులు ఖురైష్ తెగకు చెందిన గొప్ప గొప్ప కుంటుంబాలకు చెందిన వారు కావడం విశేషం. బలహీనులు చాలా తక్కువగా ఉన్నారు. ఈ విషయం ద్వారా రెండు విషయాలు తెలుస్తున్నాయి.గొప్ప గొప్ప కుటుంబాలకు చెందిన వారు కూడ ఖురైష్‌ల దాడుల నుండి సురక్షితముగా లేకపోయారు. రెండవ విషయమేమనగా, బలహీనులు అనగా సేవకులు, బానిసలు మొ॥వారు ఆ కాలంలో ప్రస్థానం చేయు స్థోమతను కూడ కల్గిలేరు.

ఈ అనుచరులు దక్షణ దిశకు ప్రయాణిస్తూ షోఅబ అనే ప్రాంతానికి చేరుకోగానే అల్లాహ్ తాలా అనుగ్రహం వలన వారికి ఎబిసీనియా వైపు ప్రయాణించుటకు సిద్ధముగా ఉన్న ఒక వ్యాపార ఓడ అందినది. షోఅబ ఆ కాలపు అరబ్ దేశపు ఒక ఓడరేవు పేరు. కావున వారందరు సురక్షితముగా ఆ ఓడలోకి చేరుకొని ఎబిసీనియా వైపు ప్రస్థానం చేశారు. మక్కాకు చెందిన ఖురైష్‌లకు అనుచరుల ప్రస్థానం గురించి తెలియగానే ఈ అనుచరులు వారి చేతిలో నుండి తప్పించుకున్నారని వారు చాలా కోపోద్రీకులైనారు. ఆపై వారు అనుచరులను వెంబడించారు. కాని వారి మనుషులు సముద్రపు తీరంకు చేరుకునేలోగా ఆ ఓడ, ఓడ రేవు నుండి బయలుదేరిపోయింది. అందుకని వారు నిరాశ, నిస్పృహాలతో తిరిగి మక్కాకు చేరుకున్నారు. ఎబిసీనియాకు చేరుకున్న ముసల్మానులకు ఎంతో సుఖసంతోషమైన జీవితం లభించసాగింది. అలా వారు అల్లాహ్ అల్లాహ్ అంటూ ఖురైష్‌ల దాడులనుండి మోక్షాన్ని పొందారు. కాని కొందరు చరిత్ర కారులు పేర్కొన్నట్లుగా అనుచరులు ఎబిసీనియాకు చేరుకొన్న కొంత కాలానికే ఖురైష్‌లందరు ఇస్లాంను స్వీకరి ంచారని, మక్కాలో ప్రశాంత వాతవరణం నెలకొన్నదనే ఒక తప్పుడు వార్త వారికి అందినది. ఫలితముగా అనేక మంది అనుచరులు వెనకా ముందు ఆలోచించకుండా మక్కాకు తిరిగి వచ్చారు. వారు మక్కా నగరానికి సమీపంనకు చేరుకోగానే ఆ వార్త అబద్ధమని తెలిసింది. అలా వారికి చాలా పెద్ద సమస్య ఎదురైనది. చివరికి కొందరు మార్గమధ్యలో నుండే తిరిగి ఎబిసీనియాకు వెళ్ళిపోగా, మరి కొందరు మాత్రం రహస్యము గా లేదా కొందరు ప్రముఖుల అభయంతో మక్కాలోకి ప్రవేశించారు. ఈ ఘటన నబ్వీ 5వ సంవత్సరంలోని షవ్వాల్ మాసంలో చోటు చేసుకుంది. అనగా అనుచరులు ప్రస్థానం చేసి, మరల తిరిగి వచ్చిన సమయంను చూసుకున్నచో రెండింటి మధ్యలో కేవలం రెండున్నర లేదా మూడు మాసాల వ్యవధి మాత్రమే కనిపిస్తున్నది.........

వాస్తవానికి ఈ వార్త నిరాధారమైనది, అసత్యమైనది. ఎబిసీనియా నుండి ముసల్మానులను మక్కాకు తిరిగి రప్పించి వారిని హింసించుటకు మాత్రమే ఖురైష్‌లు పన్నిన పన్నాగంలా కనిపిస్తుంది. ఇంకా పరిశీలన దృష్టితో చూసిన ఈ ఘటన మరియు అనుచరులు తిరిగి వచ్చిన కథనము కూడ నిరాధారమనే అర్థమవుతుంది. ఒకవేళ ఈ ఘటనను సత్యమని విశ్వసించినచో హదీస్‌లలో పేర్కొనబడిన విషయం తప్పని తెలుస్తుంది. అనగా కొన్ని కథనాలలో హజ్రత్ ఉస్మాన్ రజి కొన్ని సంవత్సరాల వరకు ఎబిసీనియాలో ఉన్నారని తెల్పు కథనం సరికాదని భావించవలసి ఉంటుంది. మూడు లేదా నాలుగు నెలలోనే తిరిగి వచ్చారని విశ్వసించినచో పై కథనము సరికాదని భావించాలి. మొత్తానికి హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ రజి పరిశోధనల ప్రకారం పై కథనము సరైనది కాదు. మరల వారు ఇలా వ్రాసారు: ఒకవేళ అనుచరులు తిరిగి వచ్చారనే బుఖారి కథనాన్ని సరైనదిగా భావించినచో అందుకు కారణం అహదీస్‌లలో పేర్కొన్న విషయమే అయ్యి ఉండవచ్చును. బుఖారిలో కూడ ఆ కథనము ఈ విధముగా గలదు. ఒకసారి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం కాబ ప్రాంగణంలో నజమ్ అధ్యాయపు సూక్తులను పఠించసాగారు. ఆ సమయంలో అక్కడ అనేక మంది ఖురైష్‌ల నాయకులు మరియు ముసల్మానులు కూడ ఉన్నారు. హుజూర్ (స) నజమ్ అధ్యాయాన్ని పూర్తిగా పారయణం చేసి సజ్దా చేశారు. అలా హుజూర్ (స)తో ముసల్మానులందరు మరియు ఖురైష్ నాయకులు కూడ సజ్దా చేశారు. మొత్తానికి అవిశ్వాసులు సజ్దా చేయడానికి గల కారణమేమిటి అనే విషయాన్ని గూర్చి హదీస్‌లో ఎక్కడ ప్రస్తావన లేదు. కాని పరిస్థితిని చూసినచో అర్థమయ్యే విషయమేమనగా, ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఎంతో ప్రభావితమైన కంఠంతో ఖుర్ఆన్ సూక్తులను పారాయణం చేశారు. ఆ సూక్తులలో దేవుని ఏకేశ్వరత్వంను గూర్చి, అతని స్థాయి, వైభవంను గూర్చి, ఎంతో స్పష్టముగా వర్ణించడం జరిగింది. అంతేగాకా అతని ఉపకారములను కూడ గుర్తు చేయడం జరిగింది. అదే విధముగా ఎంతో గంభీరంగా, మనస్సును ఆలోచింప జేయు

విధానంలో " ఒకవేళ వారు తమ నడవడికను మార్చుకోనట్లైయితే వారి కంటే పూర్వపు జాతులు దేవుని ప్రవక్తలను తిరస్కరించినందుకు ఎలా శిక్షించబడ్డాయో అదే విధముగా శిక్షించబడుతారని" ఖురైష్‌లను హెచ్చరించడం జరిగింది. ఆదే విధముగా ఆ సూక్తుల చివరిలో రండి! అల్లాహ్ ముందు మోకరిల్లండి అని ఆదేశించడం జరిగింది. కావున ఆ సూక్తులను పఠించిన తరువాత ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మరియు ముసల్మానులందరు కలసి సజ్దా చేశారు. ఫలితముగా ఆ వాఖ్యములు మరియు ఆ దృశ్యాలు ఖురైష్‌లపై అద్భుత ప్రభావాన్ని చూపాయి. కావున ఖురైష్‌లు కూడ వారికి తెలియకుండానే ముసల్మానులతో కలసి సజ్దా చేశారు. ఇది ఆశ్చర్యంను కల్గించే విషయ మేమి కాదు. ఎందుకనగా ఇలాంటి సమయంలో ఇలాంటి సందర్భాలలో....... మానవ హృదయాలు ప్రభావితం చెంది ఊహించని విధముగా తమ ధర్మము మరియు సిద్ధాంతాలకు భిన్నముగా ఇలాంటి పనులు చేస్తుంటాయి....... విశ్వసించిన వారే ఇలా చేయాలని ఎక్కడ లేదు. కొన్ని సందర్భాలలో తెలియకుండానే ఇలాంటి పనులు జరిగి పోతుంటాయి. కొన్ని కఠిన సందర్భాలలో ఒక నాస్తికుడు కూడ ఊహించని విధముగా అల్లాహ్ అల్లాహ్ లేదా రామ్ రామ్ అని పలుకుతుంటాడు. నేను కూడ కొంతమంది నాస్తికులను అడిగాను. వారు కూడ ఇందుకు అనుగుణముగానే సమాధానం ఇచ్చారు. అనగా తాము దేవున్ని విశ్వసించకున్నను ఏదేని కష్టము వచ్చినప్పుడు మాకు తెలియ కుండానే మా నోటి నుండి దేవుని పేరు ఉచ్చరించబడుతుందని అంగీకరించారు. మొత్తానికి ఖురైష్‌లు నాస్తికులు కారు, దేవున్ని నమ్మేవారు. అందుకే వారి ముందు ప్రభావవంతమైన, వైభవోపేతమైన ఖుర్‌ఆన్‌ను పారాయణం చేయడం వలన ముసల్మాను లు ఒక్కసారిగా సజ్దా చేశారు, కావున ఆ ప్రభావానికి లోనైన ఖురైష్‌లు కూడ ఊహించని విధముగా సజ్దాలో పాల్గొన్నారు. కాని ఇలాంటి ప్రభావం సాధారణముగా తాత్కాలికముగా ఉంటుంది. ఆ తరువాత మానవుడు వెంటనే తమ పూర్వ స్థితికి చేరుకుంటాడు. కావున ఇక్కడ కూడ ఇలాగే జరిగింది. సజ్దా చేసిన తరువాత ఖురైష్‌లు మరల గతం మాదిరిగానే విగ్రహారాధనకు పాల్పడ్డారు. అంతేగాని వారు ఏకేశ్వర వాదులు కాలేదు.

మొత్తానికి ఇదొక ఘటన. నమ్మకమైన హదీస్ ద్వారా నిరూపించబడింది. ఒకవేళ ఎబిసీనియాకు వెళ్ళిన అనుచరులు తిరిగి వచ్చిన విషయం నిజమే అయినచో దీని ద్వారా తెలియునదేమనగా అందరు సజ్దా చేసిన విషయాన్ని ఒక ఆధారముగా చూపుతూ ఖురైష్‌లు ఉద్దేశపూర్వకముగానే ఎబిసీనియా నుండి అనుచరులను రప్పించుటకు అత్యూత్సాహంను ప్రదర్శిస్తూ స్వయముగా వారే మక్కాకు చెందిన ఖురైష్ లందరు ఇస్లాంను స్వీకరించారని, ముసల్మానులకు మక్కాలో శాంతియుత వాతవరణం అందుబాటులో ఉన్నదనే తప్పుడు ప్రచారాన్ని వ్యాపింపజేశారు. ఈ తప్పుడు ప్రచారం ఎబిసీనియాలో ఉన్నటు వంటి అనుచరులకు తెలియగానే వారు స్వభావికముగా చాలా సంతోషించారు. ఆ సంతోషంలోనే వారు త్వరత్వరగా మక్కాకు తిరుగు ప్రయాణమైనారు. కాని వారు మక్కా నగర సమీపానికి చేరుకోగా ఆ వార్త అసత్యమని తెలియడంతో కొందరు రహస్యముగా, మరి కొందరు గొప్ప గొప్ప ఖురైష్ నాయకుల అభయంతో మక్కాలోకి ప్రవేశించారు. మరి కొందరు తిరిగి ఎబిసీనియాకు వెళ్ళిపోయారు. కావున ఒకవేళ ఖురైష్‌లు ఇస్లాంను స్వీకరించారనే తప్పుడు వార్తకు దేనినైన కారణంగా చూపినచో అది కేవలం నజమ్ అధ్యాయపు పఠన సమయంలో జరిగిన సజ్దా ఘటనయే అని అర్థమవుతున్నది. వల్లాహు ఆఅలము.

మొత్తానికి ఒకవేళ ఎబిసీనియా నుండి ముసల్మానులు తిరిగి వచ్చిన విషయం వాస్తవమే అయినచో వారిలో అనేకులు వెంటనే తిరిగి ఎబిసీనియాకు వెళ్ళిపోయారు. మరోవైపు ఖురైష్‌లు రోజురోజుకు తమ దుష్కార్యములలో చెలరేగిపోసాగారు. రోజు రోజుకు దౌర్జన్యాలలో హద్దులు మీరుతున్నారు. అందుకే ఇతర అనుచరులు కూడ ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశానుసారం గోప్యముగా ప్రస్థావనం కొరకు ఏర్పాట్లు చేసుకోసాగారు. అవకాశం లభించగానే నెమ్మదిగా ప్రస్థానం చేసేవారు. అలా కొనసాగిన ఈ ప్రస్థాన పరంపరలో ఎబిసీనియాకు చేరుకున్న ముసల్మానుల సంఖ్యను చూసినచో 101కి చేరుకున్నది. వారిలో 18 మంది మహిళలు కూడ ఉన్నారు. మక్కాలో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్ద చాలా తక్కువ మంది అనుచరులు మాత్రమే ఉండిపోయారు. ఈ ప్రస్థానమునే కొందరు చరిత్రకారులు రెండవ ఎబిసీనియా ప్రస్థానంగా పేర్కొన్నారు.......

మరల హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ రజి తమ అభిప్రాయమును ఈ విధముగా తెలిపారు: ఈ తప్పుడు వార్తను మరియు ఎబిసీనియా నుండి ముసల్మానులు వచ్చారనే విషయమును అనుమానస్పదముగా మార్చునట్టి ఒక అంశం గలదు. ఆ అంశమేమనగా, నబ్వీ 5వ సంవత్సరములోని రజబ్ మాసంలో ఎబిసీనియా వైపు మొదటి సారిగా ప్రస్థానం చేశారని, మరియు నబ్వీ 5వ సంవత్సరములోని రమజాన్ మాసంలోనే సజ్దా చేశారని పేర్కొనడం జరిగింది. ఆ తప్పుడు వార్త వలన ఎబిసీనియా నుండి ముసల్మానులు నబ్వీ 5వ సంవత్సరపు షవ్వాల్ మాసంలో వచ్చినట్లు మరి కొన్ని చారిత్రక గ్రంథాలలో గలదు. అనగా ప్రస్థానం చేసిన తేది మరియు ఎబిసీనియా నుండి ముసల్మానులు మక్కాకు తిరిగి వచ్చిన సమయాన్ని పరిశీలించి చూసినచో రెండింటి మధ్య కేవలం రెండు నుండి మూడు నెలల వ్యవధి మాత్రమే కనిపిస్తుంది. ఒకవేళ సజ్దా తేది నుండి చూసుకున్నచో కేవలం ఒక నెల వ్యవధి మాత్రమే కనిపిస్తుంది. కావున ఆ కాలపు పరిస్థితుల దృష్ట్యా ఇంత తక్కువ సమయంలో ముసల్మానులు మక్కా మరియు ఎబిసీనియా మధ్యలో మూడు ప్రయాణాలు చేసారనడం ఖచ్చితముగా నమ్మశక్యం కాని విషయమే. అనగా ముందుగా ముసల్మానులు మక్కా నుండి ఎబిసీనియాకు ప్రస్థానం చేశారు. ఆ తరువాత ఒక అజ్ఞాత వ్యక్తి ఖురైష్‌లు ఇస్లాంను స్వీకరించారనే వార్తను తీసుకొని మక్కా నుండి ఎబిసీనియాకు చేరుకున్నాడు. ఆ తరువాత ముసల్మానులు ఎబిసీనియా నుండి మక్కాకు వచ్చారు. కావున ఇంత తక్కువ సమయంలో ఈ మూడు ప్రయాణములు చేయడం, ప్రయాణం కోసం ఏర్పాట్లు చేసుకోవడం వంటి వాటిని చూసుకున్నచో అది ఖచ్చితముగా సాధ్యము కాని విషయమే అని అర్థమవుతుంది. అంతకంటే అసాధ్యమైన మరొక విషయమేమనగా, సజ్దా సమయం నుండి చూసుకున్నచో ఒక వ్యక్తి ఎబిసీనియా వరకు చేరుకోవడం ఆ తరువాత ముసల్మానులు మక్కాకు తిరిగి రావడం పూర్తిగా అసాధ్యం. ఎందుకనగా ఆ కాలంలో మక్కా నుండి ఎబిసీనియాకు వెళ్ళడానికి ముందుగా దక్షణం వైపు ప్రయాణించే వారు. ఆ తరువాత పడవ సహాయంతో ఎర్ర సముద్రాన్ని దాటుకుంటూ ఆఫ్రికా ఖండపు అంచులకు చేరుకునేవారు, పైగా ఎల్లప్పుడు వారికి పడవ అందుబాటులో ఉండేది కాదు, పైగా ఖండపు హద్దులకు చేరుకున్న తరువాత అక్కడి నుండి చాలా దూరంలో ఉన్న ఆ దేశ రాజధాని అక్సోమ్‌కు చేరుకునేవారు, ఆ నాటి మందగమనపు ప్రయాణ సౌకర్యాల వలన ఒక ప్రయాణంను పూర్తిచేయుటకే బహుశా ఒకటిన్నర నుండి రెండు నెలల సమయం పట్టేది. కావున ఈ కోణంలో చూసినచో ఇలాంటి ఘటన ఒకటి జరిగిందనడం ఆమోధయోగ్యము కాదు. అంతేగాకా నిరాధారమైనదగా భావించబడును. కాని ఇందులో ఏదేనివాస్తవము దాగియున్నచో అది పైన తెల్పిన విషయం కంటే మరేమి కాదు. వల్లాహు ఆఅలాము. (సీరత్ ఖాతమున్నబియ్యీన్, పుట 146-152).

మొత్తానికి కారణం ఏమైనను హజ్రత్‌ఉస్మాన్ రజి ఎబిసీనియా నుండి తిరిగి వచ్చారు. ఆ తరువాత హజ్రత్ ఉస్మాన్ రజి మదీనా వైపు ప్రస్థానం చేయడం, అక్కడ సోదరత్వంను ఏర్పాటు చేయడం వంటి విషయాలను గూర్చి ఈ క్రింది కథనాలు మనకు లభిస్తాయి. ముహ్మద్ బిన్ జాఫర్ బిన్ జుబైర్ ఈ విధముగా తెలిపారు: హజ్రత్ ఉస్మాన్ రజి మక్కా నుండి మదీనాకు ప్రస్థానం చేసినప్పుడు మదీనాలోని బనూ నజ్జార్ తెగకు చెందిన హజ్రత్ హస్సాన్ బిన్ సాబిత్ రజి సోదరుడైన హజ్రత్ ఔస్ బిన్ సాబిత్ రజి గృహములో బస చేశారు.

మూసా బిన్ ముహమ్మద్ తన తండ్రిని ఆధారము చేసుకొని ఈవిధముగా తెలిపారు: రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ ఉస్మాన్ రజి మరియు హజ్రత్ అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ రజిల మధ్య సోదరత్వంను ఏర్పర్చినారు. మరొక కథనము ప్రకారం హజ్రత్ షద్దాద్ బిన్ ఔస్ తండ్రిగారైన హజ్రత్ ఔస్ బిన్ సాబిత్ రజి మరియు హజ్రత్ ఉస్మాన్ రజిల మధ్య సోదరత్వంను ఏర్పర్చినారని గలదు. మరొక కథనములో హజ్రత్ అబూ ఉబాదహ్ సఅద్ బిన్ ఉస్మాన్ జుర్కి రజి మరియు హజ్రత్ ఉస్మాన్ రజిల మధ్య సోదరత్వంను ఏర్పర్చినట్లు గలదు. (అత్తబ్ఖాతుల్ కుబ్రా లి ఇబ్నే సఅద్, సంపుటి 3, పుట 31, ఉస్మాన్ బిన్ అఫ్ఫాన్, దారుల్ అహయా అత్తారాసుల్ అరబి, బెహ్‌రూత్ 1996).

మరొక కథనములో హజ్రత్ ఉస్మాన్ రజి మరియు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మధ్యయే సోదరత్వం ఏర్పర్చుకున్నట్లు గలదు. ఈ క్రమంలోనే తబ్ఖాతుల్ కుబ్రాలో ఈ విధముగా పేర్కొనడం జరిగింది. ఇబ్నే లబీబ ఇలా తెలిపారు: హజ్రత్ ఉస్మాన్ రజి కట్టడి చేయబడినప్పుడు అనగా వారి చివరి క్షణాలలో శత్రువులు వారిని కట్టడి చేసి అనేక రకాల నిబంధనలను విధించినప్పుడు వారు తమ ఎత్తైన భవనపు వెంటి లేటర్ నుండి బయటకు చూస్తూ మీలో తల్హా రజిఉన్నాడా? అని ప్రజలను అడిగారు. అందుకు తల్హా రజి ఉన్నాను అని సమాధానం ఇచ్చారు. అప్పుడు హజ్రత్ ఉస్మాన్ రజి వారితో నేను అల్లాహ్ ప్రమాణపూర్తిగా అడుగునదేమనగా, రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ముహాజిర్లు మరియు అన్సార్‌ల మధ్య సోదరత్వంను ఏర్పర్చి నప్పుడు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం నాతో సోదరత్వంను ఏర్పర్చుకున్న విషయం నీకు గుర్తున్నదా? అని అడిగారు. అనగా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ ఉస్మాన్ రజితో సోదరత్వంను ఏర్పర్చుకున్నారు. అందుకు హజ్రత్ తల్హా అవును దేవుని ప్రమాణం మీరు నిజమే పలికారు అని సమాధానం ఇచ్చారు. అందుకు చుట్టు ప్రక్కల ఉన్నటు వంటి మరియు హజ్రత్ ఉస్మాన్ రజి ఇంటిని చుట్టు ముట్టినటు వంటి శత్రువులు హజ్రత్ తల్హా రజితో నీవు ఇలా ఎందుకు సమాధానం ఇచ్చావు ? అని ప్రశ్నించగా హజ్రత్ తల్హా రజిఎంతో ధైర్యంతో " హజ్రత్ ఉస్మాన్ రజి దేవుని ప్రమాణ పూర్తిగా నన్ను అడిగారు, వారు అడిగిన విషయం నా కన్నుల ముందు కదలాడుచున్నది. అలాంటప్పుడు నేను అందుకు సాక్ష్యాన్ని ఇవ్వకూడదా?" అని సమాధానం ఇచ్చారు. (అత్తబ్ఖాతుల్ కుబ్రా లి ఇబ్నే సఅద్, సంపుటి 3, పుట 38, ఉస్మాన్ బిన్ అఫ్ఫాన్,..... దారుల్ అహయా అత్తారాసుల్ అరబి, బెహ్‌రూత్ 1996).

నేను అబద్ధం అడలేను. అందుకు మీరు ఏమి చేయదలుచుకున్నారో చేసుకోండి.

హజ్రత్ రుఖియా రజి మరణం మరియు హజ్రత్ ఉమ్మే కుల్సూమ్ రజితో

హ్రజత్ ఉస్మాన్ రజి వివాహంను గూర్చి తెల్పు కొన్ని కథనాలు ఈ విధముగా గలవు: అబ్దుల్లాహ్ బిన్ ముక్నిఫ్ బిన్ హారిస అన్సారి ఈ విధముగా తెల్పుచున్నారు: రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం బదర్ యుద్ధం కొరకు బయలు దేరు సమయంలో హ్రజత్ రుకియా రజి అనారోగ్యముతో ఉన్నందున హ్రజత్ ఉస్మాన్ రజిను వారిమంచి చెడులను చూసుకోవడం కోసం ఇంటి వద్దనే ఉండమని ఆదేశించారు. బదర్ యుద్ధంలో అల్లాహ్ తాలా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంకు విజయం అందించినందున విజయం సాధించిన రోజునే విజయ శుభవార్తను అందించుటకు హ్రజత్ జైద్ బిన్ సాబిత్ రజి మదీనాకు చేరుకున్న రోజున హ్రజత్ రుఖియా రజి మృతి చెందారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హ్రజత్ ఉస్మాన్ రజికు బదర్ యుద్ధ సంపద నుండి భాగాన్ని కేటాయించారు. వారికి కూడ బదర్ యుద్ధంలో పాల్గొన్న అనుచరులతో సమాన భాగాన్ని కేటాయించారు. హ్రజత్ రుఖియా రజి మృతి చెందిన తరువాత రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ రెండవ కుమార్తే హ్రజత్ ఉమ్మే కుల్సూమ్ రజి వివాహం హ్రజత్ ఉస్మాన్ బిన్ అఫ్ఫాన్ రజితో జరిపించారు. (అత్తబ్ఖాతుల్ కుబ్రా లిఇబ్నే సఅద్, సంపుటి 3, పుట 32, ఉస్మాన్ బిన్ అఫ్ఫాన్, దారుల్ అహయా అత్తారాసుల్ అరబి, బెహ్రూత్ 1996).

హ్రజత్ అబూ హురైరహ్ రజి ఈ విధముగా తెలిపారు: దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం హ్రజత్ ఉస్మాన్ రజిను మస్జిద్ ద్వారము వద్ద కలిసారు. ఆపై ఉస్మాన్ రజితో " ఉస్మాన్ ! వీరు జిబ్రాయిల్ (అ), రుఖియా రజికు చెల్లించిన హఖ్ మెహ్ర్ మరియు రుఖియా రజిపట్ల నీవు చూపిన వ్యవహారంకు అల్లాహ్ తాలా ఉమ్మే కుల్సూమ్ రజితో నీ వివాహంను జరిపించాడు" అని నాకు కబురు అందించాడు. (సునన్ ఇబ్నే మాజా, ఇఫ్తతహ అల్ కితాబుల్ ఫజల్ ఉస్మాన్ రజి, హదీస్ 110)

అనగా రెండవ కుమార్తేను కూడ హ్రజత్ ఉస్మాన్ రజికు ఇచ్చి వివాహం చేయమని అల్లాహ్ తాలా ఆదేశించినాడు.

హ్రజత్ ఆయిషా రజి ఈ విధముగా ఉల్లేఖించారు: రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హ్రజత్ ఉమ్మే కుల్సూమ్ రజి వివాహం హ్రజత్ ఉస్మాన్ రజితో జరిపించిన తరువాత హ్రజత్ ఉమ్మే అయిమన్ రజితో " నా కూతురు ఉమ్మే కుల్సూమ్ రజిను సింగారించి ఉస్మాన్‌రజి ఇంట్లో అప్పగించి, వారి ముందు వాయిద్వాలు మ్రోగించండి" అని ఆదేశించారు. కావున అలానే చేశారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మూడు రోజుల తరువాత హ్రజత్ ఉమ్మే కుల్సూమ్ రజి ఇంటికి చేరుకొని "ఓ నా కుమార్తే! నీవు హ్రజత్ ఉస్మాన్ రజిను అర్థం చేసుకున్నావా?" అని ప్రశ్నించగా అందుకు వారు "ఉస్మాన్ రజి చాలా మంచివారు" అని సమాధానం ఇచ్చారు. (సీరత్ అమీరుల్ మోమినీన్ ఉస్మాన్ బిన్ అఫ్ఫాన్.....పుట 41, అల్ ఫసలుల్ అవ్వల్, జున్నూరైయిన్ ఉస్మాన్ బిన్ అఫ్ఫాన్ బైని మక్కత వల్ మదీనత జైజవు మిన్ ఉమ్మే కుల్సూమ్ హిజ్రి3వ సం॥ దారుల్ మాఅరుఫతు బెహ్రూత్ 2006).

హ్రజత్ ఉమ్మే కుల్సూమ్ రజి హ్రజత్ ఉస్మాన్ రజితో హిజ్రి 9వ సంవత్సరం వరకు వైవాహిక జీవితాన్ని గడిపారు. ఆ తరువాత వారు అనారోగ్యమునకు గురై మృతి చెందారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వారి జనాజ నమాజ్‌ను చదువించారు. ఆపై వారి సమాధి వద్దనే కూర్చిండిపోయారు. హ్రజత్ అనస్ రజి ఇలా ఉల్లేఖించారు: దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం హ్రజత్ ఉమ్మే కుల్సూమ్ రజి సమాధి వద్ద ఏడుస్తూ కూర్చొని ఉండగా నేను చూశాను అని వారు తెలిపారు. (సీరత్ అమీరుల్ మోమినీన్ ఉస్మాన్ బిన్ అఫ్ఫాన్.....పుట 42, అల్ ముబ్హిసు అస్సాలిస్... దారుల్ మాఅరుఫతు బెహ్రూత్ 2006).

బుఖారి కి చెందిన మరొక కథనములో ఈ విధముగా గలదు: హిలాల్ హ్రజత్ అనస్ బిన్ మాలిక్ రజియల్లాహ్ తాలా అన్హుతో ఇలా ఉల్లేఖించారు: వారు ఇలా తెలిపారు: మేము రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం కుమార్తే జనాజ నమాజ్‌లో పాల్గొన్నాము. మరల వారు ఇలా తెలిపారు: రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సమాధి వద్ద కూర్చొని ఉండగా వారి కన్నులు కన్నీరు కార్చుతున్న ఆ దృశ్యాన్ని నేను చూశాను. (సహి బుఖారి, కితాబుల్ జనాయిజ్, ... హదీస్ 1342, ఉర్దు అనువాదం, సహి బుఖారి, సంపుటి 2, పుట 663, ప్రచురణ నజారత్ ఇషాఅత్ రబ్వా).

మరొక కథనములో ఈ విధముగా గలదు: రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హ్రజత్ ఉమ్మే కుల్సూమ్ రజి మృతిపై ఇలా అన్నారు. ఒకవేళ నాకు మూడవ కుమార్తే ఉన్నచో ఆ కుమార్తేను కూడ నేను ఉస్మాన్ రజికు ఇచ్చి వివాహం చేసేవాడిని.
(అత్తబ్ఖాతుల్ కుబ్రా లి ఇబ్నే సఅద్, సంపుటి 3, పుట 32, ఉస్మాన్ బిన్ అఫ్ఫాన్, దారుల్ అహయా అత్తారాసుల్ అరబి, బెహ్రూత్ 1996).

హ్రజత్ ఇబ్నే అబ్బాస్ రజి ఇలా ఉల్లేఖించారు: రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒకచోట నుండి వెళ్ళుచుండగా అక్కడ హ్రజత్ ఉస్మాన్ రజి కూర్చొని ఉండడాన్ని చూశారు. ఆ సమయంలో తమ భార్య మరియు హుజూర్ (స) కుమార్తే హ్రజత్ ఉమ్మే కుల్సూమ్ మృతిని గుర్తుచేసుకొని హ్రజత్ ఉస్మాన్ రజి ఏడుస్తున్నారు. మరల కథకుడు ఇలా తెలిపారు: ఆ సమయంలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వెంట వారి ఇద్దరు మిత్రులు అనగా హ్రజత్ అబూబకర్ రజి, హ్రజత్ ఉమర్ రజిలు ఉన్నారు. ఆ సమయంలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం " ఓ ఉస్మాన్! నీవు ఎందుకు ఏడుస్తున్నావు?" అని అడిగి తెలుసుకోగా, అందుకు హ్రజత్ ఉస్మాన్ రజి " ఓ దైవ ప్రవక్త! సల్లల్లాహు అలైహి వసల్లం మీ అల్లుడిగా కొనసాగే భాగ్యం కోల్పాయాను అనే బాధతో ఏడుస్తున్నాను, ఎందుకనగా మీ ఇద్దరు కుమార్తెలు మృతి చెందారు కదా!" అని సమాధానం ఇచ్చారు. అందుకు హుజూర్ (స) " ఏడ్వకుము! నా ప్రాణాలు ఆధీనంలో ఉన్నటు వంటి దేవుని ప్రమాణం! ఒకవేళ నాకు వంద మంది కుమార్తెలు ఉండి, వారిలో ఒక్కొక్కరు మృతి చెందుచున్నను చివరికి వంద మందిలో ఒక్కరిని వదలకుండా ఒక్కొక్క కుమార్తె తరువాత మరొక కుమార్తే వివాహంను నీతోనే జరిపించేవాడిని" అని అన్నారు. (కంజూలే ఆమాల్, సంపుటి 13, పుట 21, కితాబు ఫజాయిలు ఫజాయిలస్సహాబ, ఫజాయిలు జున్నూరైన్ ఉస్మాన్ బిన్ అఫ్ఫాన్ హదీస్ 36201, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 2004).

మొత్తానికి ఇరువైపుల ప్రేమాభిమానాలను వ్యక్తపర్చు విధానం ఇది. హ్రజత్ ఉస్మాన్‌కు బాధ ఉండేది. వారికి ఉన్నటు వంటి బంధాన్ని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం కొనసాగించారు. పైగా ఈ బంధం కొనసాగుతుందనే నమ్మకాన్ని కల్గించారు. తదుపరి జుమాలో మిగిలిన ప్రస్తావన కొనసాగుతుంది.

నేను ముందుగా తెల్పినట్లుగా ప్రతి జుమాలో గుర్తుచేస్తున్నట్లుగా నేడు కూడ దుఆల వైపు శ్రద్ధ కల్పించుతున్నాను. అహ్మదీయులందరి కొరకు ప్రత్యేకించి పాకిస్తాన్‌లో ఉన్నటు వంటి వారి కొరకు దుఆలు చేయండి. వ్యతిరేకులు తమ వైపు నుండి తమ తమ శక్తి మేరకు తీవ్ర ఇబ్బందులకు గురి చేయుచున్నారు. కాని ఒక సర్వాధికారి ఉన్నాడనే విషయం వారికి తెలియదు. దేవుడు ఉన్నాడు, అతని అధికారమే చెల్లుబాటు అవుతుంది. వ్యతిరేకులను కూడ అల్లాహ్ తలా ఇరకాటంలో పడేస్తున్నాడు. అతడి ఇరకటంలో చిక్కిన తరువాత అక్కడి నుండి ఎవరు కూడ పారిపోలేరు. అల్లాహ్ తాలా వారికి తెలివిని ప్రసాదించుగాకా!, ఇకనైన వీరు తెలివిగా నడుచుకోవాలి. న్యాయబద్ధతతో వ్యవహరించాలి. అనవసరమైన దౌర్జన్యము, దుర్మార్గాలను వీడాలి. అదే విధముగా వివిధ ధీవులలో ఉన్నటు వంటి అహ్మదీయుల విశ్వాసం పటిష్టంగా ఉండడం కొరకు కూడ దుఆల చేయండి. అదే విధముగా ఇతర కొన్ని ప్రాంతాలలో కూడ వ్యతిరేకత కొనసాగుచున్నది. అల్లాహ్ తాలా అన్ని చోట్ల ఉన్నటు వంటి అహ్మదీయులందరిని సురక్షితముగా కాపాడుగాకా!.

నమాజ్‌ల తరువాత నేను కొన్ని పరోక్ష జనాజ నమాజ్‌లను కూడ చదివిస్తాను. నేను ఇప్పుడు వారిని గూర్చి ప్రస్తావించెదను. మొదటి ప్రస్తావన గౌ॥ మౌలానా సుల్తాన్ మహ్మూద్ అన్వర్ గారిది. వీరు నాజిర్ ఇస్లాహ్ వ ఇర్షాద్ మర్కజీయా మరియు నాజిర్ ఖిద్మతే దర్వేషాన్ మరియు నాజిర్ ఇస్లాహ్ వ ఇర్షాద్ రిష్తానాతగా సేవలందించారు. జనవరి 11వ తేదిన రబ్వాలో 88 సం॥ల వయస్సులో మృతి చెందారు. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్. వీరి తండ్రి గారి పేరు చౌద్రీ ముహమ్మద్ దీన్ కాగా, వీరి తల్లి పేరు రహ్మత్ బీబీ. వీరి తండ్రి గారు 1928లో హ్రజత్ ఖలీఫతుల్ మసీహుస్సాని రజి హస్తాలపై బైఅత్ అహ్మదియ్యత్‌లో చేరినారు. హ్రజత్ మౌలానా సుల్తాన్ మహ్మూద్ అన్వర్ గారు వీరి తండ్రిగారికి ఒక్కగానొక్క కుమారుడు. మౌలాన సుల్తాన్ మహ్మూద్ అన్వర్ గారు 8వ తరగతి వరకు చదువుకొని జీవిత సమర్పితమును చేస్తూ 1946వ సం॥లో మదర్స అహ్మదియ్య ఖాదియాన్‌లో చేరినారు. పాకిస్తాన్ ఏర్పడిన తరువాత వీరు అహ్మద్ నగర్‌లో ఉన్నటు వంటి జామిఅ అహ్మదియ్యలో ప్రవేశం పొంది 1952లో మౌల్వీ ఫాజిల్ పరీక్షలో ఉత్తీర్ణులైనారు. ఆ తరువాత 1956వ సం॥లో

| హదీస్ వాఖ్యములు | **"ఎవరైతే నాకు సలాంలు పంపుతారో వారికి సమాధానం ఇవ్వడం కొరకు అల్లాహ్ తాలా నా ఆత్మను తిరిగి పంపిస్తాడు. తద్వారా నేను వారి సలాంకు ప్రతి సలాంను పంపగలను"** (అబూ దావూద్, కితాబుల్ మనాసిక్) |
|---|---|

**SUFI AHMAD Sb. Jama'at Ahmadiyya Penugonda, Dist: West Godawari (Andhra Pradesh)**

**నూరుల్ ఇస్లాం శాఖ:**

**అహ్మదియ్య ముస్లిం జమాఅత్‌ను గూర్చి సరైన వివరాలు తెలుసుకోవడం కోసం మీరు ఈ క్రింది టోల్ ఫ్రీ నెంబర్‌ను సంప్రదించగలరు.**

**టోల్ ఫ్రీ నెంబర్: 1800 103 2131**

**సంప్రదించు సమయం: ప్రతిరోజు ఉదయం 08:30 నుండి రాత్రి 10:00 వరకు. (ప్రతి శుక్రవారం సెలవు).**


జామిఆ అహ్మదియ్య నుండి షాహిద్ డిగ్రిని పొందారు. వీరి వివాహం చౌద్రీ సయీదొద్దీన్ గారి కుమార్తే మహ్మూద భేగం గారితో జరిగింది. వీరి నిఖాను మౌలాన జలాలొద్దీన్ శంష్ గారు 1960 నాటి జల్సా సాలాన సందర్భములో ప్రకటించారు. వీరికి 4 కుమారులు, 2 కుమార్తేలు గలరు. వీరి కుమారులలో ఒకరైన హస్సాన్ మహ్హూద్ గారు జీవత సమర్పితులు. రబ్వీలోని తహ్రీకే జదీద్ కార్యాలయములో సేవలందిస్తున్నారు. మౌలాన సుల్తాన్ గారి మొదటి నియామకం గుజ్రాత్‌లో జరిగింది. ఆ తరువాత వారు మురబ్బి సిల్‌సిలా గా పాకిస్తాన్‌లోని అనేక ప్రాంతాలలో సేవలందించు భాగ్యమును పొందారు. 1974 నుండి 1978 వరకు వీరు ఘూనాలో కూడ సేవలందించారు. ఆ సమయంలో నేను కూడ అక్కడే ఉన్నాను. వీరు కూడ అక్కడే ఉన్నారు. వారు ఘూనాలో నిస్వార్ధముగా సేలందించడాన్ని నేను కూడ చూసాను. 1982 నుండి 1983 వరకు వీరు సెక్రటరి మజ్లిస్ కార్‌పర్దాజ్‌గా, 1983లో సదర్ మజ్లిస్ కార్‌పర్దాజ్‌గా సేవలందించారు. 1983 నుండి 1998 వరకు వీరు నాజిర్ ఇస్లాహ్ వ ఇర్షాద్ మర్కజీయాగా , ఆ తరువాత 2011 వరకు నాజిర్ ఖిద్‌మతే దర్వేషాన్‌గా, 2011 నుండి 2017 వరకు నాజిర్ రిష్తానాతగా సేవలందించారు. 2017లో అనారోగ్యమునకు గురి కావడం వలన వారు పదవి విరమణ పొందారు. వారికి ప్రచారం చేయు నేర్పు, ప్రజలతో సంభాషణలు చేయు విధానం, ఉపన్యాసం చేయు విధానం కూడ చాలా అద్భుతముగా గలదు. అనేక వర్గాలకు చెందిన వారితో, వారి పండితులతో విభేదిత సమస్యలపై సంభాషించునప్పుడు వారు బలమైన ఆధారాలను ఇచ్చేవారు. నేను తెల్పినట్లు చాలా గొప్ప ఉపన్యాసకులు. శ్రోతలను, అభిమానులను ఇట్టే ఆకట్టుకునేవారు. వారితో సేవలందించిన మురబ్బీలు కూడ మమ్ములను తమ తోడుగా తీసుకవెళ్ళేవారని ప్రస్తావిస్తుంటారు. ప్రతి ఒక్కరు మాతో చాలా ప్రేమాగ వ్యవహరించేవారని, స్వయముగా తహాజ్జుద్ మరియు ఇతర నమాజ్‌లను సల్పుతూ ఇతర జమాఅత్ సభ్యులను, మురబ్బీలను కూడ క్రమం తప్పకుండా నమాజ్‌లు సల్పాలని ప్రోత్సహించే వారు. వారికి ఖిలాఫత్ పట్ల ఉన్నటు వంటి ప్రేమాభిమానాలు, వినయవిధేయతలు అసాధారణ ప్రామాణికమును కల్గిఉన్నాయి. నాలుగవ ఖలీఫా కాలంలో వారు ఒక ఇబ్బందిలో చిక్కుకున్నారు. అయినా కూడ వారు ఆ కాలాన్ని పూర్తి విధేయతతో గడిపారు. ఒకరికి క్రింది స్థాయి అధికారిగా కొనసాగుతూ కూడ సేవలందించారు. ఆ సమయంలో ఒకరు వారితో ఈ విషయాన్ని గూర్చి " మీరు గతంలో ఉన్నత అధికారులుగా సేవలందించారు, ఇప్పుడు ఒక క్రింది స్థాయి అధికారిగా సేవలందిస్తున్నారు కదా! " అని అడుగగా, అందుకు వారు" ఎవరు ఏ స్థాయిలో ఏ విధముగా పనిచేయాలో ఖలీఫా గారికే బాగా తెలుసు, నేను జీవిత సమర్పితుడిని, ఒకవేళ వర్తమాన ఖలీఫాగారు ఊడ్చే పని చేయమని ఆదేశించినా కూడ నేను చేయుదును" అని సమాధానం ఇచ్చేవారు. ఈ విషయాన్ని కొందరు మురబ్బీలు మరియు వారి కుమార్తే కూడ వ్రాసారు. తరువాత కాలంలో అల్లాహ్ తాలాదయ వలన పరిస్థితులు వారికి అనుకూలముగా మారాయి. నా దృష్టిలో వారు చూపిన సంపూర్ణ విధేయతను అల్లాహ్ తాల స్వీకరించాడు. ఫలితముగా వారు మరల సదర్ అంజుమన్ అహ్మదియ్య సభ్యులుగా, నాజిర్‌గా కూడ కొనసాగారు. కరాచీఖిలో గాని, ఇతర ప్రాంతాలలో గాని మొత్తానికి వారు ఎక్కడ ఉన్నా కూడ అక్కడి అమీర్ గారికి పూర్తి స్థాయిలో సహకారాన్ని అందిస్తూ, విధయతకు ఉదాహరణగా నిలిచేవారు. అల్లాహ్ తాలా వారిని మన్నిస్తూ, వారిపట్ల కరుణా దృక్పథంతో వ్యవహరించుగాకా!, వారి సంతానానికి కూడ వారి సత్కార్యములను అలవర్చుకొను అదృష్టంను కల్పించుగాకా!, వీరు కొన్ని విజ్ఞాన సేవలను కూడ అందించారు. రచనలు చేశారు. కలిమా తయ్యిబా వైభవాన్ని స్థాపించడమే అహ్మదీయుల గుర్తింపు అనే పుస్తకాన్ని రచించారు. అదే విధముగా వారు " అల్లాహ్ తాలా, హజ్రత్ ముహమ్మద్ ముస్లఫా సల్లల్లాహు అలైహి వసల్లం, ఖుర్‌ఆన్ కరీం మరియు ఖాన కాబ" అనే శీర్షికపై కూడొక పుస్తకాన్ని రచించారు. ఆపై " అహ్మదియ్య జమాఅత్ జనాబ సమస్య" అనే శీర్షికపై ఒక కూడ పుస్తకాన్ని రచించారు. " ధర్మశాస్త్రాన్ని అమలు జరుపడంలో విపలమవడానికి గల కారణాలు" ప్రవక్తుత్వంను అవమానించు వారికి విధించు శిక్ష" అనే శీర్షికలపై కూడ రచనలు చేశారు. మొత్తానికి ఇవి వారి రచనలు. నేను ముందుగా తెల్పినట్లుగా విజ్ఞాన పరంగా కూడ సేవలందించారు. ఏ పని చేసిన ఆమోధయోగ్యముగా చేసేవారు. అల్లాహ్ తాలా వారి స్థాయిని, అంతస్తులను పెంచుగాకా! ఆమీన్.

రెండవ ప్రస్తావన మౌలాన ముహమ్మద్ ఉమర్ గారిది. వీరు కూడ గతంలో నాజిర్ ఇస్లాహ్ వ ఇర్షాద్ మర్కజీయ ఖాదియాన్‌గా సేవలందించారు. వీరు పి.కే ఇబ్రాహీం గారు కుమారులు. జనవరి 12వ తేదిన 87 సంవత్సరాల వయస్సులో మృతి చెందారు. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్. మృతులు కేరళాకు చెందినవారు. వీరి తండ్రి గారైన ఇబ్రాహీం కుట్టిగారు జమాఅత్‌ను తీవ్రముగా వ్యతిరేకించేవారు, శత్రువుగా ఉండేవారు. మౌలానా గారు జన్మించుటకు 10 సంవత్సరాలకు ముందు మౌలాన గారి తండ్రి తమ వ్యాపారం నిమిత్తం ముంబాయికి వెళ్ళారు. ఆ కాలంలో ముంబాయిలో చాలా మంది అహ్మదీయులు వ్యాపారాలు చేసేవారు. అలా ముంబాయిలోని మాలాబార్ వంశానికి చెందిన అహ్మదీయులతోనే వారికి పరిచయం ఏర్పడింది. అహ్మదియ్య సిద్ధాంతాలను గూర్చి సంభాషించుకునేవారు. 1924వ సం॥లో హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాని రజియల్లాహు అన్‌హు ముంబాయికి పర్యటనకు వెళ్ళినప్పుడు వారు హుజూర్ గారి హస్తాలపై బైఅత్ చేసి అహ్మదియ్య జమాఅత్‌లో చేరు అదృష్టమును పొందారు. ఆ తరువాత వారు ఖాదియాన్‌ను సందర్శించుకొను భాగ్యమును కూడ పొందారు.

మౌలానా ఉమర్ గారు 1954 సం॥లో ఖాదియాన్‌కు వచ్చారు. దేశ విభజన తరువాత అప్పటి వరకు మరల మదర్స అహ్మదియ్యను పున: ప్రారంభించారు. కావున 1955 లో వారు మదర్స అహ్మదియ్యాలో ప్రవేశం పొందారు, 1961లో వారు పంజాబ్ యునివర్సిటి నుండి మౌల్వీ ఫాజిల్ పరీక్ష ఉత్తీర్ణులైన తరువాత ఒక సంవత్సరం పాటు మదర్స అహ్మదియ్యలోనే ఉపాధ్యాయులుగా కొనసాగారు. విద్యార్థి దశలో ఉన్నప్పుడే వారికి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి అనుచరులు భాయి అబ్దుర్రహ్మాన్ ఖాదియాన్ గారి కోరిక మేరకు వారి ఇంట్లో మౌలానా గారికి సుమారు ఒక సంవత్సరం పాటు ఖుర్‌ఆన్ కరీం పారాయణం చేసి వినిపించే భాగ్యము లభించినది. 1962 నుండి ప్రచార మైధానంలో సేవలందించు భాగ్యమును పొందారు. భారత దేశములోని పెద్ద పెద్ద నగరాలలో వారు సేవలందించారు. ఒక సఫలీకృత ముబల్లిఘ్‌గా సేవలందించేవారు. ప్రచార సమావేశాలలో వారు ఉపన్యసించేవారు. యాద్గీర్ చర్చావేధికలో కూడ వారు పాల్గొన్నారు. హజ్రత్ ఖలీఫతుల్ మసీహుర్రాబెహ్ రహ్మహుల్లాహ్ గారి ప్రత్యేక మార్గదర్శకాలతో కోయంబత్తూర్‌లో నిర్వహించబడిన 9 రోజుల చర్చావేధికలో కూడ చాలా ముఖ్య పాత్రను పోషించారు. ఈ సమావేశాలకు కేంద్ర ప్రతినిధులుగా మౌలానా దోస్తు ముహమ్మద్ షాహిద్ గారు మరియు హాఫిజ్ ముజఫ్ఫర్ గారు కూడ పాల్గొన్నారు.

హజ్రత్ ఖలీఫతుల్ మసీహుర్రాబేహ్ రహ్మహుల్లాహ్ తాలా గారు మౌలానా గారి సేవలను ప్రశంసిస్తూ ఒక జుమా ప్రసంగంలో ఈ విధముగా తెలిపారు: కొన్ని ప్రాంతాలలో కేవలం ఒకే ఒక వ్యక్తి, పూర్తి బాధ్యలను ఒంటరిగా, వెను వెంటనే నిర్వహిస్తున్నారు. అనువాదం చేస్తూ అనగా జుమా ప్రసంగాలను అనువాదిస్తూ వెంటనే అధిక సంఖ్యలో ప్రచురిస్తూ సభ్యులకు అందజేయడం జరుగుతుంది. ఇలాంటి ప్రాంతపు అహ్మదీయుల ప్రామాణికం దేవుని కృప వలన చాలా ప్రగతి పథంలో కొనసాగుచున్నది. ఎందుకనగా వారికి వెంటనే ఖలీఫాగారి జుమా ప్రసంగం చేరుకుంటుంది. తద్వారా జమాఅత్ సభ్యులందరికి ఏమి జరుగుతుందో అర్థమవుతుంది. దక్షణ భారత దేశంలో ఉర్దూ అర్థం చేసుకోలేని మన జమాఅత్ సభ్యులు ఉన్నారు. అక్కడ మౌల్వీ మహమ్మద్ ఉమర్ గారు ముబల్లిఘ్ సిల్‌సిల్‌గా సేవలందిస్తున్నారు. అల్లాహ్ తాలా వారికి అనువాదం చేయు ఆసక్తిని కల్పించాడు. ఇటు వారి చెవుల వరకు వినపడగానే వెంటనే వారు అటు అనువాదం చేస్తుంటారు. ఆపై జమాఅత్ సభ్యులందరి వరకు చేరవేస్తుంటారు. చాలా కృషి చేస్తున్నారు. సుమారు ఒక సంవత్సరం వరకు ఫలస్తీన్‌లో కూడ సేవ చేయు భాగ్యము వారికి లభించినది. పవిత్ర ఖుర్‌ఆన్ మరియు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి అనేక పుస్తకాలను, సంచికలను మలియాళం, తమిళ భాషలోకి అనువాదం చేయు అదృష్టాన్ని పొందుతున్నారు. 2007లో నేను వారిని నాజిర్ ఇస్లాహ్ వ ఇర్షాద్ మర్కజీయగా, ఆ తరువాత ఎడిషనల్ నాజిర్ ఇస్లాహ్ వ ఇర్షాద్ తాలీముల్ ఖుర్‌ఆన్ వఖ్ఫేఆర్జిగా , ఆ తరువాత నాయబ్ నాజిర్ ఆలాఆ గా నియమించినప్పుడు ఎంతో ఉత్తమముగా వారు సేవలు అందించారు. మదర్స అహ్మదియ్య నుండి విధ్యాభ్యాసం పూర్తి చేసుకున్న తరువాత వారికి మొత్తం మీద 53 సంవత్సరాల పాటు సేవచేయు భాగ్యము లభించినది. వారి గుర్తుగా నలుగురు కుమార్తెలు, అల్లులు, మనుమలు, మనుమరాల్లు, ముని మనుమనులు ముని మనుమరాల్లు ఉ



న్నారు. జమాఅత్‌కు సేవ చేయాలనే ఆకాంక్ష ఉండేది. కుటుంబ సభ్యులతో ప్రయాణం చేసిన సందర్భములో కూడ వీరు జమాఅత్ కార్యక్రమాలు ప్రత్యేకించి అనువాదం వంటి సేవలో నిమగ్నమైపోయేవారు.

శ్రీలంక నుండి జాతీయ నాయకులు ఈ విధముగా వ్రాస్తున్నారు: హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాలిస్ రహ్మహుల్లాహ్ గారి శుభప్రదమైన నాయకత్వంలో మౌలాన గారు మొదటి సారిగా మర్కజీ ముబల్లిఘ్‌గా అల్లాహ్ తాలా అనుగ్రహం వలన 1978లో వచ్చినప్పుడు అసాధారణముగా జమాఅత్‌లో ఒక నూతన ఉత్తేజం మరియు ఆధ్యాత్మిక ఉత్సాహంతో సంస్కరణలు, పవిత్ర మార్పులు చోటు చేసుకున్న ఆ కాలం శ్రీలంక యొక్క జమాఅత్ చరిత్రలో సువర్ణ అక్షరాలో స్థిరస్థాయిగా నిలిచిపోతుంది. మౌలానా గారు ఆ దేశంలో ఎన్నో విలువైన సేవలను అందించారు. 1994 సం॥లో కొలంబో నగరంలో రామక్రిష్ణా పేరుగల పెద్ద ప్రాంగణంలో మౌలానా గారు శాంతి, ఐక్యమత్యం అనే శీర్షికపై ఎంతో గొప్పగా ఉపన్యాసం చేశారు. ఆ ఉపన్యాసాన్ని వినడానికి సుమారు 400ల మంది పాల్గొన్నారు. రామక్రిష్టా సదుస్సుకు చెందిన ముఖ్య నాయకులు, జాతీయ నాయకులు, దేశ హైందవ సంస్కృతి, సాంప్రదాయాల మంత్రివర్యులు గౌరవనీయులైన దేవరాజ్‌గారు మౌలానా గారి ఉపన్యాసంను విని చలించిపోయారు. ఆపై చాలా గొప్పగా కొనియాడారు. ఎందుకనగా మౌలానా గారు ఆ ఉపన్యాసంలో భవగ్దీతలోని సూక్తులను చదివి వినిపిస్తూ, ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి సత్యమును నిరూపించారు. అందుకే వారి ఆ చారిత్రాత్మక ఉపన్యాసం నేటికి వారిలో ఆమోదయోగ్యముగా ఉన్నది. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి నాలుగు పుస్తకాలను తమిళ భాషలో అనువాదం చేశారు. వివిధ శీర్షికల పేరుతో 7 పుస్తకాలను స్వయముగా వారు తమిళ భాషలో వ్రాసారు. తమిళనాడు రాష్ట్రంలో సమాధాన వాజి అనే పేరుతో ఒక సంచికను ప్రారంభించి చాలా కాలం వరకు ఇతర రాష్ట్రాల నుండి ప్రచురించేవారు. అల్లాహ్ తాలా మృతుని స్థాయిని అంతస్తులను పెంచుగాకా!, వారి పట్ల కరుణా, దయా చూపించుగాకా!, వారి సంతానికి కూడ సంపూర్ణ స్థాయిలో జమాఅత్ పట్ల అంకిత భావంతో సేవ చేయు భాగ్యమును కల్పించుగాకా!.

మూడవ ప్రస్తావన గౌ॥ హబీబ్ అహ్మద్ మురబ్బీ సిల్‌సిలా గారిది. వీరు ముహమ్మద్ ఇస్మాయిల్ ఫ్యాక్టరీ రబ్వా గారి కుమారులు. వీరు డిసంబర్ 25వ తేదినా ఇస్లామా బాద్‌లో గుండేపోటుతో 64 సంవత్సరాల వయస్సులో మృతి చెందారు. ఇన్నాలిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్. వీరు 1979లో జామిఅలో ఉత్తీర్ణత పొందారు. ఆ తరువాత పాకిస్తాన్‌లోని వివిధ ప్రాంతాలలో వారికి సేవ చేయుభాగ్యము లభించినది. 1989 నుండి 2003 వరకు నైజీరియాలో కూడ సేవలందించు భాగ్యమును పొందారు. ఆ మధ్య కాలంలోనే అనగా సెప్టెంబర్ 1998 నుండి అక్టోబర్ 2000 వరకు అమీర్ మరియు మిష్నరీ ఇంచార్జ్ నైజీరియాగా సేవలందించు భాగ్యమును పొందారు. విధేయత, వినమ్రతలతో సేవలందించు భాగ్యమును పొందారు. కార్యాలయ బాధ్యతలే కాకుండా వీధులలో శిక్షణ తరగతుల కార్యక్రమములో కూడ విశేష సేవలందించారు. వీరి గుర్తుగా వీరి శ్రీమతితో పాటు ముగ్గురు కుమార్తెలు, ఇద్దరు కుమారులు ఉన్నారు. అల్లాహ్ తాలా వారి పట్లకూడ దయా కరుణా స్వభావంతో వ్యవహరించు గాకా!, వారి సంతానానికి కూడ అంకిత భావంతో జమాఅతో ముడిపడి యుండే భాగ్యమును కల్పించుగాకా!

ప్రస్తావించబడు నాలుగవ జనాజ గౌ॥ బదరుజ్జమాన్ గారిది. వీరు కొంత కాలంగా యుకేలోని వకాలతే మాల్‌లో సేవలందిస్తున్నారు. జనవరి 3వ తేదినా వీరు మృతి చెందారు. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజీవూన్. ఎంతో స్వచ్ఛత, అంకిత భావంగల సేవకులు. వీరు 1944లో అమృతసర్‌లో జన్మించారు. వీరు జన్మ:తా అహ్మదీయులు. వారు ప్రభుత్వ ఉధ్యోగం చేస్తున్న సమయంలోనే కోయిటాకు జిల్లా ఖాయిదా సేవలందించు భాగ్యము లభించినది. ఆ తరువాత బులిచిస్తాన్ జిల్లాకు నాజమ్‌గా సేవలందించారు. వారిపై 1986లో ఒక జమాఅత్ పరంగా వ్యాజ్యము కూడ మోపబడింది. ఫలితముగా వారు దైవ మార్గ ఖైధీలుగా పేరొందారు. 1995 నుండి 1999 వరకు వకాలతే మాల్ అవ్వల్ రబ్వాగా సేవలందించారు. ఆ తరువాత లండన్‌కు వచ్చారు. రఖీమ్ ప్రెస్‌లో ఆ తరువాత ఎడిష్నల్ వకాలతే మాల్ లండన్‌గా కూడ వారికి సేలందించు భాగ్యము లభించినది. అల్లాహ్ తాలా వారిని కూడ తమ కరుణా, కృపా కటాక్షాలతో కరుణించుగాకా!, వారి స్థాయిని అంతస్తును పెంచుగాకా! (ఆమీన్).

ప్రస్తావించబడు జనాజ గౌ॥ మన్సూర్ అహ్మద్ తాసీర్ గారిది. వీరు మౌల్వీ ముహమ్మద్ నయీమ్ అహ్మద్ మురబ్బీ గారి కుమారులు. వీరు నజారత్ అమూరే ఆమా రబ్వాలో ఎహ్‌తిసాబ్ శాఖలో సేవకులుగా పని చేసేవారు. ఇక్కడ వారి కుమారుడి వద్దకు వచ్చారు. డిసంబర్ 30వ తేదిన 70 సం॥ల వయస్సులో మృతి చెందారు. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్. వారు జీవితంలో సుమారు 25 సంవత్సరాల వరకు వివిధ శాఖలకు చెందిన కార్యాలయాలలో సేవలందించు భాగ్యమును పొందినారు. ఎంతో ఆప్యాయతతో కలిసేవారు, అభిమానం గల వ్యక్తిత్వం కల్గినవారు. ఖిలాఫత్ పట్ల అమితమైన అభిమానం గలవారు. ఇతరులను కూడ ప్రోత్సహించేవారు. సహనం, వివేకంతో సమస్యలను పరిష్కరించే వారు, సాధారణగా సమస్యత్మాక అంశాలను వారికే అప్పగించేవారు. కొన్ని సందర్భాలలో ఇరు పక్షాల వారు కోపంతో, రాగద్వేశాలతో కార్యాలయాలకు వచ్చేవారు. కాని వారు మాత్రం ప్రేమతో వారి కోపాన్ని దూరం చేసి పంపేవారు. వారికి జమాఅత్ సేవ పట్ల ఎంత ఆసక్తి ఉండేదనగా, వారి శ్రీమతి ఇలా వ్రాసారు: వారి కుమార్తే డాక్టర్ ఫారిఅ మన్సూర్ వలీమా రోజు ఉదయం వేళ సిద్ధమై కార్యాలయానికి బయలుదేరారు. అందుకు వారి శ్రీమతి వారితో పెళ్ళి ఇళ్ళు ఇది. కావున ఈ రోజు సెలువు పెట్టండి అని కోరగా, అందుకు వారు విందు మధ్యాహ్నం రెండు గంటలకు కదా! అప్పటి వరకు సమయాన్ని ఎందకు వృధా చేయాలి? ఇప్పుడు నేను కార్యాలయానికి వెళ్ళుచున్నాను, సమయానికి వస్తాను అని సమాధానం ఇచ్చారు. తమ ఉన్నత అధికారులతో గౌరవ మర్యాదలతో వ్యవహరించేవారు. ఏదేని విషయంలో భిన్న అభిప్రాయాలు ఉన్నచో మర్యాదను దృష్టియందుంచుకొని తమ అభిప్రాయమును తెలియజేసేవారు. వారి జ్ఞాపకార్థం వారి శ్రీమతి రక్షందా గారు, ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తేలు ఉన్నారు. అల్లాహ్ తాలా వారితో కూడ కృపా, కరుణలతో వ్యవహరించుగాకా!.

వీరు నాకు బాల్యం నుండే తెలుసు. నాతో పాటు చదువుకునేవారు, వీరిలో ఎక్కువగా మంచితనమే కనిపించేది, ఎల్లప్పుడు నవ్వుముఖము, హస్యాస్వభావంను కల్గి ఉండేవారు. కోపము ఏ మాత్రం వచ్చేది కాదు. ఏ మాత్రం గోడవ పడేవారు కాదు. వారిలో ఈ గుణగణాలన్ని చివరి వరకు ఉన్నాయి. వాటి వలనే వీరు ప్రజలలో సమస్యల పరిష్కారపు ఉన్నత వ్యక్తిగా ప్రధాన పాత్రను పోషించసాగారు.

ప్రస్తావించబడుచున్న మరొక జనాజ గౌ॥ డాక్టర్ ఉబైదీ ఇబ్రాహీం ముహాంగా గారిది. వీరు తంజానియాకు చెందిన వారు. డిసంబర్ 9వ తేదినా 73 సంవత్సరాల వయస్సులో మృతి చెందారు. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్. వైద్య రంగపు శాఖలో మెక్రేర విశ్వవిద్యాలయంలో ప్రవేశం పొందారు. అల్లాహ్ తాలా అనుగ్రహం వలన తూర్పు ఆఫ్రికాలోనే మొదటి అహ్మదియ్య డాక్టర్‌గా గౌరవాన్ని పొందారు. డాక్టర్ గారు తమ యుక్త వయస్సులోనే బైఅత్ చేయు భాగ్యమును పొందారు. పాఠశాల దశలో నుండే ఆధ్యాత్మిక విషయాలు, కార్యక్రమాలలో పాల్గొనే వారు. పేరుగాంచిన ఇస్లామీయ ఉలమాలు అహ్మదియ్య జమాఅత్‌పై అసంఖ్యాకముగా ఆరోపణలు చేయడం వలన అహ్మదియ్య జమాఅత్‌ను గూర్చి తెలుసుకోవాలనే కుతూహలం వారికి కల్గింది. ఆ సమయంలోనే వారు అక్కడి ముబల్లిఘ్ గారైన షేక్ అబుల్ తాలిబ్ సాంది గారిని కలుసుకున్నారు. పైగా వారు వీరి బంధువులు కూడ. వారితో ఈ ఆరోపణలను గూర్చి చర్చించినప్పుడు షేక్ గారు అట్టి ఆరోపణలకు కేవలం మాటపూర్వకముగా సమాధానము ఇవ్వడమే గాకుండా వారికి జమాఅత్ ప్రచురించిన సవాహేలి భాషలోని పవిత్ర ఖుర్‌ఆన్ మరియు ఇతర పుస్తకాలను అందించారు. ఆ పుస్తకాలను చదివిన తరువాతయే డాక్టర్ గారు బైఅత్ చేశారు. అల్లాహ్ తాలా అనుగ్రహం వలన వారు తమ బైఅత్ వాగ్దానంను వారి చివరి క్షణాల వరకు నెరవేర్చుతూ వచ్చారు. ఎల్లప్పుడు అన్ని వర్గాలకు చెందిన వారికి ఇస్లాం మరియు అహ్మదియ్య జమాఅత్‌కు చెందిన సందేశాలను అందించడంలోనే నిమగ్నమయ్యేవారు. ప్రచారం చేయాలనే కుతూహలం వారి మనస్సులో ఉండేది. అందుకే వారు అహ్మదీయులలో మరియు అహ్మదీయేతరులలో సుపరిచితులే. వారు తమ సంచిలో జమాఅత్ పుస్తకాలను, సంచికలను ఇతర ప్రాంతాలకు తీసుకొని వెళ్ళి అమ్ముకొని వచ్చేవారు. అందుకు ప్రజలు మీరు డాక్టరై ఉండి ఇలా పుస్తకాలను అమ్మడం ఏమిటి? అని ప్రశ్నించేవారు. అందుకు వారు ఎంతో సంతోషంతో " నేను ఆసుపత్రిలో ఉన్నప్పుడు ప్రజల శారీర అవయవాలకు వైద్యం చేస్తుంటను. కాని తరువాత సమయంలో నేను ఆత్మకు వైద్యం చేస్తుంటాను, ఈ రెండింటిని వేరు చేసి చూపలేము, వీటిలో ఏ ఒక్కటిని తక్కువ చేసి చూడలేము అని సమాధానం ఇచ్చేవారు. ఖిలాఫత్ పట్ల అసాధారణమైన అభిమానం, గౌరవం ఉండేది. పిల్లలను పూర్తిగా ఇస్లాం పద్ధతి ప్రకారం పెంచారు. విద్యాభ్యాసం, క్రమశిక్షణల వైపు చాలా శ్రద్ధను కల్పించారు. ఇంట్లో పిల్లలతో కలసి సామూహిక నమాజ్‌ను సల్పుచుండేవారు. ఇంట్లో ఒక గ్రంథాలయాన్ని ఏర్పాటు చేసుకున్నారు. ఆ గ్రంథాలయంలో ఇతర విజ్ఞాన పుస్తకాలతో పాటు జమాఅత్ పుస్తకాలను ప్రోగు చేసుకున్నారు. తమ పిల్లలు అహ్మదియ్యత్ అనగా స్వచ్ఛమైన ఇస్లాంపై స్థిరముగా నిలకడగా ఉండాలని ప్రతి రోజు దుఆ చేసేవారు. ఇతరులను కూడ దుఆ చేయమని వేడుకునేవారు, జమాఅత్‌తో ముడిపడి ఉండేవారు, వారి పిల్లలందరు కూడ జమాఅత్‌తో అనుసంధానమై ఉన్నారు. వారి తల్లిదండ్రుల వలే వారి పిల్లలు కూడ మంచి స్వభావం గలవారు. అల్లాహ్ తాలా ఎల్లప్పుడు వారిని జమాఅత్‌తో అనుసంధానం చేయుగాకా!, వారి తల్లిదండ్రుల దుఆలను మరియు వారి ఆకాంక్షలను నెరవేర్చువారిని చేయుగాకా!, అల్లాహ్ తాలా డాక్టర్ గారిని కూడ తన కృపా, కరుణలతో సత్కరించుగాకా, వారి స్థాయిని పెంచుగాకా! (ఆమీన్)

ప్రస్తావించబడుచున్న మరొక జనాజ దీన్ ముహ్మద్ నంగ్లి దర్వేష్ ఖాదియాన్ గారి శ్రీమతి సుఫ్రా భేగం గారిది. వీరు జనవరి 6వ తేది 85 సంవత్సరాల వయస్సులో పరమపదించారు. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్. వీరు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి అనుచరులు హజ్రత్ హకీం ముహమ్మద్ రంజాన్ రజియల్లాహ్ అన్‌హు గారి కుమార్తే. క్రమం తప్పకుండా నమాజ్‌లు సల్పుతూ, ఉపవాసాలను కొనసాగించేవారు, క్రమం తప్పకుండా తహజ్జుద్

EDITOR
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9876332272
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: mdakbar1451@gmail.com

REGISTERED WITH THE REGISTERAR OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL / 2016 / 68817

Weekly **BADAR** Qadian **బదర్**
Qadian- 143516, Distt: Gurdaspur (Pb.) INDIA తెలుగు వార పత్రిక
POSTAL REG NO GDP-38/2020-2022, Vol. 6. Thursday, 18–25, MAR 2021 Issue No. 11–12.

MANAGER
SHAIKH MUJAHID AHMAD
Mobile. : +91 99153 79255
e-mail:managerbadrqnd@gmail.com
website:www.akhbarbadrqadian.in
www.alislam.org/badr

ANNUAL SUBSCRIPTION:Rs.500/- (Per Issue: 9/- ) (WEIGHT: 20-50, grms / issue)

నమాజ్‌ను సల్పేవారు. ఆతిథ్య మర్యాదలు చేసేవారు, సహన శీలురాలు, కృతజ్ఞతురాలు, శ్రమజీవి.సానుభూతి పరురాలు, అనేక విశిష్టతలను కల్గిన వ్యక్తిత్వం గలవారు, ఖిలాఫత్ పట్ల అమితమైన అభిమానం గలవారు. ఎన్నో సంవత్సరాల వరకు లజ్నా ఇమాఉల్లాహ్‌లో సెక్రటరి ఖిద్మతే ఖల్ఖ్‌గా సేవలందించు భాగ్యమును పొందారు. మృతులు వసియ్యత్ చేశారు. వారి జ్ఞాపకార్థం ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు గలరు. వారి ఒక కుమారుడికి 40 సంవత్సరాల వరకు జమాఅత్‌కు సేవ చేయు భాగ్యము లభించినది. మరొక కుమారుడు మునీరొద్దీన్ ప్రస్తుతం నజామత్ తామిరాత్ ఖాదియాన్‌లో సేవకుడిగా పని చేస్తున్నారు. అల్లాహ్ తాలా మృతురాలిని తన కరుణా, కృపలతో సత్కరించుగాకా!, వారి సంతానానికి వారి సద్గుణములను అలవర్చుకొను భాగ్యమును కల్పించుగాకా! (ఆమీన్).

ప్రస్తావించబడు మరొక జనాజ గౌ॥ చౌద్రీ కరామతుల్లాహ్ గారిది. వీరు డిసంబర్ 26వ తేదినా 95 సంవత్సరాల వయస్సులో మృతి చెందారు. ఇన్నాలిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్. మృతులు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి అనుచరులైన హజ్రత్ చౌద్రీ షా దీన్ ఘటియాలియా గారి మనుమడు. వీరు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారు సియాల్కోట్‌కు విచ్చేసిన సమయంలో బైఅత్ చేయు భాగ్యమును పొందారు. మృతులు నిస్వార్థజీవులు, అమితముగా అభిమానించేవారు. పేదల పెన్నిది, అభాగ్యుల ఆధారం, ఎల్లవేళల కృతజ్ఞాత భావం గల స్వచ్ఛమైన మనస్సును మహారాజులు.

వారి కుమారుడు సుహైల్ గారు ఈ విధముగా వ్రాసారు: ఆతిథ్య లక్షణం వారిలో అధికముగా కనిపించేది. ప్రత్యేకించి జీవిత సమర్పితులు జమాఅత్ పర్యటణలపై బదీన్ సింద్ ప్రాంతాలకు వచ్చినప్పుడు వారు నిర్మొహమాటంగా ఆతిథ్య మర్యాదలు చేయడం మనకు అధికముగా కనిపించేది. వారికి ఫుర్ఖాన్ సైన్యంలో కూడ సేవలందించు భాగ్యము లభించినది. 1983 నుండి 2018 వరకు అల్ ఫజల్ ఇంటర్నేషనల్ కార్యాలయంలో స్వచ్ఛందముగా సేవలందించేవారు. తమ ఇంటిని మొదటి నుండి జమాఅత్ ప్రోగ్రాముల కొరకు అంకితం చేశారు. ప్రస్తుతం వారు ఉంటున్న ఇంటిలో కొంత భాగాన్ని కూడ నమాజ్ సెంటర్ కోసం అంకితం చేశారు. వారి కుమార్తేలు కూడ సేవలందిస్తున్నారు. వారి కుమారుడు కూడ జమాఅత్‌కు సేవలందిస్తున్నాడు. వారి కుమార్తెల కొడుకులలో ఒకరు ఫర్హాద్ అహ్మద్ మురబ్బి సిల్‌సిలా యుకేలోని ప్రెస్ అండ్ మీడియాలో సేవలందిస్తున్నారు. అల్లాహ్ తాలా మృతిన్ని కరుణా కృపలతో సత్కరించుగాకా!, వారి సంతానానికి వారి సత్కార్యలమును కొనసాగించు భాగ్యమును కల్పించుగాకా!. (ఆమీన్).

ప్రస్తావించబడుచున్న జనాజ చౌద్రీ మునవ్వర్ అహ్మద్ ఖాలిద్ జర్మనీ గారిది. వీరు ఆగష్టు 20వ తేది, 2020లో 85 సంవత్సరాల వయస్సులో మృతి చెందారు. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్. మృతుడు జమాఅత్ వ్యవస్థతో చాలా పటిష్ట అనుబంధాన్ని కల్గి ఉండేవారు, శిక్షణ, ప్రచార కార్యక్రమాలలో పూర్తి ఉత్సాహంతో పాల్గొనేవారు. జర్మనీలో వివిధ సమయాలలో సదర్‌గా, జనరల్ సెక్రటరి ఖిద్మతే ఖల్ఖ్‌గా సేవలందించు భాగ్యమును పొందారు. అన్సారుల్లాహ్ ఉపశాఖలో కూడ అనేక రకాల పదవులలో సేవలందించారు. ఇవియే గాకుండా వీరు పాకిస్తాన్‌లో ఉన్నప్పుడు కూడ అక్కడ తహ్‌రీకే జదీద్ భూముల పర్యవేక్షణకై మేనజర్‌గా సేవలందించు భాగ్యమును పొందారు. ఖిలాఫత్ పట్ల చాలా స్వచ్ఛమైన అభిమానం ఉండేది. మృతులు వసియ్యత్ కూడ చేశారు. వారి జ్ఞాపకార్థం వారి భార్యతో పాటు 5గురు కుమారులు, 6 కుమార్తెలు ఉన్నారు.

ప్రస్తావించబడుచున్న మరొక జనాజ బంగ్లాదేశ్‌కు చెందిన పదవి విరమణ పొందిన మురబ్బి సిల్‌సిలా అహ్మద్ సాధిఖ్ తాహిర్ మహ్‌మూద్ గారి శ్రీమతి నసీరా భేగం గారిది. వీరు 27 మరియు 28 నవంబర్ మధ్య రాత్రి పరమపదించారు. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్. మృతురాలు మాజి నేష్నల్ అమీర్ గారైన గౌ॥ మౌల్వీ ముహమ్మద్ గారి కుమార్తే. మృతురాలు నమాజ్‌లను క్రమం తప్పకుండా సల్పేవారు, ఉపవాస దీక్షలను పాటించేవారు, దుఆలు చేసేవారు, ఆతిథ్య మర్యాదలు చేసేవారు, సహన శీలురాలు, కృతజ్ఞతురాలు, ఒక పవిత్రమైన మహిళ. రమజాన్ మాసంలో క్రమం తప్పకుండా ఖుర్‌ఆన్ పారయణంను పూర్తి చేసేవారు, ఇవియే గాకా అనేక విశిష్ట లక్షణాలు కూడ గలవు. పుణ్యాత్మురాలు. అల్లాహ్ తాలా మృతురాలితో పట్ల కరుణా, కృపలను సత్కరించుగాకా!, వారి స్థాయిని పెంచుగాకా!.

ప్రస్తావించబడుచున్న జనాజ రఫిఉద్దీన్ బట్ గారిది. వీరు డిసంబర్ 6వ తేదిన 92 సంవత్సరాల వయస్సులో మృతి చెందారు ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్. వీరు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి అనుచరులైన హజ్రత్ మౌల్వీ ఖైరొద్దీన్ గారి కుమారులు. అల్లాహ్ తాలా అనుగ్రహం వలన వారు యుక్త వయస్సులోనే వసియ్యత్ చేయు భాగ్యమును పొందారు. అనేక ప్రాంతాలలో జమాఅత్‌కు సేవలందించారు. నర్వాల్ జిల్లాకు చెందిన బదు ముల్హికి సదర్ జమాఅత్‌గా అమీరే హల్కాగా కూడ సేవలందించారు. వాకెంట్ జమాఅత్‌కు సదర్‌గా కూడ ఉన్నారు. దైవ మార్గపు ఖైధి గౌరవాన్ని కూడ పొందారు. వీరి గుర్తుగా నలుగురు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. వారి ఒక అల్లుడు నసీం అహ్మద్ గారు నైజీరియాలో ముబల్లిఘ్‌గా సేవలందిస్తున్నారు. అల్లాహ్ తాలా మృతున్ని తన కరుణా, కృపలతో సత్కరించుగాకా!,

అల్లాహ్ తాలా ఈ మృతులందరి స్థాయిని పెంచుగాకా!, తమ ప్రియమైన వారి సన్నిధిలో చోటును ప్రసాదించుగాకా!. నేను ముందుగా తెల్పినట్లుగా నమాజ్‌ల తరువాత వీరందరి పరోక్ష జనాజ నమాజ్‌ను చదువిస్తాను.

---

(8వ పేజి తరువాత) గాక ఉపవాసమును మాత్రమే పాటింతురని మిమ్ము ఉపవాసమునకు గురి చేయు ఉద్దేశ్యము అల్లాహ్‌కు లేదు. హజ్‌ను గూర్చి ఇట్లు నుడివెను: ఇది తిరగబడు ఆలోచనలను ఆపి, పరస్పర జగడములను రూపుమాపును. అనగా హజ్ తిరుగుబాటు తనమును, వ్యసనమును, దౌష్ట్యములను, కలహాలు దూరము చేయు సాధనము. ” జకాత్‌ను గూర్చి ఇట్లు గలదు: **“కుజ్ మిన్ అమ్వాలిహిమ్ సదకాతిన్ తుతహ్హిర్‌హుమ్ వతు జక్కిహిమ్ బిహీ”** దానము వ్యక్తిత్వమును పరిశుద్ధ పరుచుటకు, హృదయము ఆలోచనలకు పవిత్రత నొసంగుటకు నిర్ణయించబడినది, పై ఫలితములు రానిచో మీ దానము, మీ హజ్ కేవలము ప్రదర్శనములే, కావున మీరు ప్రార్ధనలు సలుపుము, ఉపవాస వ్రతమును నిర్వర్తించుము, దానములు చేయుము, హజ్ ఒనరించుము కాని వాటి ఫలితములు వచ్చినప్పుడు మాత్రమే అవి స్వీకరించ బడును. మీరు దౌష్ట్యమును, నిరాకరణను వదిలివేయుము. అల్లాహ్‌కు బయపడుము. అబద్దము, మోసము, దుర్మార్గము, జగడముల నుండి దూరముండుము. వ్యక్తిగత, జాతియ పరిశుద్ధత, హృదయ పవిత్రత మీకు లభించవలెయును. ఈ ఫలితము కల్గని వానిని నేను నా సంఘము లోని వాడు కాడని నిర్ధారింతుననిరి. సారంశమును పొందుట అల్లాహ్ ఉద్దేశ్యమని ఇస్లాం ఏఒక్క ఆదేశము కూడ అవివేకముది కాదని, అల్లాహ్ కన్నులకు కనిపించడు గాని, హృదయమునకు కనిపించునని, అల్లాహ్‌ను చేతులతో స్పర్శించలేము కాని, ప్రేమా భిమానాలతో స్పర్శించగలమని పలికిరి. ధర్మ ఉద్దేశ్యము జ్ఞానవయవాలను అదుపు చేయుట కాదు, హృదయమును, ఆలోచనా సరళిని పరిశుద్ధ పరుచుకొని అల్లాహ్‌ను దర్శించు శక్తులుద్భవించి అతనిని స్పర్శించగలిగి, అతని పిలుపును వినుటయేనని అనిరి. ఈ విషయములను సూచించుచు ఇస్లాం ప్రగతి కొరకు వీరు ఒక క్రొత్త మార్గమును చూపెను, ఫలితముగా ఒక చిన్నపాటి సంఘము, అదికూడ ప్రపంచము కన్న ధర్మమునకే అధిక ప్రాధాన్యతనిచ్చు సంఘము ఏర్పడినది. ఇస్లామ్ ఆధ్యాత్మికా భివృద్ధికి, హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆధ్యాత్మిక ప్రభుత్వము కొరకు అన్ని రకాల త్యాగములకై సిద్ధపడెను. ఎక్కడ ఒక చిన్న వ్యవస్థ, ఎక్కడ ముస్లిముల సమూహము? మీరిది ఆలోచించితిరా? ఇస్లామ్ ప్రచారము, ప్రగతి కొరకు ఈ చిన్న వ్యవస్థ చేయుచున్న కృషిలో వీరికంటే వేలరెట్లు అధికముగా నున్న ముస్లిములు ఈ సంఘమంతైన లేదా వీరు చేయుచున్న కృషిలో కనీసం నాల్గవ వంతైన చేయుచున్నారా? ఈ మార్పు ఎలా కల్గెను? అందువలనే హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం అహ్మదియులను ప్రపంచము కన్న ధర్మమునకే అధిక ప్రాముఖ్యతనిమ్మని ఆదేశించిరి, ఈ సత్యము అహ్మదియులకు తెలిసినప్పుడు వీరి ఆచరణలలోనే మార్పు కల్గినది. ఒక నిజమైన అహ్మదియుని ప్రార్ధన, ఒక సామాన్య ముస్లిము ప్రార్ధనలా కాదు. రూపము, వాక్యములు అవేఅయినను అహ్మదియుని ప్రార్ధన, ప్రార్ధనా నిమిత్తము సలుపును. అల్లాహ్‌తో సంబంధము పెంచుకొనుటకు సలుపును, మిగితావారు అల్లాహ్‌తో సంబంధమేర్పరచుటకు ప్రార్ధనలు చేయుదురా? అని ప్రశ్నించవచ్చును. నా సమాధానము ఏనాటికి కాదు అనియే యుండును. ఎందుకనగా దురదృష్ఠము కొలది ముస్లిములలో నేడు అల్లాహ్‌తో సూటి సంబంధమేర్పడదనే భావము చోటుచేసుకున్నది. అల్లాహ్ ఇప్పుడు తన దాసులతో మాట్లాడడు, దాసుడు అల్లాహ్‌తో ఏ పనిని కూడ చేయించలేడను తప్పుడు భావన వారిలో ఉద్భవించినది. మీరే ఆలోచించుము. ఇట్టి ఆలోచనల మధ్య ఆ శ్రద్ధ ఎలా కల్గును. అల్లాహ్ సువార్త వాణిని తిరస్కరించు చున్నారు.

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz